ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 87, పేజీలు : 12 వెల : 6.50

బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు
కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్
9లో

# గ్రామీణులకు మరింత ఉపాధి


ప్రతిష్టాత్మక స్కోచ్ సంస్థ గోల్డు అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

### ఈ యేడాది ఉపాధి హామీ కింద అత్యధికంగా పని దినాలు
### ఆ పథకానికి రూ. 8,800 కోట్ల వ్యయం
### మహిళా స్వయంశక్తి సంఘాల ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** సుస్థిర ఆర్థిక ప్రగతిలక్ష్యంగా గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చినట్లు తెలిపారు.ఉపాధి హామీలో భాగంగా ఈ ఏడాదికి 1500 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 215.17లక్షల పని దినాలు కల్పించామన్నారు. పనిదినాల రూపంలో రూ.5280 కోట్లు ఉపాధి హామీ కింద ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటీరియల్ రూపంలో రూ.3520 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మొత్తంగా ఆర్థిక సంవత్సరంలో రూ.8800 కోట్లు వ్యయం చేస్తామన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పరిపుష్టం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో రైతాంగ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా మహిళల స్వయం సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా మంచి లాభాలను సాధించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారిని ఉపాధి రంగంలో ప్రోత్సహించడంతో పాటుగా మార్కెటింగ్ స్కిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. ఇందులో భాగంగానే చేయూత, ఆసరా,కాపు నేస్తం, ఇబిసి నేస్తం వంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింతవిస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణం కార్యచరణ అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు,చేయూత కింద అర్హత సాధించిన లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్లపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సిఎం జగన్ అన్నారు. వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం, ఇబిసి నేస్తం పథకాలు కింద నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను అమలు చేస్తోందన్నారు. దీన్ని మరింత విస్తృతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.

లబ్దిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాది నుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలపై మళ్లించే కార్యక్రమాలను మరింత పెంచాలన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్నారు.అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కుడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు.మహిళలు తయారు చేస్తున్నవస్తువులు, ఉత్పాదనలకు సంబంధించిమంచి మార్కెట్ వ్యవస్థ ≫2



# వివేకా లేఖ విషయాన్ని సిబిఐ ఎందుకు పట్టించుకోదు?

### పలు ప్రశ్నలు సంధించిన అవినాష్ రెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యజరిగిన రోజు రాసిన లేఖ విషయమై సిబిఐ అధికారులు ఎందుకు ఫోకస్ పెట్టడం లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. సిబిఐ అధికారి రాంసింగ్ ఎవరిని కాపాడేందుకు ఇదంతా చేస్తున్నారని అన్నారు. వివేకా హత్య తరువాత ఎన్.శివప్రకాష్‌రెడ్డి తనకు ఫోన్ చేశారని, నేను పులివెందుల రింగ్‌రోడ్డు దగ్గర ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చిందన్నారు. వివేకా మరణించినట్లు ఆయనే నాకు తెలిపారన్నారు. లెటర్ దాచిపెట్టమని నేనే చెప్పానని సునీత పోలీసులకు ఎందుకు చెప్పలేదన్నారు. వివేకా చనిపోయారు, బ్లడ్ ఉందని మాత్రమే నేను సిబిఐకి చెప్పానన్నారు. సిబిఐ విచారణ తీరు ప్రజలకు తెలియాలన్నారు. వివేకా హత్యకేసుచుట్టూ ఎన్నో రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. చనిపోయిన వ్యక్తిగురించి మాట్లాడవద్దనే ఎన్నివిమర్శలు వచ్చినా తాను మౌనంగా ఉన్నానన్నారు. వివేకా కుటుంబానికి హత్య విషయం తెలిసినా చాలా సేపటివరకు మౌనంగా ఉన్నారని, హత్య విషయం తెలిసిన వెంటనే పోలీసులకు ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. వివేకా కుటుంబం మౌనంగా ఉండటం, పోలీసులకు చెప్పకపోవడం వెనుక అనుమానాలున్నాయని ఆయన అన్నారు. ఆ కోణంలో సిబిఐ అధికారులు ఎందుకుదర్యాప్తు చేయడంలేదని, తనను ఇరికించేందుకే సిబిఐ కుట్రపన్నినట్లు తెలుస్తోందన్నారు. ఈ కేసులోని అన్ని విషయాలు నిజాయతీగా నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు.

# త్వరలోనే పిఆర్సీ కమిటీ



### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
### ఒపిఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తాం
### కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సిఎం సానుకూలం : మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని విద్యాశాఖా మంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేసారు. పీఆర్సీపై కమిటీ ఏర్పాటుపై త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఓపీఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల నాయకులతో ఇన్ ఫార్మల్ మీటింగ్ జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలు,పెండింగ్ నిధులు వంటి అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. అన్ని అంశాలను నిర్దిష్ట కాల పరిధిలో పరిష్కరిస్తామని తెలిపామన్నారు. మే 1నుంచి వరుసగా ఆయా సమస్యలను పరిష్కరిస్తూ జీవోలు జారీఅవుతాయన్నారు.పీఆర్సీ కమిటీని ముఖ్య మంత్రి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.ఓపీఎస్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగులకు చెప్పామన్నారు.దీనిపై మరో సమావేశం నిర్వహిస్తామన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో సీఎం జగన్ సానుకూలరీతిలో ఉన్నారని సమావేశంలో వివరించామన్నారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పామన్నారు.

మంత్రి మీడియా సమావేశానికి అనసరణగా జరిగిన మీడియా సమావేశంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘంతో ఉద్యోగుల బేటీచాలా ఫలవంతంగా జరిగింద న్నారు. మార్చి నెలల్లో హామీ ప్రకారం ఈ నెలాఖరులోగా ప్రభుత్వం రూ.మూడు వేల కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లిసా్తమని చెప్పారన్నారు.అమరావతి జెఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలపై చట్టబద్ధంగా జీవో వెల్లడి జరిగిన తరువాతన తమ ఆందోళన ముగిస్తామని స్పష్టం చేసారు.

# రాష్ట్రమంతటా ఎసిబి దాడులు

### సబ్‌రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయాల్లో సోదాలు
### భారీగా నగదు, పత్రాలు స్వాధీనం

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సబ్‌రిజిస్ట్రార్ (ఎస్‌ఆర్వో), తహశీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయాలపై వరుసగా రెండవరోజైన గురువారం అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. వీలువైన పత్రాలను,దస్త్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. దాడుల్లో మొత్తంఆ రూ.19,28,000 అనధికార నగదుస్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో పట్టుబడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు.డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఎసీబీ రాష్ట్రంలో వివిధ ఎస్‌ఆర్వో, ఎమ్మార్వో కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తుంది. ఎసిబి నెంబరు 14400లకు. ఎసిబి యాప్‌కు వచ్చిన ఫిర్యాదుల తీవ్రతను బట్టి డిజిపి రాజేంద్రనాధ్‌రెడ్డి ఆయా కార్యాలయాలపై బుధవారం దాడులకు ఆదేశించారు. నేడు కుడా ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఇప్పటికి దాడుల్లో గుంటూరు జిల్లా ≫2






### ఎ1 నిందితుడు గంగిరెడ్డి
# బెయిల్ రద్దు

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడు ఏ1 ముద్దాయిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి గతంలో పోలీసులు మూడునెలల్లోగా ఛార్జిషీటు పోలీసులు వేయకపోవడంతో పులివెందుల కోర్టు ప్రీ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. గురువారం తెలంగాణహైకోర్టు గంగిరెడ్డికి జూన్ 30వతేదీ వరకు బెయిల్‌ను రద్దు ≫2

### ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ వెల్లడించింది.పరీక్షలు జరిగే తేదిలను విద్యాశాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్ట్ ఇంటర్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ ఫీజు చెల్లించడానిక మే 3వ తేదిని చివరి తేదిగా నిర్ణయించారు. మే ≫2

# రాష్ట్ర సాంకేతిక వృద్ధి దేశానికే ఆదర్శం

### సంస్కరణలు, పన్ను తగ్గింపులు
### ఎపి ప్రత్యేకం: మంత్రి బుగ్గన



**సచివాలయం. ఏప్రిల్ 27. ప్రభాతవార్త:** పన్నుల విధింపులో అధికారుల తప్పిదాలు (హ్యూమన్ ఇంటర్ఫేస్) ప్రభావం లేకుండా ఎపి అభివృద్ధి చేసిన టూల్ యావత్ దేశానికి ఆదర్శమని ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ అన్నారు. వాణిజ్య పన్నుల శాఖపై మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. స్థానిక ఉత్పత్తులపై జీఎస్టీ కౌన్సిల్ ద్వారా వ్యాపారలకు అనువైన ఎన్నో సంస్కరణలు, వెసులుబాట్లు తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. రాజమండ్రిలో ఆర్థిక మంత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించిన ట్రేడ్ అడ్వైజరీ కమిటీలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ పన్నులకు సంబంధించి భారతదేశ వ్యాప్తంగా ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందుల పరిష్కారంలో ఎపి ముందంజలో ఉందని స్పష్టం చేశారు.

ట్రెజరీ అడ్వైజరీ కమిటీ నిర్వహణ, మానవ తప్పిదాలపై స్పందన, పన్ను విధింపులు, వసూళ్లపై అధికారులకు సరైన శిక్షణ లేకపోవడం వలన వాణిజ్య పన్నులశాఖ అధికారులకు గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తు చేశారు. వీటిపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వాణిజ్య వేత్తలకు స్నేహ పూర్వక వాతావరణాన్ని ఏర్పరిచిందన్నారు.

చింతపండు, మామిడి పండు, గుజ్జు, ఎక్స్‌ట్రా న్యూట్రల్ అల్కహాల్ సహా అనేక స్థానిక ఉత్పత్తులపై పన్ను మిహాయింపులు, సంస్కరణలు, పన్ను తగ్గింపులు, సవరణలు, ఫిట్‌మెంట్‌లు సాధించుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పటానికి గర్వపడుతున్నామన్నారు. ఢీల్లీలో ఇటీవల పన్నుల విధానం, సంస్కరణలపై ఎపి ఇచ్చిన ప్రజంటేషన్ చూసి అన్ని రాష్ట్రాల కన్న ఆంధ్రప్రదేశ్ ≫2



గురువారం మథురలో జరిగిన ఎన్నికల ప్రచారంలో యుపి సిఎం ఆదిత్యనాథ్, మేటి నటి హేమమాలిని తదితరులు

## కృష్ణారెడ్డి కోసం సిబిఐ అధికారులు
# పులివెందుల రాక
### ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలో కృష్ణారెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ అధికారులు రోజురోజుకు దూకుడు పెంచుతున్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డిని ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు పులివెందులకు సుమారు గురువారం ఉదయం 10.00గంటల సమయంలో కృష్ణారెడ్డి ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పటికే కృష్ణారెడ్డి విషయం తెలుసుకుని ఇంటిలో లేకుండా, తాను పనిచేసే కళాశాలలో కూడా లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటిలో ఉంచి, తాను ఉపయోగించే వాహనాలకు కూడా ఇంటివద్దనే పెట్టి బయటకు పనిమీద వెళ్లినట్లు కుటుంబ సభ్యులు విచారణకు వచ్చిన సిబిఐ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. మార్చి 15న హత్య జరిగిన సమయంలో ఏ సమయానికి ఇంటిలో నుండి వెళ్లాడు, ఆ తరువాత ఇంటిలో ఏమైనా హత్య గురించి చెప్పాడా అంటూ కుటుంబ సభ్యులను ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. పది గంటల నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు కృష్ణారెడ్డి ఇంటిలోనే సిబిఐ అధికారులు మకాం వేశారు. సిబిఐ అధికారులు ఇంటిలో ఉన్న కృష్ణారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు రాజేష్‌రెడ్డిలను ప్రశ్నించారు. కృష్ణారెడ్డి విచారణకు సహకరించాలని, వెంటనే మా ముందుకు రావాలని చెప్పండి అంటూ కుటుంబ సభ్యులకు సిబిఐ అధికారులు సూచించినట్లు తెలుస్తోంది.

అయితే కృష్ణారెడ్డి సిబిఐ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలిసి ఇంటి నుండి, కళాశాలనుండి కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లారని తెలుస్తోంది. కృష్ణారెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయడానికి వచ్చారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కృష్ణారెడ్డి అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపి సిబిఐ అధికారులు కడపకు బయలుదేరి వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ సిబిఐ అధికారులు పులివెందులలో ప్రతి రోజు ఈ హత్యాసంఘటన విషయంలో పలువురికి నోటీసులు జారీ చేస్తున్నారు. రోజు రోజుకు ఈ కేసు విషయంలో ఉత్కంఠత రేపుతోంది. సీఐడి అడిషనల్ ఎస్పీ ముఖేష్‌శర్మ, సిబిఐ మహిళా డీఎస్పీ, ఎస్పై, తదితరులు విచారణలో పాల్గొన్నారు.

# గ్రామీణులకు మరింత ఉపాధి

≫ ఉండాలన్నారు.దీని కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్నారు.45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేయూత పథకం ద్వారా 9లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు.హిందుస్తాన్ యూనీలీవరు, ఐటిసి లిమిటెడ్, రిలయెన్స్,అజియో, జివికె,మహేంద్ర, కాలాగుడి, ఇర్మా, నైనా పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్‌పార్కు, ఇ-కామర్స్,ఇ-మిర్చ, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, అనియన సోలార్ డ్రయ్యర్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్‌ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో 27 చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ఒక్కో సూపర్ మార్టులో కనీసం నెలకు రూ.30లక్షల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు డోర్ డెలవరీ, ఆన్‌లైన్ బుకింగ్, వాట్సప్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బహుళజాతి కంపెనీలతో భాగస్వామ్యం వల్ల వారి ఉత్పత్తుల్లో కనీసం 8 నుంచి 25 శాతం మార్జిన్ ఉండేటట్లు ఏర్పాటు చేసామని వెల్లడించారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట వస్త్ర పేరుతో ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ యూనిట్‌లో 200 మంది మహిళలకు ఉపాధి లభిస్తోందన్నారు. ట్రెండ్స్, అజియో వంటి కంపెనీలతో ఒప్పందం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. గ్రామాల్లో రోడ్ల నాణ్యతపైనా మరింత దృష్టిపెట్టాలన్నారు.ఈ విధంగా మహిళలు స్వయంశక్తి సంఘాల ద్వారా ఆర్థికంగా మంచి ఫలితాలను పరస్పర సహకారంతో సాధించడానికి వీలుగా చర్యలు తీసుకున్నామన్నారు, మహిళలు సృజనాత్మక రంగాల్లో చేసే ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుందన్నారు.గ్రామాల్లో అంతర్జాల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళా స్వయం సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తోందన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ రోడ్లుపై పూర్తి దృష్టిపెట్టాలన్నారు. రోడ్డు వేస్తే కనీసం ఐదేళ్లపాటు నిలిచేలా నాణ్యత పాటించాలన్నారు.వేసిన మరుసటి సంవత్సరమ మళ్లీ రిపేరు చేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.ఆ మేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీర్లు వీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి పి.బసంత్ కుమార్, సెర్ప్ సిఇఒ ఏఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుగుణంగా స్త్రీనిధి కార్యక్రమంలో భాగంగా ఎపిలో పొదుపు సంఘాలను ప్రోత్సహించడం, వాటి ద్వారా బ్యాంకుల నుంచి రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించడం వంటి అంశాల్లో స్కోచ్ సంస్థ ద్వారా గోల్డ్ అవార్డును అందుకున్న అధికారులను సిఎం జగన్ అభినందించారు.పొదుపు సంఘాలను ప్రయోజనకరంగా నిర్వహింప చేస్తున్నందుకు స్కోచ్ ఈ అవార్డును ప్రభుత్వానికి అందజేసింది. అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు.

## తెలంగాణలో దెబ్బతిన్న పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారంరోజులుగా కురుస్తున్న వడగండ్ల వానలు, అకాలవర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టంవాటిల్లింది. ఇందులో ప్రధానంగా 3.5 లక్షల ఎకరాల్లో ఒక్క వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రూపొందించింది. దాదాపుఆరురోజులుగా రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, పెద్ద ఎత్తున వడగండ్ల వానలు పడుతున్నాయి. దీంతో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, పెసర, జొన్న, కూరగాయల తోటలకు భారీ నష్టం వాటిల్లింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 264681
2nd Prize Rs.7000/- 12130
3rd Prize Rs.3500/-
01656 01780 26871 28233 38278
47126 50215 50261 59773 86443
4th Prize Rs.200/-
0176 0352 3505 6729 7192 7656 7761
7972 8034 8290
5th Prize Rs.100/-
1413 2966 3521 3803 6572 6625 6642
6872 9378 9851
6th Prize Rs.50/-
0006 1476 3082 4354 6282 7921 9077
0315 1488 3133 4372 6372 8007 9167
0326 1507 3456 4390 6377 8029 9440
0447 1521 3533 4533 6464 8209 9460
0583 1567 3675 4563 6568 8255 9480
0649 1591 3767 5152 6643 8337 9586
0788 1613 3895 5445 6722 8683 9648
0790 1688 3979 5672 6839 8735 9715
0812 2046 3996 5726 6907 8752 9813
0828 2073 4040 5739 6996 8785 9929
0845 2174 4079 5870 7047 8844
0871 2416 4122 5877 7167 8901
1030 2688 4136 5958 7351 8905
1235 2706 4148 6047 7497 8909
1417 3067 4323 6099 7868 9043

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 128624
2nd Prize Rs.7000/- 94457
3rd Prize Rs.3500/-
01870 08700 20451 26451 32582
34410 50672 55230 58610 93929
4th Prize Rs.200/-
1201 2080 3666 4858 5160 5832 6002
7525 8047 8656
5th Prize Rs.100/-
0931 1548 2500 2833 3228 3942 6333
7011 7465 7855
6th Prize Rs.50/-
0140 0981 2246 4195 5982 7364 9194
0192 1065 2441 4274 6088 7466 9249
0206 1069 2630 4376 6130 7535 9362
0240 1073 2777 4693 6357 7559 9407
0377 1158 3205 4697 6429 7628 9494
0397 1207 3218 4712 6531 7697 9634
0411 1457 3283 4733 6787 7702 9648
0472 1552 3304 4757 7151 7775 9719
0493 1840 3370 4912 7187 7794 9727
0525 1901 3591 5207 7208 7864 9865
0807 1956 3623 5293 7224 8104
0819 1974 3625 5457 7252 8524
0884 2140 3851 5467 7275 8577
0903 2179 3856 5666 7288 8951
0979 2207 3863 5889 7332 8957

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 842859
2nd Prize Rs.7000/- 11814
3rd Prize Rs.3500/-
09374 09564 24590 41602 58568
70317 71525 80950 90405 93555
4th Prize Rs.200/-
0021 0501 1315 2645 3841 3976 5888
6692 8637 9764
5th Prize Rs.100/-
1349 2295 2913 4648 5410 7092 7188
7820 8564 8733
6th Prize Rs.50/-
0111 1400 3120 4158 6007 7120 8950
0133 1490 3187 4168 6086 7181 8954
0307 1501 3329 4192 6097 7206 9016
0364 1639 3359 4267 6098 7306 9168
0422 1819 3468 4700 6153 7343 9192
0544 1908 3486 4968 6193 7566 9334
0556 1936 3731 5342 6216 7602 9394
0580 1985 3741 5365 6530 7891 9525
0728 2320 3784 5604 6658 7929 9579
0813 2469 3913 5633 6668 7931 9956
0889 2577 3947 5659 6765 8080
1100 2753 3959 5692 6831 8105
1149 2847 4073 5732 6950 8377
1210 2938 4123 5891 7108 8805
1306 2997 4136 5919 7113 8841

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 157198
2nd Prize Rs.7000/- 86503
3rd Prize Rs.3500/-
15482 27590 34582 58775 59888
61069 73805 79785 80348 86355
4th Prize Rs.200/-
1053 1083 2179 2570 3427 4089 4192
6575 6861 6946
5th Prize Rs.100/-
0581 1386 4306 4368 5155 7176 7656
7993 8809 8810
6th Prize Rs.50/-
0224 1572 3436 4720 6704 8108 9240
0230 1574 3543 4942 6785 8340 9261
0244 1605 3777 5083 6859 8561 9388
0275 1623 3797 5196 7213 8571 9445
0284 1671 3926 5248 7271 8622 9565
0511 1878 3981 5265 7292 8688 9616
0515 1965 4202 5310 7319 8741 9657
0544 2193 4203 5517 7347 8771 9716
0797 2204 4251 5609 7524 8772 9721
1256 2404 4257 5712 7539 8777 9846
1285 2408 4324 5871 7631 8847
1288 2473 4386 5992 7649 8938
1336 3177 4552 6028 7676 9004
1400 3197 4644 6635 7717 9212
1416 3369 4697 6679 7867 9215

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 318245
2nd Prize Rs.7000/- 97187
3rd Prize Rs.3500/-
19106 34347 40154 61126 62970
65884 67998 83359 89533 94431
4th Prize Rs.200/-
0066 1489 3387 4384 4613 5935 6559
7090 8000 8500
5th Prize Rs.100/-
0578 0602 0821 0881 1685 1805 2243
2717 6001 9869
6th Prize Rs.50/-
0144 1361 2659 4048 5532 7025 8701
0245 1491 2663 4316 5621 7080 8924
0276 1496 2788 4356 5922 7120 8939
0304 1607 2795 4469 5936 7408 9094
0361 1621 2999 4495 5951 7726 9097
0362 1787 3059 4586 6187 7918 9188
0366 1854 3190 4696 6313 8020 9414
0457 1858 3245 4765 6322 8044 9434
0565 1864 3333 5007 6438 8082 9696
0611 1950 3380 5024 6587 8477 9749
0804 2067 3557 5111 6637 8538
0951 2185 3573 5136 6644 8614
1088 2425 3586 5263 6685 8631
1222 2463 3726 5316 6879 8667
1263 2590 3926 5444 6977 8677

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 622573
2nd Prize Rs.7000/- 19265
3rd Prize Rs.3500/-
03516 12975 14974 15557 35506
37278 56356 69884 89584 97269
4th Prize Rs.200/-
1695 1713 2292 2531 3503 5049 5936
6050 7107 7386
5th Prize Rs.100/-
1405 2450 2574 3144 3725 4854 6439
6902 9220 9908
6th Prize Rs.50/-
0046 1398 3377 4392 5455 6655 8736
0051 1454 3425 4417 5493 6735 8796
0224 1559 3443 4475 5538 6916 8806
0403 1589 3468 4645 5597 6929 8902
0614 1678 3571 4659 5657 7084 9157
0672 1958 3593 4667 5777 7143 9448
0734 2266 3823 4673 5778 7229 9499
0814 2334 3873 4701 5791 7469 9870
0835 2463 3935 4871 5828 7557 9968
0944 2525 4025 4977 5919 7924 9971
1031 2662 4101 5010 5932 7991
1137 2804 4116 5186 6097 8141
1188 2809 4132 5232 6239 8541
1278 2961 4238 5296 6542 8682
1313 3306 4257 5328 6543 8686

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 521543
2nd Prize Rs.7000/- 20487
3rd Prize Rs.3500/-
02144 26001 36108 36303 44774
58295 76233 93603 93651 98046
4th Prize Rs.200/-
0059 0664 1283 1559 2156 4801 7024
7118 7457 9722
5th Prize Rs.100/-
1519 1653 1668 3158 3424 3847 4007
4793 5161 6202
6th Prize Rs.50/-
0388 1901 3189 4331 5760 7257 8309
0444 2002 3204 4493 6181 7262 8713
0516 2056 3223 4497 6213 7537 9064
0740 2201 3240 4521 6236 7585 9254
1006 2526 3401 4624 6394 7610 9398
1016 2752 3489 4696 6439 7613 9696
1055 2770 3551 4732 6467 7709 9719
1230 2883 3555 4799 6502 7743 9877
1509 2970 3615 4918 6544 7872 9966
1646 3011 3846 4950 6640 7995 9969
1650 3035 4080 4991 6668 8018
1811 3059 4137 5099 6741 8036
1820 3079 4145 5295 6777 8045
1827 3109 4247 5543 6824 8178
1835 3113 4293 5620 6979 8247

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 844278
2nd Prize Rs.7000/- 41593
3rd Prize Rs.3500/-
06301 09333 27209 31551 38650
45273 45977 56079 57837 88142
4th Prize Rs.200/-
0254 0795 1539 2016 3219 3538 4407
5579 7371 7735
5th Prize Rs.100/-
0812 1577 3225 4574 5110 5213 5377
5790 6481 9112
6th Prize Rs.50/-
0041 1681 3684 5204 6416 7525 8995
0100 1903 3702 5216 6515 7577 9017
0620 1908 3710 5293 6564 7698 9107
0628 1960 3876 5353 6588 7886 9413
0699 2566 3997 5360 6624 7891 9605
0899 2603 4135 5539 6704 7922 9667
0967 2722 4163 5612 6785 7946 9683
1063 2742 4487 5686 6892 7952 9945
1127 2851 4592 5821 7069 8053 9989
1234 3186 4877 5951 7156 8305 9991
1283 3223 4967 5982 7252 8507
1328 3243 5049 5993 7393 8787
1341 3374 5156 6037 7420 8859
1470 3453 5167 6308 7462 8873
1597 3621 5179 6343 7521 8881

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 228326
2nd Prize Rs.7000/- 48702
3rd Prize Rs.3500/-
27735 31922 32381 35543 45028
53272 55359 78962 83104 86308
4th Prize Rs.200/-
0844 1805 2231 3496 4574 6820 7165
8804 9165 9967
5th Prize Rs.100/-
2337 3226 3252 4969 5299 6388 9074
9140 9327 9519
6th Prize Rs.50/-
0091 2069 3587 4622 6428 7836 9190
0187 2454 3592 4712 6525 7854 9214
0208 2779 3835 4755 7002 7912 9273
0382 3034 3860 4797 7208 8162 9583
0655 3078 3869 4856 7213 8226 9629
0681 3103 4041 5343 7219 8231 9765
0838 3125 4097 5409 7243 8263 9805
0943 3130 4128 5613 7383 8540 9923
0980 3145 4165 5693 7475 8626 9925
1010 3147 4200 5744 7480 8790 9987
1064 3286 4201 5752 7503 8996
1105 3341 4218 5792 7579 9089
1423 3419 4277 6191 7604 9120
1519 3436 4399 6201 7707 9169
1679 3542 4433 6368 7784 9187

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 146187
2nd Prize Rs.7000/- 56743
3rd Prize Rs.3500/-
13048 14265 26881 37498 53660
80512 80818 86413 90244 93119
4th Prize Rs.200/-
0057 3120 3965 4141 7680 8856 9132
9230 9641 9897
5th Prize Rs.100/-
0004 1397 4267 4697 5113 6021 6171
7478 8445 8742
6th Prize Rs.50/-
0151 1840 2913 4699 5945 7407 8817
0211 1909 3036 4701 5960 7503 8845
0212 2027 3293 4725 5993 7629 8891
0272 2199 3367 4889 6087 7707 8939
0368 2240 3467 4996 6116 7740 8940
0445 2406 3500 5034 6259 7765 9168
0501 2446 3658 5044 6326 7804 9586
0554 2653 3729 5175 6370 7842 9610
0687 2714 3816 5365 6845 7869 9617
0935 2727 3938 5515 6847 8003 9760
0969 2759 4027 5554 6849 8187
1241 2806 4182 5658 6984 8462
1410 2821 4386 5724 7061 8498
1439 2883 4412 5730 7182 8565
1760 2897 4637 5788 7225 8683

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 913343
2nd Prize Rs.7000/- 92120
3rd Prize Rs.3500/-
13968 24149 24834 35648 46512
57345 57875 79154 81247 92412
4th Prize Rs.200/-
0065 1173 1269 3705 4392 6124 7644
7861 7992 8233
5th Prize Rs.100/-
2815 3154 3656 4009 4440 6322 7758
8096 8419 8712
6th Prize Rs.50/-
0142 1348 2556 4048 5196 7017 8685
0177 1587 2598 4416 5335 7227 8924
0294 1683 2768 4423 5375 7272 9159
0295 1696 2827 4579 5412 7350 9305
0648 1720 2881 4584 5701 7483 9368
0722 1828 2910 4646 5774 7597 9610
0728 1944 2932 4672 5855 7627 9627
0812 2042 3301 4685 6072 7940 9643
0888 2279 3467 4813 6110 8052 9688
0893 2361 3514 4874 6164 8291 9920
0968 2401 3597 5033 6256 8381
1138 2415 3623 5050 6388 8527
1208 2427 3748 5079 6603 8534
1330 2435 3808 5134 6606 8585
1347 2526 3862 5148 6812 8637

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 434956
2nd Prize Rs.7000/- 34849
3rd Prize Rs.3500/-
12156 23756 34444 45889 56444
67420 78217 78631 89834 91819
4th Prize Rs.200/-
0058 2334 5173 5510 5696 6321 6349
7538 8866 9738
5th Prize Rs.100/-
0439 2568 2891 3260 4205 4218 4567
6799 7382 9414
6th Prize Rs.50/-
0193 1125 2262 3321 4685 5862 7717
0205 1154 2283 3327 4812 6017 7929
0468 1238 2307 3346 4970 6311 7967
0469 1488 2387 3408 5016 6331 8071
0496 1557 2421 3432 5055 6373 8106
0538 1585 2437 3566 5117 6388 8484
0605 1645 2537 3834 5252 6470 8518
0721 1665 2562 3946 5284 6661 8809
0785 1752 2578 4010 5383 6733 9386
0811 1765 2615 4071 5394 7097 9747
0874 1842 2743 4198 5522 7274
0931 1872 2884 4471 5576 7377
0941 1919 3093 4587 5666 7448
1074 1955 3176 4645 5845 7542
1101 2148 3194 4649 5856 7672



గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన కజకిస్థాన్ రక్షణమంత్రి కల్నల్ జనరల్ రుస్లాన్ జాక్సిలికోవ్

# దేశానికే ఆదర్శం

≫ పనితీరు ముందుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మెచ్చుకున్నారన్నారు. డిపార్టుమెంట్‌కు డీలర్‌కు మధ్య మంచి సంబందాలుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పన్నుల అమలు విషయంలో డీలర్ ఫ్రెండ్లీగా ఉండాలనేదే సిఎం జగన్ మార్గనిర్దేశం చేసినట్లు మంత్రి బుగ్గన తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ గిరిజా శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా మోడల్ ఎనలిటిక్స్ సిస్టం ఎపిలో ఏర్పాటైందన్నారు. ఐటీ టూల్స్ సహకారంతో అధిక పన్నులు, మినహాయింపులు లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రూ. 100 కోట్లకు పైగా పన్నులు కట్టే వారి కోసం ప్రత్యేకంగా జాయింట్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ డిప్యూటీ కమిషనర్, ప్రధాన కమిషనరేట్‌లో ఇద్దరు జాయింట్ కమిషనర్ల ఆధ్వర్యంలో నిరంతరం సహకారం అందించే వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు. ఆదాయం ఆధారంగా అధికారుల నియామయం, 6 సర్కూట్‌లు, 3 డివిజన్‌లు, 3 జోన్‌ల వారిగా అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారిని నియమించి ఆడిటింగ్, ఇన్‌పెక్షన్‌ల విషయంలో వెసులుబాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు కమీషనర్ గిరిజాశంకర్ తెలిపారు.

రాజమండ్రిలో కమర్షియల్ టాక్స్ శాశ్విత భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రిని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల సేకరణ చూపిస్తే తగు చర్యలు తీసుకుంటామని మంత్రిబుగ్గన సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇంచార్జి మంత్రి బిసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాల మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీ వంగా గీత, రూడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంక్రటావు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మూడు జిల్లాల వాణిజ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలే టిడిపికి వెన్నెముక
### పెట్టుబడులు తగ్గించి వ్యవసాయం లాభసాటిగా మారుస్తాం
### ఉపాధి కల్పించి వలసలు నివారిస్తాం
### సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందిస్తాం: లోకేష్



గురువారం మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

**మంత్రాలయం,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిసిలే టిడిపికి వెన్నెముక లాంటివారని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంనుండి చెట్నహళ్ళి మీదుగా మంత్రాలయం వరకు పాదయాత్ర సాగింది. మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో బిసిలకు కార్పొరేషన్‌ల ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు.వాల్మీకులు,రజకులు,మత్స్యకారులు, కురుబలు, ఈడిగలు తదితర బిసి కులాలకు రాజకీయంగా,ఆర్థికంగా ఆదుకున్న ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు.వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే బిల్లును అసెంబ్లీలో పాస్‌చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం 22 మంది ఎంపిలున్నా ఈ బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేయించలేదని చెప్పారు.బిటి నాయుడికి రెండుసార్లు ఎంపి టికెట్ ఇస్తే ఒక్కసారి కూడా ఎంపిగా గెలిపించలేదని వెల్లడించారు.వాల్మీకులందరూ ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.బిసి కులాలు అందరికీ దామాషా పద్ధతి ప్రకారం నిధులు కేటాయించి రాయితీ ఋణాలు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఆదరణ పథకాన్ని ప్రారంభించి ఆదుకుంటామన్నారు.అంతకుము దు మాధవరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకవచ్చారు. రైతులు సాగుచేసిన టమోట, చెరకు, మిరప పంటలను పరిశీలించారు. టమోటా పంట సాగుకు ఎకరానికి రూ.70,000 ఖర్చు అయితే కేవలం రూ.10,000 రాబడి వచ్చినట్లు మహిళా రైతు సిద్దలింగమ్మ తెలిపారు.గతేడాది ఎండు ఎకరాలలో మిరప ప ంట సాగుచేస్తే రూ.2.5 లక్షలు పెట్టుబడి ఖర్చు అయినట్లు వెల్లడించారు.అయితే వాగువచ్చి పంటమొత్తం కొట్టుకొని పోతే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని చెప్పారు.టమోటా రైతులను ఆదుకోవడానికి మార్కెటింగ్ నిల్వ సౌకర్యం కల్పించి టమోటా రైతులను ఆదుకుంటామన్నారు.పంట పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెలుతుంటే గుండె తరుక్కుపోతుందన్నారు.బడిలో పలకా బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన చేతులు మట్టిపనులకు పోతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు.మాధవరం మీదుగా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే వలసలు వెళ్లి తిరిగివస్తున్న కుటుంబాలు ఎదురయ్యాయి. వలస వెళ్లిన కుటుంబాలతో మాట్లాడారు.అధికారంలోకిరాగానే స్థానికంగా ఉపాధికల్పించి వలసలు నివారిస్తామని పేర్కొన్నారు.

# పరీక్షల షెడ్యూల్ విడుదల

≫24న సెకండ్ లాంగ్వేజ్,25న ఇంగ్లీష్,26న మ్యాథ్స్-ఎ,బోటనీ,సివిక్స్,27న మ్యాథ్స్-బీ, జువాలజీ, హిస్టరీ,29న ఫిజిక్స్,ఎకనామిక్స్,30న కెమిస్ట్రీ,కామర్స్,సోషయాలజీ, ఫైన్‌ఆర్ట్స్,మ్యూజిక్,31న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జికోర్సు,బైపీసీ విద్యార్థులకు మ్యాథ్స్,లాజిక్ పేపర్లల్లో పరీక్షలు నిర్వహిస్తారు. జూన్1న మోడర్న్ లాంగ్వేజ్, జాగ్రఫీ పేపర్లుకు పరీక్షలు జరుగుతాయి.ఇంటర్ పరీక్షా ఫలితాలు బుధవారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేసారు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని వారికి విద్యాసంవత్సరం వృథా కాకుండా వెంటనే సప్లిమెంటరీని నిర్వహిస్తుంది.ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సెకండ్ ఇంటర్ విద్యార్థులు డిగ్రీ తత్సమానకోర్సుల్లో చేరడానికి,ప్రవేశ పరీక్షలు రాయడానికి వీలు చిక్కుతుంది.ఇక వెలువడిన ఫలితాలకు సంబంధించి రీ కౌంటింగ్, రీవేరిఫికేషన్ల కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిగా నిర్ణయించారు.

# రాష్ట్రమంతటా ఎసిబి దాడులు

≫ మేడికొండూర తహసీల్దార్ గుజ్జర్లపూడి కరుణకుమార్ ఏసీబీకి పట్టుబడ్డారు.ఆయన కారులో తగిన ఆధారాలు లేకుండా 1.04లక్షలు దొరికాయి.వీటికి సంబంధించిన వివరాలు కరుణకుమార్ చెప్పలేకపోవడంతో ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసింది.విజయనగరం జిల్లా తెర్లాం మండలం హౌసింగ్ ఏఈ మత్సవెంకటేశ్వరరావుపైన ఏసీబీ కేసు నమోదు చేసింది.జగనన్న ఇల్లుకు సంబంధించి బిల్లు చెల్లించేఁడుకు మత్సవెంకటేశ్వరరావు కాలమరాజు పేట గ్రామానికి చెందిన ఇప్పలి రామకృష్ణ దగ్గర రూ.20వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.కడప జిల్లా బద్వేలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంప ఏసీబీ నిర్వహించిన దాడుల్లో రూ.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో అనధికారికంగా పనిచేస్తున్న ఉమామహేశ్వరయ్య,ఓబులయ్య, దిలీప్ అనధికారికంగా పనిచేస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.వారి నుంచి పలు పత్రాలు,నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో ఉన్న ప్రైవేటు వ్యక్తి నుంచి రూ.5లక్షలను స్వాధీనం చేసుకున్నారు.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రూ.50వేలు స్వాధీనం చేసుకున్నారు.అనంతపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ మహబూబ్ ఆలీ మేనల్లుడు, డ్రైవరుగా పనిచేస్తున్న ఇస్మాయిల్ నుంచి లెక్కల్లో లేని రూ.2.27లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.తునిలో ఎస్‌ఆర్వోలో దస్తావేజు లేఖరి దగ్గర లెక్కకురాని రూ.20వేలుతో పాటు మరో రూ.20వేలు స్వాధీనం చేసుకున్నారు. జలమూర్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్,జూనియర్,సీనియర్ అసిస్టెంట్లు దగ్గర రూ.27500లు స్వాధీనం చేసుకున్నారు.కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం (ఎస్‌ఆర్వో), తిరుపతి రూరల్ ఎస్‌ఆర్వో, అనంతపుకం రూరల్ ఎస్‌ఆర్వో,విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్‌ఆర్వో, కాకినాడ జిల్లా తుని ఎస్‌ఆర్వో, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్‌ఆర్వో,నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్‌ఆర్వో కార్యాలయాల్లో ఎసిబి తనిఖీలు నిర్వహించింది. 30మ ందికిపైగా అధికారులు బృందాలుగా ఏర్పడి ఈ దాడులను నిర్వహించారు.ఈ దాడుల్లో పట్టుబడిన వారిపై పీసీ యాక్ట్ సెక్షన్ 7 కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

# బెయిల్ రద్దు

≫చేస్తున్నట్లు, అలాగే మే 6వతేదీలోగా సిబిఐ కోర్టులో లొంగిపోవాలని తీర్పునిచ్చింది. గంగిరెడ్డి ఒకవేళ సిబిఐ ముందు లొంగిపోకపోతే అరెస్టు చేసుకోవచ్చునని సిబిఐ తెలిపింది. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సిబిఐ తరపున న్యాయవాదులు గంగిరెడ్డి బయట ఉంటే కేసులో ప్రమేయమున్న, సాక్షులను ప్రలోభ పెడుతున్నారని కావున వెంటనే బెయిల్ రద్దు చేయాలని కేసు చివరి దశకు చేరుకుందని వాదించడంతో సిబిఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న కోర్టు గంగిరెడ్డి బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

**28-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
అష్టమి మ.02-45; పుష్యమి ఉ.09-00
వర్జ్యం రా.11-11 ల 12-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు శుభ యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కన్య:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే సూచనలు అధికం. భోజన సౌఖ్యం.

**ధనుస్సు:** సామాన్యంగా బాగుంటుంది. శారీరక శ్రమ అధికం.

**మకరం:** మానసిక అలసటకు లోనవుతారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. చర్చలు వాయిదా.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఋణాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సులభ్ కార్మికులకు డెడ్‌లైన్!



## ఓ వైపు భక్తుల తాకిడి...మరోవైపు పారిశుద్ధ్యం టెన్షన్

## విధుల్లో చేరితే సమస్యలు పరిష్కరిస్తామంటున్న టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలపుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బంది కలిగించేలా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ముందస్తు నోటీసు లేకుండా సమ్మెకు దిగడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తిరు మల తిరుపతి దేవస్థానం దృష్టి సారించింది. ఇప్పటికే 500మందికి పైగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌కు చెందిన కార్మికులను తిరుమలకు రప్పించి పారిశుధ్యం నిర్వహణ చేయిస్తోంది. ఇదే సమ యంలో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా సులభ్ కార్మికులు తీసుకున్న నిర్ణయంపై టిటిడి యాజమాన్యంకూడా తీవ్రంగానే పరిగణి స్తోంది. దాదాపు పాతికేళ్లకుపైగా టిటిడి ఆరోగ్యవిభాగం, అన్న ప్రసాదం, అధికారుల కార్యాలయాల్లో సేవలందిస్తున్న 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్ల సాధనకోసం నిరవధిక సమ్మెకు దిగి ఐదురోజులు కావస్తోంది. అయితే ఇప్పటికీ మించిపోయిందేమీ లేదని, కాంట్రాక్టు కార్మికులు అందరూ విధులకు హాజరైతే, ఆ తర వాత సమస్యలను పరిష్కరిస్తామని తాజాగా గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఛైర్మన్ పిలుపుపై సులభ్ కార్మికుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది శుక్రవారం ఉదయం 10గంటలవరకు స్పష్టత రానివిషయం. కార్మికుల బెదిరింపులను ధార్మిక సంస్థ టిటిడి లెక్కచేయదనే విషయాన్ని గుర్తించాలన్నారు. తిరుమలలో పరిశు భ్రతపై, స్వచ్ఛతపై టిటిడి రాజీలేని ధోరణితో నిర్ణయాలు తీసుకునే దిశగా అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సేవలు అందుకునేలా ఇప్పటికే ఓ నిర్ణయానికివచ్చారు. స్వచ్ఛందంగా తిరుమల పరిశుభ్రతకు ముందుకువచ్చి ప్రత్యామ్నాయంగా తమవంతు ఇతోధిక సేవలందించేం దుకు సిద్ధమవుతున్నారు.

ప్రపంచంలోనే తిరుమలపుణ్యక్షేత్రంలో ఉన్నంత స్వచ్ఛత,పరిశుభ్రత మరెక్కడా లేదనే విషయాన్ని స్వయంగా కేంద్ర బృందం కూడా పరిశీల నలో వెల్లడించింది. స్వచ్ఛతిరుమల అంశంపై అవార్డు కూడా దక్కింది. లక్షమందికిపైగా రోజువారీగా దేశవిదేశాల నుంచి ఏడుకొండల వేంకటే శ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. విపరీతంగా భక్తుల తాకిడిఉన్నా ఎక్కడాకూడా పారిశుధ్యం నిర్వహణలో, సేవలందించ డంలో వెనుకంజలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేసవిసెలవులు మొదలవడంతో భక్తులతాకిడి మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తు న్నాయి. తిరుమలలో అన్ని విభాగాల్లో, కొండంతా పరిశుభ్రంగా ఉంచడంలో, బహిరంగ మరుగుదొడ్ల శుభ్రతలో సులభ్ కార్మికుల సేవలు కీలకం. ఇప్పుడు ఏకంగా 3వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యం నిర్వహణలో విఫలం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడంతో కొంతవరకు సమస్య లేదు. తిరుమల ముందులాగానున్నా ఉన్నంతలో శుభ్రంగానే కనిపిస్తోంది. 24గంటలూ నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తుం డటంతో పడిఉన్నచెత్తను తొలగించేస్తున్నారు. తిరుమల పారిశుధ్య విషయంలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, హెల్త్ డాక్టర్ తలారి రవి పర్యవేక్షిస్తున్నారు. అంతేగాక తిరుమల పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా సేవలందించేందుకు జిల్లా యంత్రాంగం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ డి.హరిత, టిటిడి అధికారులు, ఉద్యోగులు, మీడియాతో ఇఒ ధర్మారెడ్డి సమాలోచనచేశారు. రానున్న 25 రోజుల వరకు తిరుమ లలో పారిశుధ్యం సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పారిశుధ్య విధుల నిర్వహణకు శ్రమదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలకసంస్థ నుంచి కూడా పారిశుధ్య సిబ్బందిని, పంచాయతీల సిబ్బందిని డిప్యూటే షన్‌పై తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సంచారం అధికంగా ఉండే సిఆర్ఓ, యాత్రికుల వసతి సముదాయాలు, ఆలయ పరిసరాలు, అన్నదానమండపం, మాఢవీధులు, వైకుంఠమ్ క్యూ కాంప్లెక్సులు, లడ్డూ విక్రయశాలల వద్ద అదనపు డిప్యూటేషన్ సిబ్బంది సేవలను విరివిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించారు.



భగీరథ మహర్షి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## భగీరథ మహర్షికి నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆయనకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన నివాళిని అర్పించారు. తన మజిలీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదికపై ఏర్పాటు చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలను వేసారు. పుష్పాలతో అంజలిఘటించారు. దివి నుంచి భువికి గంగమ్మను తీసుకుని వచ్చిన ఘనత భగీరథునిద న్నారు. ఆయన అందరికి ఆదర్శనీయుడన్నారు. దివి నుంచి గంగను భూమిపైకి తీసుకుని రావడా నికి ఆయన కఠోర తపస్సు చేసారన్నారు. అసాధ్య మన్న దానిని సుసాధ్యం చేసారన్నారు. ఎవ్వరైన ఇది జరుగదు అన్నదానిని కార్యచరణకు తీసుకుని వస్తే వారిని భగీరథ ప్రయత్నం చేసాడన్నారు. మనం మంచి చేయాలనే లక్ష్యంతో, సంకల్పంతో చేసే ప్రతిపని సఫలమవుతుందన్నారు. మంచి కోసం పోరాటం చేయాల్సివస్తే మొక్కవోని దీక్షతో అడుగులు ముందుకు వేయాలన్నారు. భగీరథుడు తన సంకల్పసిద్ధి కోసం వెనుకంజవేయకుండా కఠోరమైన దీక్షను కొనసాగించారన్నారు. ఎట్టకేలకు ఆ పరమేశ్వ రున్ని కటాక్షాన్ని పొంది గంగను భువికి తీసుకుని వచ్చారన్నారు. భారతీయ పౌరాణిక, ఇతిహాసాల్లో భగీరథుని పాత్ర అద్భుతంగా వర్ణించబడిందన్నారు. మహనీయులు, పురాణ పురుషులను స్మరించు కోవడం అత్యుత్తమం, అవశ్యకమన్నారు. భగీరథుని చరిత్ర స్ఫూర్తిదాయకమైందన్నారు. ఇకపై రాష్ట్రమం తటా భగీరథ మహర్షి ఉత్సవాలను ఘనంగా నిర్వ హిస్తామన్నారు. సమాచార మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎపి సగర, ఉప్పర సంక్షేమాభివృద్ధి సంస్థ ఛైర్మన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైఎస్సార్సీ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం నిర్వహణకు వలంటీర్‌గా రండి

### టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సులభ్ పారిశుధ్యకార్మికుల సమ్మెతో తిరుమలలో నివాస గృహాలుండే బాలాజీనగర్, ఆర్‌బి సెంటర్ల ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణకు స్థానికులు, సిబ్బంది, వ్యాపారులు వాలంటీర్లుగా ముందుకు రావాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పిలుపుని చ్చారు. డివిజన్లుగా విభజించుకుని అన్ని ప్రాంతాల్లో, గృహాల ముందు, వీధుల్లో, వ్యాపార సముదాయాల వద్ద తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్తలారీకి అందించాలన్నారు. సులభ్ కార్మికుల సమ్మెతో పారిశుధ్యం నిర్వహణ పర్యవేక్షిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం గురువారం మధ్యాహ్నం బాలాజీ నగర్‌వాసులతో సమావేశమయ్యారు. అందరూ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా పారిశుధ్యం నిర్వహించుకోవాలన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం మనపైవచ్చిందని, హాకర్లు, దుకాణదారులు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, హోటళ్ల యాజమాన్యం పారిశుధ్యం నిర్వహణ చేసుకోవాలన్నారు.

## చదువుల రేడుకు షోడశాభిషేకాలు: భక్తుల సంబరాలు



### గురుదక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభి షేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చ కులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురు దక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ వి కె సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

## బాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 27ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలలో పేదవారికి వైద్యసేవ లందించేందుకు వీలుగా బాలాజీ ఆరోగ్య వరప్రసా దిని పథకానికి గురువారం ఓ దాత 10లక్షల వెయ్యి రూపాయలు డిడిలను విరాళంగా అందించారు. ఒడిశాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు అందజేశారు.

## వరదరాజస్వామి ఆలయానికి మహర్దశ



వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి

### ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగాఉన్న ప్రసన్న వరద రాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి హాజరయ్యారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పురాతన ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహర్దశ కల్పిస్తు న్నారు. గత మార్చి 1న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మ కర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత రాజుల కాలంలోనిర్మించిన ఆలయాలు శిధిలావస్థకు చేరుకో వటంతో జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆలయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న ఒకే ఒక వైష్ణవ దివ్యక్షేత్రమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో పలుమరమ్మత్తులు చేపట్టుటకు నిర్ణయించారు. అయితే దేవాదాయశాఖ స్థపతి సూచనలతో ఆలయ నిర్మాణం శిధిలమైందని గోడలు కాలం చెల్లాయని కాబట్టి కొత్త ఆలయం నిర్మించక తప్పదని సూచించారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన ఆలయాధికారులతో చర్చించిన తరువాత సుమారు రూ.6కోట్లతో ఆలయ పునర్ని ర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

శ్రీకాళహస్తి నడిబొడ్డులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్ని ర్మాణ కార్యక్రమాలకు సుమూహూర్తంగా గురు వారం నిర్ణయించారు. ఈ భూమి పూజా కార్యక్ర మాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్ స్వామి హాజరయ్యారు. ఆలయఅర్చకులు శ్రీనివాస శర్మ, వేదపండితులు బాలసుబ్రమణ్యంల పర్యవే క్షణలో పూజా కార్యక్రమాలు రూపొందించారు. మొదట ఉత్సవర్లకు ప్రత్యేంగా అలంకరించారు. ఎదురుగా హోమగుండంను ఏర్పాటు చేసారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్లకు పూజలు జరిపారు. హారతులిచ్చారు. తరువాత వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రత్యేకంగా ఆహ్వానించిన వేదపండితులు హోమాలు జరిపారు. తరువాత పూర్ణాహుతి అందించారు.

వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమా లకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తుల నుద్దేశించి మాట్లాడుతూ సృష్టిలో ప్రతి వస్తువుకు,ప్రతి జీవికి ఏదో ఒక దశలో నిర్వీర్య స్థితి ఉంటుందన్నారు. అలాగే వరదరాజస్వామి ఆలయానికి కాలం చెల్లిం దన్నారు. ఇక్కడదేవస్థానం ఆలయ పునర్నిర్మా ణాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు శ్రీకాళహస్తీశ్వరుడు పాలకమండలి ఛైర్మెన్‌గా అవ కాశం కల్పించారని తాము ఎంతకాలం పదవి అను భవించామన్నది ముఖ్యంకాదని తమ హయాంలో ధార్మిక సేవలు ఎంత వరకు అందించామన్నది ముఖ్యమన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్ర మణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో చారిత్రత్మక పురాణ ప్రసిద్ది చెందిన ఆలయాలున్నా యని వాటి బాగోగులను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

## రూ.50కోట్ల వ్యయంతో కేన్సర్ రోగులకు

# లీనియర్ యాక్సిలరేటర్

### ఎన్‌బిఒఇఎంఎస్ ఇడి డాక్టర్ మిను బాజ్‌పాయ్



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశం మొత్తం మీద వైద్యరంగంలో అమలవుతున్న కార్యక్ర మాల అమలును పర్యవేక్షించేందుకు నేష నల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరింత కృషిచేస్తుం దని, క్యాన్సర్ రోగులకోసం వినియోగించే లీనియర్ యాక్సిలరేటర్ 50కోట్ల రూపాయలు వ్యయం అవుతుందన్నారు. మనదేశంలో ఇలాంటివి కొన్ని వందల సంఖ్యలో అవసరమవుతాయని అన్నారు. ఇంతటి ఖరీదైన వైద్యపరికరాలను ఉత్పత్తి చేసేం దుకు మన వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ గురువారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎస్వీసి హెచ్‌సికి చెందిన డాక్టర్ గణపతి, బర్డ్ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణు గోపాల్‌తో కలసి తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్,బర్డ్, పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ పీడియా ట్రిక్ సర్జన్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ మాట్లాడుతూ తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్,బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రుల్లో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు పాటిస్తున్నారని ప్రశంసించారు. టిటిడి ఆస్పత్రుల్లో నిరుపేదలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, గుండె శస్త్రచికిత్సలు, మోకీలు, తుంటిమార్పిడి, అత్యంత సంక్లిష్టమైన వెన్నుపూస ఆపరేషన్లు, గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు చేయడం హర్షణీయమన్నారు. పద్మా వతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్‌ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్యసౌకర్యాలు, స్పెషలిస్టు డాక్టర్లు ఉన్నారన్నారు. దేశం నలుమూలలనుంచేగాక ఇతర దేశాలనుంచికూడా గుండెకు సంబంధించి బాధపడు తున్న చిన్నపిల్లలతో తల్లిదండ్రులు ఇక్కడకు చికిత్స కోసం వస్తుండటం గొప్పవిషయమన్నారు.

## దేశ భద్రత విషయంలో జోక్యం చేసుకోం!

### తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లుపై ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత,పవిత్రత కాపాడే విష యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కఠినంగా వ్యవహరిస్తుందని, ఇదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకోలేమని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరు మల క్షేత్రం నోఫ్లయింగ్ జోన్ పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించి రెండురోజుల క్రిందట మూడు హెలికాప్టర్లు కొండపై ఎగరడంతో సర్వత్రా ఆందోళనకలిగింది. ఒక్కసారిగా మూడు హెలికా ప్టర్లు శేషాచలంకొండలపై దేవదేవుని ఆలయానికి సమీపంలో చక్కర్లుకొట్టడం జరిగింది. ఈ విష యంపై గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మీడియాప్రతినిధులు వివరణ కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూల ధోరణితోనే స్పందించారు. తిరుమలలో రెండురోజుల క్రిందట సాయంత్రం మూడు హెలికాప్టర్లు ఎగరడంపై వివ రణఇస్తూ ఆ హెలికాప్టర్లు (ఆర్మీ) మిలిటరీకి చెందిన వని తేలిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన అంశంలో టిటిడి జోక్యంచేసుకోదని, పాలకమండలి కూడా దీనిపై స్పందించదన్నారు.

నోఫ్లయింగ్ జోన్ అమలులో ఉందని, తిరుమల గగన తలంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం నిషేధం ఉందన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలు, దేశభద్రతకు సంబంధించి నేవీ,ఆర్మీ విభాగం వెళ్ళినపుడు స్పష్టత వస్తుందన్నారు. అంతేగానీ దీన్ని రాద్ధాంతంచేయడం, అపోహలు సృష్టించడం మంచిదికాదన్నారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య



బాలక తరుణ్ (ఫైల్)

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పరీక్షలో ఫెయిల్ అయ్యానని అవ మానభారంతో తనువే చాలించాలనుకున్నాడు ఓ విద్యార్థి. ఏకంగా రైలు బండికి ఎదురెల్లి ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన గురువారం ఉదయం టెక్కలిలో జరిగింది. శ్రీకాకుళం జిల్లా సంత బొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన బాలక తరుణ్ (17) అనే విద్యార్థి టెక్కలిలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. బుధవారం ఇంటర్‌ఫలితాలు వెలువడ డంతో తరుణ్ అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. ఈ అవమాన భారం తట్టుకోలేక గురువారం టెక్కలిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికిగురై తరుణ్ ఆత్మహత్యకు పాల్పడినట్టు స్పష్టమవు తుంది. తల్లిదండ్రులు బాలక కృష్ణారావు, దమ యంతి చెన్నైలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు విశాఖపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తు న్నాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందరితో కలిసిమెలిసి తిరిగే తరుణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## సకల సౌకర్యాలతో సమీకృత ఆర్థిక భవనం నిర్మాణం



ఏలూరులో నిర్మించిన సమీకృత ఆర్థిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

### ఏలూరులో రూ.10 కోట్లతో నిర్మించిన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆహ్లాదకర వాతావరణంలో చాలా అనుకూలమైన పని వాతావరణం కల్పిస్తూ సుమారు రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రూ.10 కోట్లతో నిర్మించి అన్ని వసతులు కల్పించి జిల్లా సమీకృత ఆర్థిక భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, ఖజానా డైరెక్టర్ కెవి.మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ వర్క్ అక్కౌంట్స్ సిహెచ్‌కె.మల్లేశ్వరరావు, ఏపిసిఎఫ్ఎస్ఎస్ సిఇఒ బి.సునీల్ కుమార్ రెడ్డి, ఎపిజిఎల్ఐ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి సి.దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఆర్కిటెక్ ప్రమాణాలతో వివిధ శాఖల భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కిటెక్చరల్ బోర్డు (ఏపిఎస్‌బి)ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ భవనాలు వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్మాణాత్మక పద్ధతి ప్రకారం డిజైన్ రూపొందించి నిర్మించడం జరుగుతుందన్నారు.

గత కట్టడాలకు ప్రస్తుత కట్టడాలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుందన్నారు. ఏసి లపై పూర్తిగా ఆధార పడకుండా తాజా గాలి, వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాలు వుంటాయన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ పద్ధతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గతంలో ఇంత సూక్ష్మంగా ఆలోచించే పరిస్థితి లేదన్నారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలోని ఆర్కిటెక్ విభాగ పరిశోధన ప్రమాణాల మేరకు భవనాలతో పాటు అందులోని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించేందుకు వీలుగా కూర్చునే కుర్చీల నుండి ప్రతి ఒక్క ఫర్నిచర్‌ను నాణ్యతా ప్రమాణాల మేరకే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో భవనాలు నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వం చేపట్టి అసంపూర్తిగా మిగిల్చిన భవనాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందులోనే ఏలూరులోని సమీకృత ఆర్థిక శాఖ భవన సముదాయమని ఆయన తెలుపుతూ సుమారు 26,500 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ భవనంలో వివిధ ఆర్థిక శాఖలకు సంబంధించిన విభాగాలుఇక్కడి నుండే పనిచేయబోతున్నాయని వివరిం చారు. ఏలూరులో గతంలో ఖజానా, ఆడిట్, బీమా, ఇలా వివిధ విభాగాలు వేర్వేరు చోట్ల నుంచి పనిచేసేవని ఇప్పుడు వాటన్నింటినీ కలెక్టరేట్ ప్రాంగణంలో ఒకే భవనంలో సమీకృతంగా ఏర్పాటు అయ్యాయని, దీని వల్ల ఆయా విభాగాలు మరింత బాగా సేవలందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు.

## ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

### భోగాపురంలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**విజయనగరం (భోగాపురం), ఏప్రిల్27 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జరిపే భోగాపురం పర్యటన సంద ర్భంగా అధికారులంతా తమకుఅప్పగించిన బాధ్యత లను సమన్వయంతో నిర్వర్తించి కార్యక్రమానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజ రయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరతరాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభాప్రాంగణానికి సమీ పంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రతిఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందించా లని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సీఎం కార్యక్రమం జరిగే ఎ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్‌ల వద్ద, శంకుస్థాపన శిలాఫల కాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు పెద్ద ఎత్తున వాహనాల్లో వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజానీకం తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బహిరంగసభ వేదికకు సమీపంలో 104 వాహనాలు, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

## నర్సాపురం- బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడమీదుగా నర్సాపురం- బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు నిర్ణయం తీసుకు న్నట్లు రైల్వే అధికారులు వెల్ల డించారు. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసు కున్నట్లు వివ రించారు. వయా విజయ వాడ మీదుగా నర్సా పురం -బెంగళూరు మధ్య ఈ రైళ్లు ఆయా నిర్దిష్ట సమయాల్లో నడుస్తా యన్నారు. నర్సాపురం- బెంగళూరు ప్రత్యేక రైలు (07153) మే 5 నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.50 గంటలకు నర్సాపురంలో బయలుదేరుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
టెండరు నోటీసు
నెం.01/టి.ఒ/టెండర్స్/2023-24, తేది: 24.04.2023
గుంటూరు వారి కార్యాలయము పరిధిలో జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి సౌకర్యాలు కల్పన జగనన్న కాలనీలకు ఇంటింటికీ కుళాయిల నిర్మాణం 3 పనులకు అంచనా విలువ: రూ.14.11 లక్షలకు టెండరు పిలువబడుచున్నవి. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది: 11.05.2023. సా.5గం. వరకు. టెండర్లు స్వీకరించబడు తేది: 12.05.2023. సా.4.00గం. వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.
సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుధ్య డివిజన్, గుంటూరు.
DIPR.No. 9313/CL/Advt/1/1/2022-23 తేది: 27.04.2023

వార్త

పనిలో మునిగిపోయిన వారికి బాధలకు సమయం ఉండదు.

-విలియం బ్లేక్

# జలవివాదాలు సృష్టించకండి!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనరాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి. కీలక పదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుగానో లేక కావాలనో పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలక విషయాల్లో ఎంతో దూరదృష్టితో ఆలోచించి అనేక స్థాయిల్లో చర్చించి సమగ్ర అధ్యయనం చేసి భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకునేవారు. ముఖ్యంగా నీటి వివాదాల విషయంలో అంతులేని జాప్యానికి అవకాశమిచ్చినా నిర్ణయాలు కొంతమేరకైనా సామరస్యంగా ఉండేలా చూసుకునేవారు. మిగతా విషయాలు ఎలావున్నా నీటి సమస్య పరిష్కరించడంలో కేంద్రపెద్దలు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉంది. అందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. కావేరినది జలాల విషయంలో కర్ణాటక, తమిళనాడు మధ్య జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రజల మధ్య పెరిగిన విద్వేషాలాగ్ని రగులుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ విభేదాలు పొడచూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా పోలవరం డ్యామ్ ఎత్తు విషయంలోనో, ముంపు విషయంలోనో అభ్యంతరాల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలవరం ఏ ముహూర్తాన ప్రారంభించారోకానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. ఇప్పటికీ అది ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి ఎగువనున్న రాష్ట్రాలు ఎప్పటికప్పుడు దానికి మోకాలొడ్డేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఏదిఏమైనా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సాగునీరు, తాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిలో శ్రీరాంసాగర్ డ్యామ్ మధ్యలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మించిన మరాఠీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందనే చెప్పొచ్చు. అప్పుడు ఎందరు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా నిర్మాణాన్ని ఆపలేకపోయారు. వాస్తవంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో చిన్న, పెద్ద కలిపి నాలుగు వందల నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల్లో బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులున్నారు. ఇన్నేళ్లుగా బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు సఫలంకాలేదని చెప్పక తప్పదు. ఇప్పుడు తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు మిషన్ భగీరథకూడా భూగర్భజలాలు పెరగడానికి ఎంతో ఉపయోగపడుతున్నది. గతంలో ఈ పార్టీ, ఆపార్టీ అని లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారని పిస్తున్నది. దీనికితోడు ఆనాటి పాలకుల పక్షపాతం, అవగాహనరాహిత్యం కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. ఇందులో ముఖ్యంగారాయలసీమ, తెలంగాణతోపాటు ఆంధ్రలోని కొన్ని ఎగువప్రాంతాలు కూడా ఉన్నాయి. ఇప్పటికీ కరవు, దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులు అయిన కృష్ణా, గోదావరి నదులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా, బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తంచిందించి పంటలను పండించేశ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. నేటికీ యేటాలక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు కళ్లముందే సముద్రం పాలవుతున్నది. ఇంకొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం దాదాపు నాలుగుకోట్ల ఎకరాల సాగుభూమిలో సగానికి కూడా నీరు అందించలేకపోతున్నారు. ఇందులో చాలా వ్యత్యాసాలున్నాయి. కొన్నిజిల్లాల్లో సాగుభూమిలో ఇరవై శాతానికే నీరు అందుతుంటే మరికొన్ని జిల్లాల్లో అరవై ఐదు శాతానికిపైగా నీరు అందిస్తున్నారు. దీనికితోడు ఒకనాడు వ్యవసాయరంగంలో అత్యంతప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వరదల్లో తెగిపోయిన ఈ చిన్ననీటి వనరులకు మరమ్మతులు లేక పూడ్చేవారు లేక మరికొన్ని సాగు కోసమో, లేక ఇళ్ల పట్టాలకోసమో ఆక్రమణలకుగురై వేలాది చిన్ననీటి వనరులు కన్పించకుండాపోయాయి. రాష్ట్ర చరిత్రను పరిశీలించినా చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాతవచ్చిన విజయనగరాధీశులు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠం వేశారు. వర్షపు నీరును వృధాగా పోనీయకుండా భౌగోళికంగా ఒక క్రమ పద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న నీటికుంటలను ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగుద్వారా నీటిని మరొక కుంటలోనికి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసుకొని చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వర్షపునీటితోపాటు నదుల ద్వారా వస్తున్న నీటిని సముద్రంపాలు కాకుండా వినియోగంలోకి తెచ్చుకుంటే తెలుగురాష్ట్రాలను సస్యశ్యామలం చేయొచ్చు. నీటి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. అన్నిప్రాంతాలకు న్యాయంజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి నీటివివాదాన్ని ఎగదోయడం ఏమాత్రం న్యాయం కాదు. నీటి చిచ్చురగిలితే ఆ తర్వాత దాన్ని ఆపడం ఎవరితరం కాదు.

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

ఒక నిర్ణయం తీసుకొని అమలు జరపడం ప్రారంభించాక, బాధ్యతను గురించి పూర్తిగా విస్మరించి, ఫలితంపై నిమగ్నమవటమే నాయకుని లక్షణం.



విలియం జేమ్స్

## ప్రజావాక్కు

### అడ్డంకులు సబబు కాదు!

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత సభలకు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు అడ్డంకులు సృష్టించడం, రాళ్లు రువ్వడం తగదు. 175 అసెంబ్లీ స్థానాలకు 175 గెలుస్తామని ఢంకా బజాయించి చెబుతున్నారు. అలాగే 25 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ఒక సర్వే రిపోర్టు వదిలారు. ఇంకా అడ్డంకులు సృష్టిస్తున్నారంటే ప్రజల మద్దతు లేక నిరాశ, నిస్పృహలకు లోనై చేస్తున్న అరాచకంగా భావించాలి. ఇవే పోకడలు కొనసాగితే మొత్తం సీన్ రివర్స్ అయ్యే ప్రమాదంఉంది. ఐపాక్ బృందం కూడా పరిస్థితి ఆందోళనకరంగాఉందన్న సంకేతాలు ఇవ్వడం అధినేతకు కునుకు లేకుండా చేస్తున్నాయన్న కథనాలు వింటున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓటమిపై సమీక్షించుకుంటామన్న పాలకపక్ష నేతలు రోడ్ల మీద చొక్కాలు విప్పి వీరంగం వేయడం విచిత్రంగా ఉంది. ఇలాంటి వెకిలి చేష్టలతో గ్రాఫ్ రోజు రోజుకీ పడిపోతున్నది. అదే వాస్తవం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జనాభా భారమా? బహుమానమా?

ఐక్యరాజ్యసమితి రిపోర్టు ప్రకారం ఈయేడాది జులై నాటికి భారత్ ప్రపంచ జనాభాలో ప్రథమస్థానం పొందనుంది. ఇంతవరకూ 148కోట్ల జనాభాతో మొదటిస్థానంలో ఉన్న చైనాను పక్కకునెట్టి తానే నెంబర్ వన్‌గా నిలవబోతుంది. గతంలో ఉన్న అంచనాల మేరకు మరికొన్నేళ్లలో సాధించవలసిన రికార్డుని ముందుగానే సాధిస్తుంది. కొన్ని శతాబ్దాలుగాచైనా కొనసాగిస్తున్న స్థానాన్ని మనదేశం ఆక్రమించబోతుంది. అయితే ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొనేలాప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరంఉంది. చైనా అమలు చేసిన విధానాల వలన వాళ్ల జనాభా పెరుగుదల మందగించింది. అధిక జనాబా అందిపుచ్చుకుంటే అద్భుత అవకాశం. జారవిడుచుకుంటే అంతులేని భారం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దళితబంధుకు ప్రాధాన్యత ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలోని దళిత విద్యావంతులకు దళితబంధు పథకంలో ఉన్నత విద్యలను అభ్యసించేలా, నిరుద్యోగులుగా ఉన్న విద్యావంతులను, వికలాంగులకు ఈ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి. దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి. ఉపాధి అవకాశాలలో వయోపరిమితి దాటుతున్న నిరుద్యోగ దళిత విద్యావంతులను గుర్తించి ఉపాధి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### కనుమరుగవుతున్న జీవజాలం

అభివృద్ధి పేరుతో మనిషి చేపడుతున్న వివిధ కార్యకలాపాల వల్ల భూమిపై ప్రతి సంవత్సరం 4.7 మిలియన్ హెక్టార్ల అడవులు కనుమరుగవుతున్నాయి. దీనివల్ల 10లక్షల రకాల జంతు, వృక్ష జాతులు అంతం అంచున నిలబడ్డాయి. 1970-2016 మధ్య 68శాతం క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచర జీవజాతులు క్షీణించాయి. మరోవైపు అటవీ జంతువుల వ్యాపారం పెరిగింది. ఆహారం, వ్యాపారం కోసం అడవి జంతువుల్ని వాడటం వల్ల కొన్ని రకాల వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సోకుతున్నాయి. మొక్కలు పెంచడం, కాలుష్యాన్నితగ్గించడం పర్యావరణాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యం.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### మార్పు రావాలి

అపార్ట్‌మెంట్‌లో అన్ని వర్గాలవారు నివసిస్తూఉంటారు. కాబట్టి అపార్ట్‌మెంట్ మనది అనే భావన అందరిలో కలగాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఈర్ష్యా, ద్వేషభావాలు వీడి సందర్భోచితంగా మాట్లాడుకోవాలి. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఏ విషయమైన అందరితోచర్చించి, నిర్ణయం తీసుకుంటే ఏ సమస్య రాదు. నెలనెలా మెయింటెనెన్స్ అమౌంట్ ఎంత వసూలు అయింది. ఎంత ఖర్చుచేసింది వివరంగా నోటీస్ బోర్డులో పొందుపరచడం ఉత్తమ లక్షణం. ప్రతినెల మీటింగ్ పెట్టి ఏమైనా సమస్యలుంటే అడిగి తెలుసుకొని పరిష్కరించుకోవాలి. అంతేకాని ఎందుకు మీటింగ్ పెట్టాలి. నోటీస్ బోర్డులో వివరాలు ఎందుకు తెలపాలి. ఖర్చు అయిన వివరాలు అందరికీ ఎందుకు చెప్పాలి అని మూర్ఖంగా ప్రవర్తించకూడదు. అపార్ట్‌మెంట్ ఒకరిదికాదు. అందులో నివసించే వారందరికీ సమాన హక్కు ఉంటుందనే విషయం మర్చిపోకూడదు.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

### బైజూస్‌తో కలిగిన ప్రయోజనం ఏమిటి?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన కోసం రాష్ట్రప్రభుత్వం రూ.500కోట్లు వెచ్చించి విద్యార్థులకు టాబ్‌లు ఇవ్వడం జరిగింది. బైజూస్ సంస్థ వారి పాఠ్యాంశాలకు ప్రభుత్వం ఎంత చెల్లించిందో తెలియదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆసంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని అర్థాంతరంగా రద్దు చేసుకుంది. విద్యార్థులకు ఇచ్చిన టాబ్‌లు సాంకేతిక సమస్యలతోఎందుకూ పనికిరాకుండాపోయాయి. మరి పెట్టిన ఖర్చు వలన విద్యార్థులకు ఏమైనా ప్రయోజనం కలిగిందా. లేదంటే ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచించారా? రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వివరణ ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సప్తవ్యసన సంక్షోభాన్ని నివారించండి!

**పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం.**



మేకిరి దామోదర్

ఏ కాలంలోని మనిషి అయినా దుర్వ్యసనాలకులోనైతే జీవితంలో బాగుపడలేడు. మనిషి జీవన వేగంలో అధిక సంపాదన, పేరు ప్రతిష్టలు లాంటి అనర్థక స్వార్థపు పోటీలో పడిపోయాడు. అవి సాధించడంలో విఫలమై ఒత్తిళ్లకు లోనవుతున్నాడు. ఆ తరువాత వ్యసనాలకు బానిసవుతున్నాడు. అలా కృంగిన మనసును సాంత్వన పరచుకోలేక బలవన్మరణాలు, ఆత్మహత్యలు ఈ దేశంలో పెచ్చరిల్లుతున్నాయి. ఇది చివరికి జాతీయ సంక్షోభానికి దారితీస్తుందా! అనిపిస్తుంది. ఇలా వ్యసనాల బారినపడిన వారు వాటి నుండి బయటపడాలని తపన పడుతుంటారు. కొత్తవారు ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతుంటారు. ఏదో తెలియని కొత్త లోకంలో విహరించాలనో, క్షణిక సుఖాల కోసమో అందమైన భ్రమల వలయంలో రకరకాల అపోహలలో కొందరు వ్యసనపరులవుతున్నారు. ఇందులో రాజు, పేదనే తేడా లేదు. వెలుగుతున్న సిగరెట్‌కు రెండో చివర ఒక మూర్ఖుడు ఉంటాడు. అన్న ఆంగ్ల సామెత ఈ సప్తవ్యసనాల అన్నింటికి వర్తిస్తుంది. ఆ సప్తవ్యసనాలు పరస్త్రీ వ్యామోహం. పూర్వం, వర్తమానం అనే తేడా లేకుండా కాలమేదైనా మనిషిని అధఃపాతాళానికి తొక్కేసే వ్యసనం ఇది. ఈ వ్యసనంలో నాడు కథల్లో రావణాసురుడు, దుర్యోధనుడు లాంటి వారు బలికాక తప్పలేదు. నేడు ఆధునిక కాలంలో కూడా పైశాచికంగా మృగాళ్ల ర్యాగింగ్ విష సంస్కృతి, ప్రేమల పేరుతో అమానవీయ ఘటనలు, వికృత చేష్టలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. పరస్త్రీ వ్యామోహంలో పడివిలువలు, నైతికత బంధాలు, సంబంధాలు కనుమరుగైపోతున్నాయి. దేశం, రాష్ట్రం పరువు తీస్తున్నారు. కాలం మారినా ఈ విషయంలో మార్పు రాకపోగా స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా చేస్తున్నారు. పబ్బులు, క్లబ్బుల పేరుతో విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఇలా రూపాంతరం చెందిన అనేక విధాలుగా స్త్రీని ఆట వస్తువుని చేసిన విష సంస్కృతి నానాటికీ దిగజారిపోతుంది. కాలం ఏదైనా ఈ సృష్టికి మూలమైన అమ్మను, అమ్మాయిలను కాపాడుకోవడం కోసం సమాజం యావత్తు అనాగరిక విధానాలకు, ఉన్మాద విషసంస్కృతికి చరమగీతం పాడాల్సిన తక్షణ అవసరం ఏర్పడింది. ఇక మద్యపానం ఇది మామూలుగా ఉన్నప్పుడు మాటపెగలని, మాట్లాడని మనుషులు మద్యం కడుపులో పడగానే మహా వక్తలైపోతారు. సూక్తులు వల్లించే ప్రబోధకులుగా మారిపోతుంటారు. అంతేకాదండి ఎంతటి ఘనకార్యాన్నైనా నిర్వహించడానికి మత్తులో పూనుకుంటారు. నేడు జరుగుతున్న ఘోరాలకు, నేరాలకు, దుర్మార్గాలకు, వికృత చేష్టలకు మద్యమే కారణం. పూర్వకాలంలో రాజులు యుద్ధానికి వెళ్లేవేళ పౌరుషాగ్ని రగిలించడానికి మద్యపానం సేవించేవారు. నాడు దానిని 'వీర పాణం- సురాపాణం' అనేవారు. ఆనాడు మదన కథనానికి సైతం మద్యపానం సేవించారట. నాటి మద్యపానం సేవించడం లాంటి మూఢవిశ్వాసాలు పోకపోగా, అవి రూపాంతరం చెంది అన్ని అరిష్టాలకు, దుర్మార్గాలకు కారణభూతమవుతున్నాయి. నేటి ప్రజా పాలనకు మద్య ఆదాయమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. జనం ఆరోగ్యం గాలికి వదిలేశారు. అనారోగ్య భారతాన్ని చూడబోతున్నాం. ఈ మద్యపానం మూలంగా సమాజం, భావితరం రోగగ్రస్తంగా మారబోతుందనే స్పృహని కోల్పోతున్న విధానాల నుండిమనం మరల్సి ఉంది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాల్సి ఉంది. ఇక కోపం గురించి అయితే కఠినంగా, పరుషంగా మాట్లాడే వారు పూర్వంలో చాలా తక్కువగా ఉండే వారు. అంటే వేళ్లమీద లెక్కపెట్టే వాళ్లే ఉండేవారు. నేడు వాళ్లు ఎక్కువైపోయారు. కోపం కొందరికి ముక్కుమీదనే ఉంటుంది. మనిషికి కోపం శత్రువు కన్నా ప్రమాదకరమైనది. కోపం ఎందరో శత్రువులను తెచ్చిపెడుతుంది. ఎన్నో అనర్థాలకు కారణమవుతుంది. కాబట్టి



తగిన కారణం ఉంటేనే కోపాన్ని ప్రదర్శించాలి. మొత్తంగా జాతి ప్రయోజనాలను ఆశించి కోపం కనపరచవచ్చు. ఆగ్రహం, కోపం ప్రదర్శించడానికి కొన్ని మెతకకోపపు పద్ధతులు గాంధీజీస్వాతంత్ర్య పోరాటంలో ప్రదర్శించారు. సత్యాగ్రహం, మౌనపోరాటం, నిరాహారదీక్ష, సహాయ నిరాకరణలాంటివి. ఇవి వ్యక్తులకు, సమాజానికి మేలు చేస్తాయి. కోపం వ్యక్తిగతం కాకూడదు. సమాజ హితానికి తోడ్పడాలి. వ్యక్తిగతమైతే మాత్రం కోపం శాపమే. శత్రువే ఎలా అంటే చీటికి మాటికి అనవసరంగా కోపాన్ని ప్రదర్శించడం అనేది మనం విషం తాగుతూ ఎదుటివారిని చావాలని శాపనార్థాలు పెట్టడం లాంటిది. ఎవరిపైనైనా విసరడానికి ఎర్రగా కాలే నిప్పుకణికలను మన చేతిలోకి తీసుకోవడం లాంటిదే. నేడు వ్యక్తుల నుండి రాజకీయ అధినేతలవరకు ఎంత కఠినంగా, ఎంత పరుషంగా మాట్లాడితే అంత పేరుప్రతిష్టలుగా భావించేవారు. ఇలాంటి వారు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నారు. ఇది చాలా ప్రమాదకర పరిణామని సమాజం గుర్తించి నడుచుకోవాలి. బాధ్యులు విలువల కోసం నైతికత కోసం సమాజంలో వ్యవహరించాల్సిన బాధ్యతలను విస్మరించరాదు. ఇక ధనం ఇది పూర్వం ధనాన్ని రాజులు వారి పాలన, ప్రాభవం, వ్యసనాలు, విలాసాలకోసం పన్నుల రూపంలో వసూలు చేసి కొందరు దుర్వినియోగపరిచేవారు. ఇంకొందరు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిన వారున్నారు. అందుకే ఓ సామెత జననానుడిలో ఉంది. 'రాజుల సొమ్ము రాళ్లపాలు' అని అంటారు. నేడు కూడా 'ధనం మూలం ఇదం జగత్' అంటారు. డబ్బుంటే ఏమైనా చేయగలం. ఏదైనా సాధించగలమనే దురాశ కాలాలు మారినా రెట్టింపు అవుతుంది తప్ప తగ్గడం లేదు. ధనాన్ని సంపాదించడం కోసం పాలకులు ఎన్నో అడ్డదారులు వెతుక్కుంటున్నారు. ధనం మనిషి జీవించడానికి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉంటే చాలదా! ఆ విజ్ఞత కొరవడింది. అంతేకాదు ధనం కోసం సమాజంలో ఘోరాలు, నేరాలు, హత్యలు, అరాచకాలకు ధనం, మద్యమే ప్రధాన కారణం అవుతున్నాయి. పాలకులు అధికార పీఠంకోసం అవినీతి అడ్డదారుల్లో ధనాన్ని పోగు చేసుకొని దాచుకొని ఎన్నికలవేళ ఓట్ల కోసం పప్పుబెల్లాల్లా ఫలహారంలా జనానికి పంచి అధికారాన్ని చేపడుతున్నారు. ధనవ్యామోహంలో పడిన వారెవరైనా చివరి దశలో నీ వెంట ధనం రాదు, మంచిని మాత్రమే పెంచుకోవాలనే స్పృహతో వ్యవహరించాల్సి ఉంది. ఇలా సప్త వ్యసనాలలో ఈ ప్రధానమైన నాలుగింటితోపాటు జూదం, వేల, దండన లాంటి వ్యసనాలకు కూడా పాలకులు, పాలితులు లోనవ్వకుండా ఉండే విధానాలు రావాలి. జూదం బారిన పడిన వారి ధర్మరాజు రాజ్యాన్ని కుటుంబాన్ని కోల్పోయి అరణ్యాల పాలైనారు. అలాగే నేటి సమాజంలో పేకాట, కారు రేసులు, గుర్రపు పందేల లాంటి మొదలగు వ్యసనాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి మూలంగా సమాజం ఎన్నో అవస్థల పాలవుతుంది. అలాగే వేట, పూర్వం రాజులు వేటకు వెళ్లి క్రూర మృగాల బారి నుండి ప్రజలను కాపాడేవారు. నాడు అది వినోద వ్యసనం. కానీ నేడు ఈ వేట వ్యసనంలో పడిన ఉన్నత వర్గాలవారు వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు. అలా జంతువులను వేటాడి ఆహారంగా జింక మాంసాన్ని, హోదా, గౌరవంకోసం పులి చర్మాలు, గోళ్లు, ఏనుగు దంతాల వగైరా చట్ట వ్యతిరేక చర్యల్లో శిక్షలు అనుభవించిన పెద్దలున్నారు. ఆధునిక కాలంలోనూ ఇంత అనాగరిక పద్ధతులు అవసరమా? దండన పూర్వం రాజులకు రాజులకు మధ్య సామ్రాజ్యకాంక్షతో యుద్ధాలు జరిగేవి. కఠిన దండనలు ఉండేవి. అమానవీయంగా దండనలు విధించేవారు. నేడు ఎవరి మీద అయిన ఏమైనా కక్ష ఉంటే దాన్ని తీర్చుకోవడానికి అనేక పద్ధతులు పాలకులు పాటిస్తున్నారు. పాలక మిత్ర, ప్రతిపక్షాలు, వైరిపక్షాలు అన్న విభజన రేఖలు గీసి దుర్మార్గపు విధానాలను అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా దేశాల మధ్య సామ్రాజ్య కాంక్ష పెరిగిపోతుంది. దేశీయంగా పాలకులు, ప్రతిపక్షాలు వైరిపక్షాలుమధ్య కక్షసాధింపు చర్యలకు రూపాంతరం చెందిన దండనలు, శిక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం. ●

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరగాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

ప్రభుత్వ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వంపై కొత్తగా ఆర్థిక భారంపడని డిమాండ్లనైనా ఆమోదిస్తే మంచిది. ఒకటో తారీఖులోపు ఉద్యోగులకు జీతభత్యాలచెల్లింపు, పీఆర్సీ బకాయిలు, ప్రావిడెంట్ ఫండ్‌లోన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి న్యాయ సమ్మతమైన వాటిని అమలు చేయాలి. పీత కష్టాలు పీతవి, సీతకష్టాలు సీతవి అన్న సామెతలా ఎవరి ఆర్థిక ఇబ్బందులు వారికి ఉంటాయి. రాష్ట్ర విభజనవేళ అశాస్త్రీయ రీతిలో పెంచి, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రయోజనాలను అందించ డంలో సాకులు వెతకడం భావ్యంకాదు. గత ప్రభుత్వాలు చేసు కున్న ఒప్పందాలను కూడా గౌరవించాలి. లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. ఇక పాత పెన్షన్‌స్కీమ్ వంటి క్లిష్టమైన అంశాలపై ఇచ్చిపుచ్చుకునే వైఖరితో పరిష్కరించుకోవాలి. రాష్ట్ర విభజన పిమ్మట రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటాపోటీగా ఇతర రాష్ట్రాల కంటే ఉద్యోగుల వేతనాలను అధికంగానే పెంచాయి. ఫలితంగా పెన్షన్ల భారం కూడా భారీగా పెరిగిపోతుంది. ఉదాహరణకు పాతికవేల రూపాయల చిరుద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత కూడా పెరుగుతున్న కరవు భత్యాలు, పీఆర్సీల వలన యాభైవేల రూపాయల పెన్షన్ పొందే వింత స్థితి వచ్చింది. సర్వీసులో ఉండి నిధులునిర్వహిస్తున్న కాలంలో తక్కువ జీతాలు, రిటైరైన పిమ్మట రెట్టింపు జీతాలు ఇవ్వడం సహేతకం కాదు. ఇక సాధ్యం కాకపోవచ్చు. వేతన ఒప్పందాల్లో పెరిగిపోతున్న పర్సంటేజ్ విధానంతోనే ఈస్థితివచ్చింది. గతంలో ఇతర రంగాల్లో వలెనే ప్రభుత్వ ఉద్యోగులకుకూడా జీతాలు సాదాసీదాగానే ఉండేవి. అప్పుడు సమాజంలో ఉన్నత, వ్యాపార వర్గాలు నాలుగైదు ఎకరాలున్న రైతు కుటుంబీకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆసక్తి చూపేవారుకాదు. ఇక బంట్రోతు, పోలీసు వంటి ఉద్యోగాలకు పెద్దపోటీ ఉండేది కాదు. నేడు ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఆ ఉద్యోగాలకు ఎగబడే దుస్థితి వచ్చింది. ఆనాడు కొద్ది జీతాలతో బతుకులు వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపడానికి రిటైరైన పిమ్మటజీతంలో సగంపెన్షన్‌గా ఇచ్చేవారు. స్వాతంత్ర్యం సాధించిన పిమ్మట ప్రభుత్వాలు వేతన కమిటీల సిఫార్సులతో ఉద్యోగుల జీతం, కరవు భత్యం వంటివి తరచూ పెంచుతూ స్వామికార్యం, స్వకార్యం అన్నట్లు మంత్రుల, ప్రజాప్రతినిధుల జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు కూడా ఉదారంగా పెంచుకుపోతుంటే ప్రభుత్వంపై జీతాలు, పెన్షన్ల భారం, భారీగా పెరుగుతుంది. ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర రంగాల్లో పదవీ విరమణ చేసి ఎటువంటి పెన్షన్ సౌకర్యాలు లేని వారు ఎందరో ఉన్నారు. ఇక అసంఘటిత రంగంలోని రైతులు, రైతుకూలీలు, కార్మికుల వంటి వారికి ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్యపు పెన్షనే దిక్కు. ధరలు పెరిగినప్పుడల్లా వారికి కూడా జీవన వ్యయం పెరిగిపోతుంది కదా. ప్రభుత్వంపై భారంఅంటే మంత్రుల, అధికారుల సొంత సొమ్ము కాదు. పన్నుల రూపంలో మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు, పన్నుల భారం ప్రజానీకం భరించలేని తారాస్థాయికి చేరాయి. అసలు ఇది ప్రభుత్వం, ఉద్యోగులు మాత్రమే కాదు, ప్రజలసమస్యలు కూడా. ఇటువంటి వాటిపై మన ప్రతిపక్షాలు సమగ్రంగా చర్చించుకోకుండా, సంఘటిత వర్గాల ఆందోళనలకి బేషరతు మద్దతు ఇస్తూ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రి మెడలో వంచామని భావిస్తుంటాయి గానీ సమస్య జటిలమై మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అదనపు భారాలతో వంగేది, కుంగేది, సామాన్య ప్రజానీకమే. నేడు దేశంలో ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరుగుతుంటే ఆర్థిక అసమానతలు, అశాంతి, పాశ్చాత్య విలాస సంస్కృతి పెరిగిపోతుంది. కనుక మొదట ప్రజాప్రతినిధులు ఆదర్శంగా ఉంటూ తమ అదనపు ఆర్థికసౌకర్యాలను తగ్గించుకొని క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలపై మళ్లీ పన్నుల వడ్డింపు

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి యేటా ఏప్రిల్ 28న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్‌కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని గల్ఫ్ అమరుల దినోత్సవం (గల్ఫ్ మార్టియర్స్ డే)గా నిర్వహిస్తున్నారు. దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దులలో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లే వారు 95శాతం ఒంటిరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనంవలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. బతుకు తెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులు వివిధ కారణాలతో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యవాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడం లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్‌గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20నవంబర్ 2019లో లోక్‌సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా 15,022, యుఏఈ 9,473, కువైట్ 3,580, ఒమాన్ 3009, ఖతార్ 1,611, బహరేన్ 1,235 మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు



స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెబర్ 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాల్లో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతిచెందారు. సౌదీ అరేబియా 683, యుఎఈ 370, కువైట్ 195, ఒమాన్ 94, ఖతార్ 60, బహరేన్ 44, ఆరు గల్ఫ్‌దేశలలో 1,446 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్‌లోనే 61శాతం సంభవించాయి. ఇదిలావుండగా గత మూడేళ్లలో నేపాల్ 27, ఫిలిప్పీన్స్ 153, మలేసియా 76, సింగపూర్ 55 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 మంది ప్రమాద పరిహార కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కువైట్ 142, ఒమాన్ 127, సౌదీ అరేబియా 85, ఖతార్ 41, యుఎఈ 24 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విదేశాల్లో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021లో లోక్‌సభకు తెలిపింది. సౌదీ అరేబియా 1,154, యుఎఈ 894, కువైట్ 668, ఒమాన్ 551, బహరేన్ 200, ఖతార్ 109, ఆరు అరబ్ గల్ఫ్‌దేశాలలో 3,576 మంది కొవిడ్‌తో చనిపోయారు. అన్నిదేశాల మొత్తం మరణాలతో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతిచెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాలకాలంలో 125దేశాలలో మృతిచెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్ రికార్డుల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్‌దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1600 మంది తెలంగాణ వలసకార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలలతరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్‌దేశాల ఆస్పత్రుల మార్చురీలలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జిఓ నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గతంలో సిఎం ప్రకటించిన విధంగా గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్నారై పాలసీ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ ప్రవాసీ మిత్ర అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. ●

గుంటూరు వార్త

# భగీరథ మహర్షి పట్టుదల నేటియువతకు ఆదర్శనీయం: కలెక్టర్

గుంటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారికంగా శ్రీ భగీరథ మహర్షి జయంతిని గురువారం నిర్వహించుకోవటం శుభపరిణామం అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. దీక్షాదక్షుడై లక్ష్య సాధనకు శ్రీష భగీరథ మహర్షి చేసిన ప్రయత్నం నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయం అన్నారు.. శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని విసి సమావేశమందిరంలో ఘనంగా జరిగింది.. మహర్షి భగీరథ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృషి ,పట్టుదల, దీక్ష, సత్సంకల్పం కలిగి ఉంటే విజయం సాధించవచ్చని, ఇందుకు భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.గంగా జలాలు భూమిపైకి వచ్చే దాకా ఆయన చేసిన తపస్సు నేటి యువతరానికి



స్ఫూర్తినిస్తుందన్నారు.. గంగా జలాలు కోసం భగీరథ మహర్షి చేసిన ప్రతయ్నం నేటి సమాజానికి ఆదర్శనీయం అన్నారు. సగరకార్పొరేషన్ డైరెక్టర్ నారాయణమ్మ, బిసి సంక్షేమ సంఘాల ప్రతినిధులు వెంకయ్య, ఇమ్మడి వెంట్రావు, డి.రామకోటేశ్వరరావు, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్లు వెంకట శివరామిరెడ్డి, లలిత, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూధనరావు, బిసి కార్పొరేషన్ ఇడి దుర్గాబాయి., జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, జిల్లా అధికారులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు, నగర బిసి కులస్తులు పాల్గొన్నారు.

# వినూత్న విద్యాబోధనతోనే విద్యార్థులకు విద్యాభివృద్ధి

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

విద్యాబోధనలో కొత్త ఒరవడిని ప్రవేశపెట్టి విధ్యార్థులను తీర్చిదిద్దడం దా ్వరా వారిని మేధోవంతులుగా తయారు చేయవచ ్చని ప్రజ్ఞ విద్యాసంస్థల కరసా ్ండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు.గురువారం స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాల్లో ఏరోడెక్స్ ఐఐటి ఫౌండేషన్ సంస్థ 6 7 8 తరగతులకు ఫిజిక్స్,మ్యాథమెటిక్స్ ఐదు నెలల శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందించే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ సాంప్రదాయ విద్యాబోధనలకు విభిన్నంగా నూతన శాస్త్రీయ విద్యావిధానం ద్వారా గ్లోబల్ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రజ్ఞ పాఠశాల నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లాలో సిఎం హామీ ఇచ్చిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# సిటీలో చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్టు

గుంటూరు క్రైమ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న రామమదుగు ప్రశాంత్ , పత్తి దేవరాజు లను నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు.. ఈమేరకు గురువారం స్థానిక నల్లపాడు పోలీసుస్టేషన్‌లో మీడియాతో సై బత్తుల శ్రీనివాసరావు నిందితులను హాజరుపరిచి కేసు వివరాలను వెల్లడించారు.. పోలీసుల కథనం ప్రకారం పొట్టి శ్రీరాములనగర్‌కు చెందిన రామ్మదుగు ప్రశాంత్, గోరంటకు చెందిన పత్తి దేవరాజ్ ఇద్దరు చెడు



వివరాలు వెల్లడిస్తున్న సిఐ బత్తుల శ్రీనివాసరావు

వ్యసనాలకు బానిపై విలాసవంతమైన జీవితాన్ని గడపటానికి దొంగతనాలనే వృత్తిగా మార్చుకుని పట్టాభిపురం, నగరంపాలెం, పోలీసుస్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఒంటరిగా తిరుగుతున్న మహిళల మెడలో బంగారుగొలుసులను దొంగిలించటం ప్రారంభించారు.. ఈ క్రమంలో ఏప్రిల్ 15న నగరాలుకు చెంది శ్రీరామనేని సుజాత నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చిన ఆమె మెడలోని బంగారం గొలుసు దొంగిలించి వెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసును నమోదుచేసుకున్న పోలీసుల ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు జెస్పీ ప్రశాంతి సిఐ బత్తుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిదంచగా, ఏప్రిల్ 28న రాత్రి చిల్లీస్ సెంటర్ గోరంట్ల ఇన్నర్ రింగ్‌రోడ్ వద్ద బైక్‌పై అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరు నిందితులను అధీనంలోకి తీసుకుని తమదైన శైలిలో ప్రశ్నించగా, నిందితులు చేసిన చోరీలను ఒప్పుకున్నారు. నల్లపాడు సిఐ బత్తుల శ్రీనివాసరావు, వారి వద్ద నుంచి బైక్, 82 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేశారు.

# వైకాపా నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

## గుండ్లపాడులో తెదేపా అధినేత చంద్రబాబు

**గుంటూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** సైకో సీఎం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం మన బాధ్యతని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. మేడికొండూరు మండలంలోని గుండ్లపాడు గ్రామంలో గురువారం జరిగిన ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని చంద్రబాబు నినాదం చేయగానే సభా ప్రాంగణమంతా ఒక్కసారిగా మారు మోగింది. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, జె బ్రాండు పేరుతో సీఎం జగన్‌రెడ్డి ప్రజలను దోచుకు తింటున్నారని మండిపడ్డారు. అమరావతిలో అన్ని కులాలు, మతాల వారున్నారని, అమరావతిని కేవలం ఒక్క కులంతో పోల్చడం సరికాదని అన్నారు. కృష్ణానది చెంతనే ఉన్నప్పటికీ ఇసుక దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ఇసుక దోపిడి సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళుతోందని ఆరోపించారు. దేవుడిచ్చిన ఇసుకను జగన్‌రెడ్డి దోచేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా అమరావతి రాజధానిగా ఉంటుందని చెప్పారు. ఇకప్పుడు ఆంధ్రాలో భూమి అమ్మి హైదరాబాద్‌లో కొనేవారని, ప్రసనఉతం ఆంధ్రాలో ఈ చేతకాని ముఖ్యమంత్రి వల్ల తక్కువ రేట్లకు కొనుక్కుంటున్నారని చంద్రబాబు విమర్శించారు. ఒక బాబాయిని చంపారు.. మరొక బాబాయిని జైలుకు పంపారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రవేశపెట్టేవి నవరత్నాలు కావని, ఏపీలో ఇప్పుడు దిక్కుమాలిన ప్రభుత్వం ఉందని, మూడుముక్కలాట ఆడుతూ రాజధాని నిర్వీర్యం చేస్తున్నారని చంద్రబాబు విరుచుకుపడ్డారు. దివ్యాంగులకు ట్రై సైకిల్ కూడా కొనివ్వలేని దిక్కుమాలిన ప్రభుత్వాన్ని తానెప్పుడూ చూడలేదని ఘాటుగా విమర్శించారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు ఎందుకు లేవని, మీరు ఎన్నిచేసినా రాజధానిగా అమరావతి ఉంటుందని చంద్రబాబు తేల్చి చెప్పారు.



గుండ్లపాడులో రాష్ట్రానికి ఇదేం కర్మలో చంద్రబాబునాయుడు

# 'తెదేపా గెలుపును ఎవరూ ఆపలేరు'

గుంటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: తాడికొండ నియోజకవర్గంలో' ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా తెదేపాఅధ్యక్షుడు చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా గురువారం గుంటూరు నుంచి పార్టీ నగర ఆధ్యక్షుడు దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో సిటీలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తపేటలోని అర్బన్‌పార్టీ కార్యాలయనుంచి సుమారు800 బైకులు, 100 కార్లతో



చంద్రబాబు పర్యటనకు సిటీ నుంచి భారీగా తరలివెళ్లఆరు.. అనంతరం అక్కడ చంద్రబాబుకు గజమాల వేసి స్వాగతం పలికారు.. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను అంతమొందించటానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. వైకాపా పాలన ఒక అరాచక పాలన అని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా చంద్రబాబు సిఎం కావటం ఎంతైనా అవసరం అన్నారు.. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక వైకాపా నేతలు అడ్డుకునే యత్నం మానుకోవాలన్నారు.. రానున్న రోజుల్లో కచ్చితంగా చంద్రబాబు సిఎం అవ్వటం ఖాయం అన్నారు.





తెదేపా అధినేత చంద్రబాబునాయుడు బహిరంగసభకు గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి నశీర్ ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీతో బయలు దేరిన నేతలు,కార్యకర్తలు (గుంటూరు-ప్రభాతవార్త)

# ఇంటర్ ఫలితాల్లో ఆర్క విద్యార్థుల విజయభేరి

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అర్క విద్యాసంస్థలు విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.జూనయర్ ఇంటర్ విభాగంలో గోగినేని అభినవ్ 470మార్కులకు గాను 465మారు ్కలు సాధించి టాపర్‌గా నిలువగా,460మార్కులు పైబడి 14మంది,450 మార్కులు పైబడి 48మంది సాధించారని విద్యాసంస్థల చైర్మన్ బి.శ్రీరామ్ మీడియాకు తెలిపారు.అలాగే బైపిసి విభాగంలో శామ్యూల్ నాధన్ 440మార్కులకు గాను 431 మార్కులు సాధించి అగ్రభాగాన నిలువగా,10మంది విద్యార్థులు 420మార్కులు పైగా సాధించడం విశేషం అన్నారు.సీనియర్ ఇంటర ఎంపిసి విభాగంలో హర్షిత్



సూర్య,షేక నక్ష అనే విద్యార్థులు 1000మార్కులకు గాను 984మార్కులు సాధించారు.అలాగే 41మంది 951మార్కులు సాధించారని తెలిపారు.బైపీసీ విభాగంలో యార్లగడ్డ ప్రణీత అనే విద్యార్థి 987మార్కులు సాధించి టాపర్‌గా నిలువగా 15మంది 950మార్కులు సాధించి సంస్థకు గర్వకారణం అయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో సంస్థకు చెందిన డైరెక్టర్లు వెంకట ప్రసాద్,మల్లికార్జునరెడ్డి,అనిల్‌కుమార్,వాసు బాబు,డీన్ శ్రీనివాసు,అధ్యాపకులు పాల్గొని వారిని అభినందించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు,అధ్యాపకులకు,సంస్థ చైర్మన్ శ్రీరామ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం



గుంటూరు, ఏప్రిల్27, ప్రభాతవార్త: వట్టిచెరుకూరుమండల కేంద్రంలో నెలకొనిఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రామాభివృద్ధి కమిటీచైర్మన్ నాదెండ్ల అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలుకార్యక్రమాలుజరిగాయి.. కార్యక్రమంలో గుంటూరు మేయర్‌కావటి మనోహర్‌నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలుచేశారు.. అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు తహశీల్దార్ నాసరయ్య, ఎమ్డీఒ దీప్తి, బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్పందన అర్జీలకు గుణాత్మక పరిష్కారం'

గుంటూరు. ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: 'స్పందన'లో రెవెన్యూకు సంబంధించి అందించిన అర్జీలను దరఖాస్తుదారులు సంతృప్తిచెందేలా నిబంధనల ప్రకారం గుణాత్మకంగా పరిష్కరించలని సిసిఎల్‌ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవెన్యూ జి,సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురు వారం ఆయన రీసర్వే, రెవెన్యూ అంశాలపైజిల్లా కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.. రెవెన్యూకు



సిసిఎల్‌ఏ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ రెవెన్యూ జి.,సాయిప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోపాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి

సంబంధించిన అర్జీలు , సేవలు, పట్టాదారు పుస్తకాల మంజూరు విత్ ఇన్ ఎస్ఎల్ఏ లోనే కచ్చితంగా పరిష్కరించేలా జిల్లాస్థాయి అధికారులు తహశీల్దార్లతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రీసర్వేపూర్తయిన గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీ పూర్తిచేయాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లాజెసి జి.రాజకుమారి తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పాల్గొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి, ఆర్డీఓ ్రభాకర్‌రెడ్డి , సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రూప్లానాయక్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధా ఎంఈసి విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ఎంఈసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో టాప్ మార్కులు సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు.గత 18ఏళ్ళుగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేట్ టాప్ మరియు అత్యదిక పాస్ పర్సంటేజ్ సాధించి శ్రీమేధ విదా ్యసంస్థ విజయభేరి మ్రోగించింద న్నారు.వ్యక్తిగత శ్రద్ధ అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది,క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన విద్యా విధానం వల్ల తమ విద్యార్థులు



ఈ ఘనత సాధించారన్నారు.ఎంఈసి విభాగంలో 500మార్కులకు గాను బి.ఎన్.సాయితేజ 493, రాహుల్ 485, కిషోర్ 483, ఎస్‌కె షాహినా 481, వెంకటసేతు శివ 481, మధుర వర్షిణి 480, సీఈసీ విభాగంలో జైన్ డాలీ 485, మార్కులతో శ్రీమేధ విద్యార్థులు అగ్రభాగాన నిలిచారని ఆయన తెలిపారు.సీనియర్ ఇంటర్ ఎంఈసి విభాగంలో టి.వరలక్ష్మి 980,అన్నా సాయి వెంకట ధీరజ్ 979, ఎస్‌కె ఇర్ఫాన్ 974, ఎస్.లక్ష్మణ 973, మోక్షిత 972, సీఈసి విభాగంలో ఎస్‌కె కరీముల్లా 936, మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు.టాప్ మార్కులు సాధించి తమ విజయపరంపరకు కారణమైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టాపర్లను శ్రీమేధ డైరెక్టర్ అన్నా నందకిషోర్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీలక్ష్మి అభినందించి మెమోంటోలను అందజేశారు.

# అభివృద్ధి పథంలో రవాణా రంగం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

అభివృద్ధి పథంలో రవాణారంగం రోజు రోజుకి దూసుకుపోతుందని ఈ నేపథ్యంలోనే మహీంద్రా మహీంద్రా (ఎం అండ్ ఎం), తన పూర్తిగా సరికొత్త బొలెరో ఎంఎఎక్స్ ఎక్స్ శ్రేణిని విడుదల చేసిందని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు.ఎంఎఎక్స్ ఎక్స్ శ్రేణి శక్తివంతమైన ఫీచర్లు,పనితీరును అందించేలా సాటిలేని విలువ ఆధారిత ప్రయోజనాల్ని కలిగిసు ్తుందని వెల్లడించారు.పూర్తిగా సరికొత్త పేలోడ్ సామర్థ్యం,ఇంధన సామర్థ్యం,భద్రత మొత్తం డ్రైవింగ్ అనుభవాలకు సంబంధించి కొత్త మైలురాళ్ళను సృష్టిస్తుందని పేర్కొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి
గుంటూరు జిల్లా పొన్నూరు(మ) మునిపల్లె గ్రామ కాపురస్తుడు, పోతర్లంక శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావు గారికి చెందిన 3 సెంట్ల స్థలంలో ఇంటికి సంబంధించిన విక్రయ దస్తావేజు నెం. 1228/2019 మరియు లింకు దస్తావేజు నెం.6/2003 ను జిరాక్స్ నిమిత్తం తీసుకొని 20-01-2023న బిలెండ్ సెంటర్ లో పోయినవి దొరికిన వారు సం: 8985618013.

# రక్తదానం పై విద్యార్థులకు అవగాహన

**బాపట్ల.ఏప్రియల్27,ప్రభాతవార్త :** విద్యార్థినీ,విద్యార్థులు రక్తదానం చేయడం పై అవగాహన కల్గి ఉండాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్ రాష్ట్ర శాఖ కోఆర్డినేటర్ బివిఎస్‌కుమార్ తెలిపారు.స్థానిక బాపట్ల భీఫార్మసీ కళాశాలలో ఇ ండియన్ రెడ్‌క్రాస్ సైసైటీ అధ్వర్యంలో గురువారం రక్తదానం పై విద్యార్థులకుఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా




బ్లడ్‌బ్యాంకు రా ష్ట్ర శాఖ కోఆర్డినేటర్ ,ప్రాజెక్ట్ అధికారి బివిఎస్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణధానంతో సమానమన్నారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలన్నారు. అత్యవరస పరిస్థితుల్లో ఎవరైనా బ్లడ్ ఇవ్వడానికి బ్లడ్‌గ్రూపుల వారిగా వాట్సఫ్ గ్రూపులు ఏర్పాటు చేశామన్నారు. అ గ్రూపులో చేరమని విద్యార్థినీ,విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఎస్ కె.శాయిబాబు,రెడ్‌క్రాస్ జిల్లా శాఖ చైర్మన్ నారాయణభట్లు,కళాశాల ప్రిన్సిపల్ మూర్తి,ఎన్సిసి కోఆర్డినేటర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాపట్ల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**బాపట్లరూరల్,ఏప్రియల్27,ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో బాపట ్ల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనపర్చి అత్యధిక మార్కులు సాధించటం అభినందనీయమని బాపట ్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాలలో



గురువారం ప్రతిభను సాధించిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో వెలువడిన ఇంటర్ ఫలితాల్లో బాపట్ల జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థి బిళ్ళా అకాష్ఇమ్మానియేల్ రాజు 985 మార్కులు సాదించాడన్నారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థి షేక్ అబ్దుల్‌రహీం 985 మార్కులు సాధించారన్నారు. బైపిసిలో జి.నాలక్ష్మి 982,షేక్ అఫ్రీన్ సుల్తానా 978,ఐ పూజిత 972 మార్కులు సాధించారన్నారు. ఎంపిసిలో సుల్తానా బేగం 973 మార్కులు సాధించిందన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు సొసైటీ సభ ్యులు ,అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మాన ం నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు దోప్పలపూడి రామమోహన్‌రావు,హారిపద్మప్రసాద్,గెల్లి దీలీప్,తాళ్లూరి రామకృష్ణ,ప్రిన్సిపల్,అధ్యాపక అద్యాపకేతర సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**కర్లపాలెం,ఏప్రియల్27,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిటీసి అసీఫ్‌వలి తెలిపారు.మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికి వెళ్లి కరప త్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలోని అరు ్హలైన ప్రతి ఒక్కరికి



నవరత్నాల్లో బాగంగా సంక్షేమ పదకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.అనంతరం ఇంటింటివెళ్లి వారి అనుమతితో ప్రభుత్వం ద్వారా సంక్షేమ పదకాల స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,.సచివాల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి,ఉప సర్పంచ్ పఠాన్,సంషేర్,తదితరులు పాల్గొన్నారు.

# మండల అబివృద్ధికి కలిసి పనిచేద్దాం

**కర్లపాలెం,.ఏప్రియల్27,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని శాఖ సమన్వయంతో పనిచేసుకుని మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపిడివో దాసరి రాంబాబు తెలిపారు.స్థానిక మండల కార్యాలయంలో నూతనంగా ఎంపిడివో గా బాధ్యతలు చెపట్టిన దాసరి రాంబాబును



సిబ్బ ంది గురువారం పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం మండల అభివృద్ధే ప్రధాన ద్యేయంగా అందరూ కలిసి ముందుకు వెలదామన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ఎలిషాబాబు,డిఎల్‌డివో పులిశరత్‌బాబు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు,ఎపిఎం శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బల్లికురవ మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలి

**బాపట్ల.ఏప్రియల్27,ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా బల్లికురవ మండల విద్యాశాఖాధికారి బండ్ల వీర రాఘవయ్యను విదులనుంచి తొలగించాలని మాజి ఉపాధ్యాయ ఎంఎల్సీ కె.ఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు.మండల విద్యాశాఖాధకారి ఉపాధ్యాయులను మానసికంగా వేదిస్తున్నాడని



ఆతని పై చర్యలు తీసుకో వాలని గుంటూరు విద్యాశాఖ రీజనల్ జాయింట్‌డైరెక్టర్ ఆరెజెడి సుబ్బారావుకు గురువారం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ బల్లి కురవ మండల విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులనుమానసికంగా వేదింపులకు గురి చేయడమే కాకుండా అవినీతితో అనేక ఆర్ధిక అవకతవకలకు పాల ్పడ్డాడన్నారు. వీటిపై విచార ణ జరిపి మండల విద్యాశాఖాధికారిని సస్పెండ్ చేయాటని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆర్‌జెడి సుబ్బారావుకు మెమోరండం ఇచ్చిన వారిలో బాపట్ల యూటిఎఫ్ అధ్యక్షులు వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిఏ శ్రీనివాసరావు,,కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలకు సమూలంగా అరికట్టాలి

**బాపట్లరూరల్.ఏప్రియల్27,ప్రభాతవార్త :** జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,విక్రయాలను పూర్తి స్థాయిలో అరికట్టడానికి పటిష్టమైన చర ్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారును అదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం గంజాయివిక్రయాలు,రవాణా నియంత్రణపై వర్చువల్ విధానంలో అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ కోర్టులలో నిందితులకు జైలు శిక్షపడే



విధంగా చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. కోర్టులో ట్రయిల్‌కు వచ్చిన కేసులను స్టేషన్ ఎస్‌హెచ్‌వో సర్కిల్ ఇన్స్‌పెక్టర్,సబ్‌డివిజన్ పోలీసు అదికారులు ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేసుకుంటూ ఉండాలన్నారు. కోర్టు వాయిదాలకు సాక్షులు సక్రమంగా హాజరు అవుతున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకో వాలన్నారు. సా క్షులు నిర్బయంగా వాస్తవాన్నిన్యాయమూర్తి ఏదుట బహిరంగా చెప్పె విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. స్టేషన్‌లో కేసులు కట్టి ముద్దాయిలను అరెస్టు చేసిన మాత్రాన బాధితులకు న్యాయం జరగదన్నారు. ఎప ్పడైతే ముద్దాయికి శిక్ష పడుతుందో అప్పుడే బాదితుడికి సరైన న్యాయం జరుగుతుందన్నారు. గంజాయి అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి విక్రయించే వారు ఎక్కువగా శ్రామికులను,యువతను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తూ ఉంటారన్నారు.గతంలో గంజాయి విక్రయించిన ప్రాంతాలపై ,వ్యక్తుల పై నిఘా ఉంచాలన్నారు. గంజాయికి సంబందిత కేసులలో ఏవరైనా ముద్దాయి పట్టుబడితే అతడిని పూర్తి స్థాయిలో విచారించి అరెస్టు చేసి కఠిన శిక్ష పడే విధంగా కేసులు నమోదు చేయాలన్నారు.సర్కిల్ వారిగా ఏర్పాటు చేసిన క్రైమ్ పార్టీలు జైలు నుంచి విడుదలైన పాత నేరస్తుల పై నిఘా ఉంచాలన్నారు. ఏదైనా దొంగతనం జరిగిన వెంటనే సాంకేతి పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ముద్దాయిని పట్టుకోవాలన్నారు. వారి వద్ద నుంచి పూర్తి మొత్తంలో దొంగలించిన సోమ్మును రికవరి చేయాలన్నారు. మహిళలు,బాలికలు,చిన్నారులు అదృశ్యమైనట్లు పిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.మిసి ్సంగ్ కేసులలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. పిర్యాదులు అందిన వెంటనే ఒక టీమ్‌ను ఏరా ్పటు చేసుకుని దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. బీట్‌లను సమర్ధవంతంగా నిర్వహించ కల్గినప్పుడే నేరాలను కట్టడి చేయవచ్చునన్నారు. ప్రతి స్టేషన్ పరిదిలో రాత్రి పగలు గస్తీలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కళాశాలలు వదిలే సమయానికి అప్రదేశానికి చేరుకుని బాలికల పట్ల అసబ్యకంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విచారణ దశలో ఉన్న కేసులను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వేగవంతంగా దర్యాప్తు చేసి కేసును చేదించి సంబందిత కేసులో చార్జ్‌షీటు ధాఖలు చేయాలన్నారు. మద ్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు .భహిరంగ ప్రదేశాల్లో మద ్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిసిఆర్‌బి డిఎస్పీ లక్ష్మయ్య,బాపట డిఎస్పీ కె.శ్రీనివాసరావు,చీరాల డిఎస్పీ శ్రీకాంత్,రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.




# పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**-పశువైద్య సేవలను క్షేత్రస్థాయిలో అందించడానికి ప్రభుత్వం కృషి**

**బావట్ల.ఏప్రియల్27,ప్రభాతవార్త :** పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటుఅ ందించే బాధ్యత పశువైద్యాధికారులపై ఉందని జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు.ప్రపంచ పశువైద్య ధినోత్సవం సందర్భంగా జిల్లా పశువైద్యశాఖ కార్యాలయంలో గురువారం పశువైద్యధి నోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధి గా పాల్గొన్న జెసి శ్రీధర్ మాటా ్లడుతూ వ్యవసాయ రంగంలో భాగమైన పశుసంపద వృద్ధికి పశువైద ్య అధికారులు అందిస్తున్న సేవలు అంభినందనీయ మన్నారు. పశువైద్య సేవలను క్షేత్రస్థాయిలో అందించడా నికి రా ష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంద న్నారు.వైద్య వృత్తిలో భాధ్యతగా వ్యవహరిస్తూ మంచి పేరు పొందాలన్నారు. నియోజకవర్గానికి రెండు చొప్పున వైఎస్ఆర్ సంచార పశువైద్య వాహానాలను ఏర్పాటు చేసి పశు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచి ్చందన్నారు. సంచార శాలలతో పశుపోషకుల ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలు అందించటం అభినందనీయమ న్నారు. బాపట్ల




జిల్లాలో పశువైద్య సేవలు అందించటంలో నూరుశాతం లక్ష్యాన్ని రెండువందల శాతానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలో 21930 ఆవులు ఉండగా 381764 గెదెలు,427523గొర్రెలు,49990 మేకలు,776022 కోళ్లు ఉన్నాయన్నారు. విస్తారమైన పశుసంపదకు వైద్య సేవలు అందిస్తూ పశువైద్యాధికారులు నిత ్యం శ్రమిస్తున్నారన్నారు. వ్యవసాయ అధారిత పశుసంపదతతో రైతులు స్థిరమైన అధాయాన్ని పొందుతున్నారన్నారు. రైతుల కుంటుంబాలకు అధారమైన పశువులకు అంటువ్యాదులు ప్రభలకుండా మంచి వైద్యం అందించాలన్నారు. పశుపోషణకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలు పశుపోషకులకు అందే విధంగా అధికారులుమరిం స్పూర్తితో పనిచేయాలన్నారు. సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వవైద్య సేవలు అందుతున్నాయన్నారు. పశుసంపద అభివృద్ధికి నూతన శాస్త్ర సాంకేతిక విధానాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు ఎం.హానుమంతరావు తెలిపారు. పశుదాన భద్రతా కార్యక్రమాన్ని ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్వహిస్తుందన్నారు. 2023-24 ఆర్ధిక సంవత ్సరంలో పశువైద్య వృత్తిలో వైవిద్యం,సమానత్వం,సమగ్రత లక్ష్యంతో పనిచేస్తామన్నారు. పశు సంపద వృద్ధికోసం పరిశోధనా ల్యాబ్‌లను విస్తృతం చేయడం జరిగిందన్నారు. పశువైద్య సేవలను క్షేత్రస్థాయిలో తీసుకువెల్లడమే లక్ష్యంగా వైద్య అధికారులు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాకం జిల్లా డిడి రమేష్‌బాబు,తెనాలి డిడి కేధారేశ్వరరావు,ఈవోడిఎల్‌పివో కాలేషా,పశువైద్యశాఖ ఏడిలు,అసిస్టెంట్ సివిల్ సర్జన్‌లు అధికారులు,సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాపట్ల జిల్లా విద్యార్థుల ప్రతిభ

**-మొదటి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రథమం-ద్వితీయ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం**

**బాపట్ల.ఏప్రియల్27,ప్రభాతవార్త :** ఇంటర్ పరిక్షా ఫలితాల్లో బాపట్ల జిల్లా కేంద్రంమైన బాపట్ల విద్యార్థులు రాష్టంలో నే ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషా తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన కార్యాలయంలో గురువారం



ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి రాంక్యులు సాధించిన విద్యార్దీలను జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి ప్రతే ్యక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రధమ సంవత్సరం ఫలితాల్లో జి భవ్య రా ష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానం సాధించిందన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఆర్ దేదీప్యసాయి రా ష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చారని ఆయన ప్రశంచించారు.రాష్ట్ర స్థాయిలో బాపట్లకు ఇంటర్ పలితాల్లో ప్రత్యేక స్థానాలు లబించటం సంతోషదాయకమన్నారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్దీని జి.భవ్య 470 మార్కులకు గానూ.467 మార్కులు సాధించిందన్నారు.అదే విధంగా శ్రీ సాయి జూనియర్ కళాశాల ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థీ ఆర్,దేదీప్యసాయిశ్రీ 1000 మార్కులకు 989 మార్కులు సాధించటం జరిగిందన్నారు.అదే విధంగా బైపిసి లో కె గోపినాథ్ 440 మార్కులకు 435 మార్కులు స్థాదించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 54 శాతం ఉతీ ్ర్ణత సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో 65 శాతం సాధించారన్నారు.బాపట్ల ప్రభుత్వ డప్అండ్ డమ్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు 25 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అదే విధంగా ద్వీతీయ సంవత్సరంలో 25 మందికి 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మీడియట్ బోర్డు ఆర్ఐ అంజనేయులు,కళాశాల అద్యాపకులు,విద్యార్దీనీ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# భగీరధ మహార్షి సమాజానికి అదర్శం


**బావట్ల.ఏప్రియల్27,ప్రభాతవార్త :** లక్ష్యసాధనకు భగీరధ మహర్షి చేసిన ప్రయత్నం సమాజానికి అదర్శమని జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. భగీరధ మహర్షి జయంతి సందర్భంగా బిసి సంక్షేమశాఖ అధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయాలకోసం ప్రయత్నించే ప్రతి ఒక్కరూ భగీరధ మహర్షిని స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఉన్నతస్థాయి కి చేరుకోవాలంటే భగీరదుని మాదిరిగా కష్టపడినప్పుడే సాధ్యమవుతుందన్నారు. భగీరధ మహర్షి ప్రజల కొసం అకుంటిత దీక్ష చేపట్టారన్నారు. గంగానదీ జలాలు భూమిపైకి వచ్చే వరకు అయన చేసిన తపస్సు యువతకు అదర్శమన్నారు. నదీ ప్రవాహం సముద్రంలోకి వచ్చే వరకు పట్టుదలతో అయన ఎంతో శ్రమించారన్నారు. భగీరధ మహర్షి పట్టుదలతోచేసిన తపస్సు నేటి సమాజానికి సూ ్ఫర్తి నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,దేవాంగ కార్పొరేషన్ సభ్యులు బి.సురేంద్రబాబు,జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారిని కల్పన,కలెక్టరేట్ ఎఓ సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన భావదేవుని బ్రహ్మోత్సవాలు...

**పొన్నూరురూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** టెంపుల్‌సిటీగా ప్రసిద్దిగాంచిన శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రి ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ముందుగా విశ్వక్సే నారాధన, పుణ్యాహవాచనం, రక్షాధారణ, మహీపూజ, నవకుంభ ఆరాధన, అంకురార్పణాదేవతల ఆహ్వానము కార్యక్రమాలు జరిగాయి. ఆ తరువాత విశేష హోమం జరిపి వస్త్రముపై లిఖించిన "గరుత్మంతు"ని పటమును ముఖ మండపంలో ఉంచి భేరీపూజ, భేరీ తాడనము జరిపారు. అనంతరం గ్రామ బలిహరణవేసి ధ్వజస్థంభమునకు గరుత్మంతుని పటమును కట్టి గరుడాష్టకములు పఠించారు. సకల దేవతలను ఆహ్వానించారు. తొమ్మిదిరోజులు(నవాహ్నికము) గరుడ పటమును ధ్వజస్థంభముపై ఎగురవేశారు. ఈ కార్యక్రమమునకు ముందుగా గరుడ పొంగళిని



గరుత్మంతునికి నివేధించారు. ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి ఎస్.ఎస్.కె.ఆర్.భట్టాచార్యులు(రాంబాబు) మాట్లాడుతూ సంతానం లేని స్త్రీలు గరుడునికి నివేదన చేసిన పొంగలి ప్రసాదమును భుజించినట్లయితే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసమని విన్నవించారు. ఈ తొమ్మిది రోజులు ముక్కోటి దేవతలు స్వామివారి బ్రహ్మోత్సవములను తిలకించి ఆనందిస్తారని భగవత్‌శాస్త్ర ప్రమాణమన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు పరాశరం రఘునాథబాబు, గోవర్ధనం రామకృష్ణ, పరాశరం కిషోర్ పూజలు నిర్వహించారు. దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ యార్లగడ్డ రాధాకృష్ణ, దేవాలయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పిఓఎల్‌ఆర్ వేగవంతం చేయాలి

**- తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు సమన్వయంతో పనిచేసి ఫీల్డ్ లెవల్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డు ్స(ఎఫ్‌పిఓఎల్ఆర్)ను వేగవంతం చేయాలని తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ ఆదేశించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన గ్రామ సర్వేయర్లు, విఆర్వోల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఇప్పటికే మండలంలో బ్రాహ్మణకోడూరు, జూపూడి, మన్నవ, దొప్పలపూడి, దండమూడి,



మామిళ్ళపల్లి,కొండముడి, ఆరెమండ, గోళ్ళమూడిపాడు, చింతలపూడి గ్రామాల్లో రీసర్వేకి సంబంధించి డ్రోన్ తిరగడం పూర్తయిందన్నారు. మళ్ళీ రెండో విడతగా గురువారం నుంచి నండూరు నుంచి ప్రారంభమై వల్లభరావుపాలెం, ఉప్పరపాలెం గ్రామాల్లో రీసర్వే డ్రోన్ తిరుగుతుందన్నారు. ఎఫ్‌పిఓఎల్‌ఆర్‌ను వేగవంతం చేసి రీసర్వే సజావుగా జరిగేవిధంగా విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. మండలంలో వల్లభరావుపాలెం, ఆరెమండ, మాచవరం, ములుకుదురు, కొండముది, వడ్డిముక్కల, జడవల్లి గ్రామాలు వెనుకబడి ఉన్నట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో ఎఫ్‌పిఓఎల్‌ఆర్‌ను వేగవంతం చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. సమావేశంలో తహాశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, విఆర్వోలు పాల్గొన్నారు.

# జీవితంలో ఎదగాలంటే స్పష్టత ఉండాలి

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** ఎవరైనా జీవితంలో ఎదగాలంటే స్పష్టత ఉండాలని, అందుకు నిదర్శనం జస్టిస్ ఎం.గంగారావు అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. విజయవాడ మిత్రా సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏపి హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ ఎం.గంగారావు ఆత్మీయ సత్కార సభలో మందపాటి మాట్లాడారు. జస్టిస్ గంగారావు



అంకితభావంతో పనిచేయడం వల్లే ఎంతో మంది మన్ననలు అందుకొన్నారన్నారు. ప్రతి ఒక్కరూ గంగారావులోని మంచిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎస్సీ సామాజిక వర్గాల సంక్షేమం, పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలను తెచ్చి అమలు చేస్తున్నారన్నారు. తద్వారా సత్ఫలితాలు అందుతున్నాయన్నారు. గతంలో వున్న రాజకీయ నాయకులు అవసరాల కోసం, ఓట్ల కోసమే పనిచేశారన్నారు. కానీ జగన్మోహనరెడ్డి మాత్రం రాజకీయ కోణంలో కాకుండా సామాజిక కోణంలో ప్రజల అభ్యున్నతికి పనిచేస్తున్నారన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్డ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జోత్స్నదేవి బోడపాటికి తమ యూనివర్సిటీ సీఎస్ఈ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాయింట్ అప్టిమైజేషన్ ఆఫ్ లేబుల్ గైడెడ్ ఆటో ఎన్‌కోడర్ విత్ అటెన్షన్ బేస్డ్ క్లాసిఫైర్ ఫర్ మెడికల్ ఇమేజ్ అనాలసిస్ అనే అంశంపై ఆమె పరిశోధన



చేశారని తెలియజేశారు. పీహెచ్‌డీ పట్టా పొందిన జోత్స్నదేవి బోడపాటిని వర్సిటీ వీసి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# రైతు ప్రయోజనాలే మార్కెట్ యార్డు ధ్యేయం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** రైతు ప్రయోజనాలే ధ్యేయంగా వ్యవసాయ మార్కెట్ యార్డు సేవలు ఉండాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. నిడుబ్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో నూతన పాలక మండలి మొదటి సమావేశం ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే



కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రైతులకు మేలు చేసే పనులను, రైతులకు అవసరమైన మౌళిక వసతులను కల్పించే విధంగా పాలకమండలి పనిచేయాలన్నారు. సమావేశంలో రైతులు పండించి ధాన్యాన్ని ఆరబెట్టుకొనేందుకు డ్రయ్యర్ కొనుగోలు చేయాలని తీర్మానించారు. అదే విధంగా అసంపూర్తిగా ఉన్నటువంటి షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నిరుపయోగంగా ఉన్న వేబ్రిడ్జికి మరమ్మత్తులు చేయించి లీజుకిచ్చే విధంగా తీర్మానించారు. సమావేశంలో యార్డు కార్యదర్శి పిల్లి రామారావు, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షురాలు గూడవల్లి పద్మావతి, సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విజయభేరి

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.మోహనరావు మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం



విద్యార్థులు కెవిఎల్ విష్ణువర్ధన్-988, జి.విష్ణువర్ధన్‌బాబు-987, కె.వెంకట శివప్రణయ్-986, ఆర్.శివకుమార్-985, ఎం.వరున్-985, పి.బాలాజి-985, జె.అజయ్‌కుమార్-985, కెఎన్‌ఎమ్‌హెచ్ శశాంక్-983, ఎం.పవన్‌సాయి-982, ఎ.తరుణ్‌మాధవ్-981, కెహెచ్ వర్ధన్‌చౌదరి-981, డి.నీరజ్‌బాబు-980, టి.వెంకటరమణ-980 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో టి.సంజయ్ తేజ-463, ఎ.రోహన్-463, టీసీ చంద్రశేఖర్-463, ఐ.హనీత్-462, కె.నాగసాయి-462, ఎస్.అరవింద్‌కుమార్-462, జీడివిజీ పుల్లారెడ్డి-462, ఎం వివేక్ పూజిత్‌కుమార్-462, బి.హేమంత్,సీహెచ్ వెంకట ఉదయ్ ఆదిత్య, బి.యోగ విజయకుమార్, జీ.శశిధర్, పి.కౌశిక్‌సాయికుమార్, వై.లక్ష్మీపతి-462మార్కులు సాధించారని చెప్పారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో 450కి పైగా మార్కులు 148మంది సాధించినట్లు తెలిపారు. రెండో సంవత్సరం విద్యార్థుల్లో 950కిపైగా మార్కులు 133మంది సాధించారని తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో వడ్లమూడి, గుంటూరు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ జె.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉన్న ఔట్‌పోస్టును తొలగించాలి

**పొన్నూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయున్ని తెలుగువారంతా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గుడివాడ వేణుగోపాల్ అన్నారు. గురువారం పొన్నూరుకు వచ్చిన ఆయన పలువురిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ట్రస్ట్ చెన్నై ప్రధాన కేంద్రంగా పనిచేస్తుందని వేణుగోపాల్ చెప్పారు. పట్టణంలోని రేపల్లె బస్టాండ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆనుకొని పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటు చేయడం ద్వారా పొట్టి శ్రీరాములను స్మరించుకొనేందుకు ఇబ్బందిగా ఉందని పులువురు ప్రముఖులు వేణుగోపాల్‌కు సూచించారు. అందుకు స్పందించిన వేణుగోపాల్ తక్షణమే ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను సంప్రదించి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే కూడా అంతే వేగంగా స్పందించి అర్బన్ సిఐ మాతంగి బాబికి విషయాన్ని వివరించారు. ఔట్ పోస్టు వల్ల విగ్రహానికి ఎలాంటి ఇబ్బందులు కలిగించుకోకుండా నిర్వహించుకోవాలని సూచించినట్లు చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే కిలారికి వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చే విధంగా నేటి సమాజంలోని యువకులు, విద్యావంతులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, చక్కా శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు తదితరులున్నారు.

## జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



**చిలకలూరిపేట,ఏప్రిల్27,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్‌విఎస్‌సివియస్ హైస్కూల్ గ్రౌండ్‌నందు సుబ్బయ్యతోట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శాసనమండలి సభ్యులు,కృష్ణ,ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మ ర్రి రాజశేఖర్ గురువారం ప్రారంభించారు. అనంతరం ప్లేయర్స్‌ను పలకరించి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు జల్లెడ గణేష్, సుధాకర్, వెంకటేష్, మేకపోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 'గట్టినేని'కి ఎమ్మెల్సీ 'మర్రి' నివాళి



**నాదెండ్ల,ఏప్రిల్27,ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామానికి చెందిన వంశీ డ్రైఫ్రూట్స్ అధినేత గట్టినేని నాగేశ్వరరావు పెదకర్మ కార్యక్రమం గురువారం గ్రామంలోని వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో శాసనమండలి సభ్యుడు, కృష్ణ,ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో మర్రి రాజశేఖర్‌తో పాటు పార్టీ నాయకులు గుమ్మడి గోపాల్, మన్నవ మాణిక్యారావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలపై సిడిపిఓ విచారణ



**నాదెండ్ల,ఏప్రిల్27, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో సిడిపిఓ శాంతకుమారి అంగన్‌వాడీ కార్యకర్తలను గురువారం విచారించారు. ఇటీవల జరిగిన మండల పరిషత్ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరుపై గ్రామ సర్పంచ్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు చేసిన ఆరోపణల మేరకు సిడిపిఓ శాంతకుమారి ఈ విచారణ చేపట్టారు.

## జనసేన ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మంచినీటి చలివేంద్రం



**చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్27,ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని గడియారస్థంభం సెంటర్ వద్ద డొక్కా సీతమ్మ మంచినీటి చలివేంద్రాన్ని జనసేన జిల్లా కార ్యదర్శి తోట రాజారమేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి కార్యదర్శి షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాషా, షేక్ మునీర్‌హసన్, స్టీల్ అంజి, సాంబ, శివశంకర్, సాయి వెంకటేష్, సూర్య, వెంకటస్వామి,జానీభాష, శ్రీనివాసరావు,జగన్, పెద్దింటి చంద్రశేఖర్, 26వ వార్డు జనసేన పార్టీ నాయకులు మోహన్,అయ్యప్పస్వామి,సాయి పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులకు అభినందన



**చిలకలూరిపేట,ఏప్రిల్27,ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో పట్టణంలోని చిన్న కాలేజీలలో చదువుతున్న విధ్యార్ధిని, విధ్యార్ధులు అత్యధిక మార్కులతో పెద్ద విజయాలు సాధించారు. విజ్ఞాన్ భారత్ అకాడమి వారి జిఆర్ జూనియర్ కళాశాల పాత కాకతీయ విద్యార్ధులు విజయ ప్రభంజనం సృష్టించారు. ద్వితియ సంవత్సర ఫలితాలలో 1000 మార్కులకుగాను గోరంట్ల యామిని 996,పాటిల్ రూపాలి 973, తాడిబోయిన లహరి 959, సాధించారు అదేవిధంగా ప్రథమ సంవత్సర ఫలితాలలో 470 మార్కులకుగాను దేవరకొండ లక్ష్మణ్ కార్తిక్ 459, జాలాది శ్రీపూజిత 455, ప్రజాపతి రాజేశ్వరి 454, మార్కులు సాదించారు. ఈ సందర్భంగా గురువార ఉదయం కళాశాల యాజమాన్యం విజయం సాధించిన విద్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ టివి కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ నిమ్మల శ్రీనివాసరావు, కూరపాటి శ్రీధర్ తదితరులు పాల్గొని విద్యార్ధులను అభినందించారు.

## బీసీలగురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు

**: మంత్రి విడదల రజని**



**యడ్లపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** అధికార దాహం కోసమే అర్భాట ప్రచారాలు చేయటమేగాని, గతంలో అధికారంలో ఉన్న నాడు కనీసం బీసీలను పట్టించుకున్న దాఖలాలు లేవని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి విడదల రజని అన్నారు. మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా అమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమె తెలుపుతూ ప్రజల మద్యకు వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయటానికి చేస్తున్నారని, బీసీల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు ఉందాఅని ప్రశ్నిస్తున్నానని, నేడు జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బీసీలకు ఎంతగానో మేలు చేసిందని, నాడు ఎన్నికల ముందే బీసీ డిక్లరేషన్ అనిచెప్పారని, దానిని నేడు నెరవేరుస్తున్నారని, బీసీలలో 139 ఉపకులాలను గుర్తించి 56కార్పోరేషన్‌లు ఇచ్చిన ఘనత జగనన్నకు దక్కుతుందని, అలాగే బీసీలకు సంబంధించి ఒక మైనారిటీని కలుపుకుంటే 11మందికి మంత్రి పదవులు ఇచ్చారని, అంతేకాకుండా అన్ని పదవులలో యాభైశాతం పదవులను కేటాయించారని, ఒక వార్డు మెంబర్ స్థాయి నుండి జెడ్పీ చైర్మన్ వరకు బీసీలకు అవకాశం ఇచ్చారని, నాలుగు రాజ్య సభస్థానాలను ఇచ్చారని, 1.42వేల కోట్లు బీసీలకు అందజేసారని, బీసీలకు సంబంధించి అకాంక్షకు కులగణ జరగాలని నడుబిగించారని, బీసీలకు భరోసా ఇచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైఎస్‌అర్ పార్టీఅని గర్వంగా చెప్పగలనని అన్నారు. బీసీ చాంపియన్ జగనన్న అన్నారు. బీసీలకు కొన్ని కులాలకు సంబంధించి సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఏమొహం పెట్టుకొని మాట్లాడుతున్నారని, బీసీల గురించి ఏదైనా చేస్తే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని, మైనార్టీల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని, మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌లు ఇచ్చిన ఘనత దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిఅని, మైనార్టీలకు డిప్యూటి సిఎమ్ చేసిన ఘనత జగనన్నదని, మైనార్టీలను ఏరోజు పట్టించుకోకుండా మోసంచేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడని, , మరో వైపు ఎస్సీల గురించి మాట్లాడుతున్నారని, నాడు ఎస్సీలలో ఎవరన్నా పుట్టాలని అనుకుంటారా అని అన్నది ఎవరని, దీనిని ఎవరూ మర్చిపోలేదని, ఏవిధంగా అవమానించారో అందరికి గుర్తుందని, ఇప్పుడు ఉన్నది జగనన్న ప్రభుత్వమని, రాబోయేది కూడా జగనన్న ప్రభుత్వమని గర్వంగా చెబుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బొల్లుమొరవెంకటేశ్వరస్వామి వారి తిరుణాలకు భారీగా తరలి వచ్చిన భక్తులు

**యడ్లపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని కొండవీడు కొండలపై వేంచేసియున్న పురాతన శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి వారి తిరుణాల ఏర్పాట్లు గురువారం నిర్వహించారు. పలు గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని అలయ ప్రధాన అర్చకులు తెలుపుతున్నారు. గ్రామంలో తిరుణాల సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసారు. కొండవీడు కొండల శిఖరపైన సుమారు నేల నుండి నాలుగు వేల మీటర్ల ఎత్తులో ఈ దేవాలయం నిర్మించారు. నాడు రెడ్డి రాజులు నిర్మాణం గావించిన వాటిలో ఒక్క ఈ దేవాలయం నేటికి నిత్యపూజలు అందు కుంటున్న స్వామి శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి. భక్తులు కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా అయన ప్రసిద్దిచెందారు. అన్ని మీటర్లు ఎత్తునుసైతం భక్తులు ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా సునాయాసంగా వెళ్ళి స్వామివారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్ని సదుపాయాలను కల్పించటం జరగిందని, గ్రామస్తులు తెలుపుతున్నారు. శు క్రవారం గ్రామంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం ఉంటుందన్నారు.తిరుణాల సందర్భంగా గ్రామంలో విద్యుత్ ప్రభలను ఏర్పాటుచేయటం జరిగింది.


# పల్నాడు జిల్లా వార్త




పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కార్మికులకు హైజిన్ కిట్స్ పంపిణీ



**నరసరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటి ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో గురువారం పారిశుధ్య కార్మికులకు హైజిన్ కిట్స్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు పనిచేయటం వలన పట్టణం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. కరొనా కష్ట కాలంలో వారు తమ ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వహించారని తెలిపారు. అదే విధంగా రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా నాయకత్వం అనేక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రక్తదాన కార్యక్రమాలు, ఆగ్ని ప్రమాదబాధితులకు అండగా నిలవటం చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న బ్లడ్ బ్యాంకు ద్వారా ప్లేట్లెట్స్‌తో పాటు రక్తం అవసరమైన వారికి జిల్లా వ్యాప్తంగా ఇక్కడ నుండే అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. రెడ్‌క్రాస్‌కు తమవంతు చేయూతను అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ సేవలక సహకారం కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమీషనర్ డి శ్రీనివాసరావు, పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఎన్‌వి గుప్తా, జివిఎస్ రాము, బత్తుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పల్నాడు పర్యటన విజయవంతం

**: జిల్లా ఉపాధ్యక్షులు శౌరయ్య**



**నకరికల్లు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పల్నాడు జిల్లా పర్యటన పూర్తిస్థాయిలో విజయవంతమయ్యిందని జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం ఆయన మాట్లాడారు. ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గల్లో రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహించిన చంద్రబాబుకు ప్రజలు గొప్పగా స్వాగతం పలికారని పేర్కొన్నారు. అదే విధంగా పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో పాల్గొనటం జరిగిందన్నారు. ఆయన పర్యటనలో అడుగుఅడుగున పూలతో ప్రజలు ఆహ్వానించి తమ అభిమానం చాటుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పాలన పై ప్రజలు తమ ఆగ్రహం వ్యక్తం చేసి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతున్నారని వివరించారు. రాబోయే ఎన్నికలలో ఖచ్చితంగా చంద్రబాబు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వం వస్తుందన్నారు. ఆయన పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య కృతఘ్నతలు తెలిపారు.

## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్సకు పుస్తకాలు అందజేత



**నరసరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్సకు గురువారం గోపిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలుపంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లిరమేష్, ప్రవల్లిక సత్యం, ఈఎం స్వామి, వద్దుల సుబ్బారెడ్డి, సదాశివరెడ్డి, పాఠశాల హెచ్‌ఎంలు పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ 4వ తరగతి నుండి 9వరకు చదువుతున్న 180మంది విద్యార్ధులకు పుస్తకాల పంపిణికి సహకారం అందించిన దాతలను అభినందించారు. వేసవి శిక్షణ కొరకు ఇంగ్లీష్, హిందీ, తెలుగు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలు అందించటం సంతోషంగా ఉందన్నారు. గతంలో తమ ట్రస్ట్ ద్వారా గదులు, బెంచీలు, ఆడిటోరియం, రేకుల షెడ్డు, బాత్రూంల నిర్మాణం చేయించమని తెలిపారు. చదువు ద్వారా మాత్రమే పేదరికాన్ని లేకుండా చేయగలమని తెలిపారు. ప్రభుత్వం చదువు కొరకు వేల కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తుందన్నారు. దాతల సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహం సద్వినియోగం చేసుకొని విద్యార్ధులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

## పల్నాడు ప్రజలకు ధన్యవాదాలు

**: టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు**



**నరసరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** పల్నాడు ప్రజలకు టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు గురువారం ధన్యవాదాలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో జరిగిన చంద్రబాబునాయుడు రోడ్ షో, బహిరంగసభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన జరుగుతుందని వైకాపా ప్రభుత్వ పాలనకు ప్రజలు వ్యతిరేకమని రుజువు అవుతుందన్నారు. రాష్ట్రానికి వైకాపా పాలన పోయి చంద్రబాబునాయుడు పాలన వస్తుందని స్పష్టంగా ఆయన పర్యటనలకు వచ్చిన ప్రజలను చూసి తెలిసి పోతుందని జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారంకోసమే గడప గడప కార్యక్రమం

**యడ్లపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం సమస్యల సత్వర పరిష్కారకోసమేనని, దీనిని సద్వినియోగ పర్చుకోవాలని వైద్య అరోగ్య శాఖ మంత్రి విడదల రజని అన్నారు. మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం గడప గడపకు



మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ గడచిన మూడు సంవత్సరాల కాలంలో చేపట్టిన వివిధ రకాల పథకాలు వాటి ఉపయోగాలు అవి అందుతున్నాయా లేదా అనే విషయాలను గ్రామస్థులతో మాట్లాడారు. తొలుత కాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చర్చి వద్దకు విచ్చేసిన మహిళలతో, చిన్నారులతో మాట్లాడారు. వైద్య సిబ్బంది కాలనీకు వస్తున్నారా వారు వైద్య సేవలు అందిస్తున్నారా చిన్నారులను పాఠశాలలో అందుతున్న పథకాలు ఎలా ఉన్నాయి, వాటిని సద్వినియోగ పర్చుకుంటున్నారా అనేవిషయాలను అడిగి తెల్సు కున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసీలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీఠ వేస్తుంది

**: చదలవాడ అరవిందబాబు**



**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బిసీలకు రాజకీయంగా పెద్ద పీఠ వేసేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లపుడు సిద్దంగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు పల్నాడు పర్యటనలో ప్రత్యేకంగా బిసీలతో సమావేశం నిర్వహించారని తెలిపారు. బిసీల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని పార్టీ నాయకులకు చంద్రబాబు సూచించారని తెలిపారు. బిసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. బిసీలు కష్టపడి పనిచేసి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకుని రావాలని చంద్రబాబును సియంగా గెలిపించుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలు మంచిగా ముందుకు వెళ్లాలంటే ఉన్నతంగా ఎదగాలి అంటే తెలుగుదేశంతో మాత్రమే సాధ్యం అవుతుందని ఈ సదర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

## సేఫ్‌ఫార్మా నుండి సుడాన్‌కు డ్రగ్స్ పంపిణీ

**-ముంబై కస్టమ్స్ అధికారుల అదుపులో సేఫ్ డైరెక్టర్**

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నరసరావుపేట సమీపంలో ఉన్న సేఫ్‌ఫార్మా కంపెనీ వ్యవహారం స్థానిక జిల్లాలో కలకలం కల్గించింది. అధికారికంగా పూర్తి వివరాలు బయటకు రాలేదు. అయితే స్థానిక మందుల తయారి సంస్థ నుండి సుడాన్ దేశంలోని ఉగ్రవాదులకు చెందిన సంస్థలకు ట్రామడల్ టాబ్లెట్‌ల రూపంలో ఈ డ్రగ్‌ను సరఫరా చేసిన్నట్లు చెపుతున్నారు. ఈ డ్రగ్‌ను మాదకద్రవ్యంగా ఇతర దేశాలతో పాటు మన దేశంలోను గుర్తించి నిషేదం విధించారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ఎగుమతి సంస్థకు చెందిన సిఈవో గుడిపాటి సుబ్రమణ్యంను ఈ ఏడాది మార్చి నెలలో ముంబై కస్టమ్స్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆయన నుండి వచ్చిన సమాచారం మేరకు నరసరావుపేట సేఫ్ సంస్థ మూడు కోట్ల టాబ్లెట్‌లు సుడాన్‌కు ఎగుమతి సంస్థ ద్వారా పంపిన్నట్లు చెపుతున్నారు. తాజాగా మరో 10లక్షల టాబ్లెట్‌లు కంటెనెర్ ద్వారా సుడాన్‌కు పంపే క్రమంలో కస్టమ్స్ అధికారులు తమకు అందిన సమాచారం మేరకు తనీఖీ చేసిన్నట్లు తెలుస్తుంది. తనిఖీలలో నిషేధిత డ్రగ్ ట్రామడల్ టాబ్లెట్ ( సైకో ట్రోఫిక్ సబ్సాన్స్ )రూపంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అదే విధంగా టాక్సెల్ ఎక్స్ 225 ట్యాబెట్ల పేరుతోనూ మందులు ఉన్నట్లు కనిపెట్టారు. దీనిపై విచారణ ప్రారంభించిన కస్టమ్స్ అధికారులు సేఫ్ ఫార్మా సంస్థ డైరెక్టర్ శనగాల శ్రీధర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన నుండి వివరాలను రాబాట్టే పనిలో వారు ఉన్నారు. కాగా కస్టమ్స్ అధికారుల మాత్రం ఎటువంటి ప్రకటన దీనిపై ఇప్పటి వరకు చేయలేదు కేవలం ఈ వ్యవహారం గోప్యంగా వారు ఉంచారని వివరాలు తెలిపేందుకు సుముఖంగా లేరని చెప్పుతున్నారు.

## ఏసిఏ సౌత్ జోన్ ఛైర్మన్‌గా పురుషోత్తమరావు ప్రమాణస్వీకారం



**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఏసిఏ సౌత్‌జోన్ ఛైర్మన్‌గా గురువారం పట్టణానికి చెందిన కెవి పురుషోత్తమరావు ప్రమాణ స్వీకారం చేసారు. ఆయనతో పాటు రెడ్డి ప్రసాద్‌లు కన్వీనర్లు బాధ్యతలు స్వీకరించారు. రాజారెడ్డి సేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్టేడియంలో రిపేర్లు ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మన్ పురుషోత్తమరావుతో పాటు జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు వై శివప్రసాద్, అబ్దుల్ రహమాన్, సీతాపతి, అనంతపురం జిల్లా సంఘం కార్యదర్శి మధు ఆచారి పాల్గొన్నారు.

## కేంద్రం ఓబిసి కమీషన్ నివేదికలు అలంకారప్రాయంగా మిగిలాయి

**: కేసన శంకరరావు**



**నరసరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బీసీల సంక్షేమానికి ఎంతో కృషి చేయాల్సిన బీసీ కమిషన్ కేవలం అలంకారంగా ఉండి పోయిందని ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. గురువారం పల్నాడు జిల్లా నూతన కమిటిలను ఆయన ప్రకటించారు. వివరాలను కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బాదుగున్నల శ్రీనివాసరావులు తెలిపారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా అక్కనపల్లి బాలయ్య, అధ్యక్షులుగా యామ మురళీ ఎన్నికయ్యారు. పెదకూరపాడుకు తిరుపతిరావు, వినుకొండకు నాగేమల్లేశ్వరరావు, గురజాలకు యడవల్లి కొండలు, చిలకలూరిపేటకు రమేష్ నియమితులయ్యారు. ఒబిసీలకు ఉద్యోగాలు, విద్యాలో 27శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీల సమస్యలను పరిష్కారించాలని రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు.

## ఇంటర్ ఫలితాలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్ధులు మంచి ప్రతిభ చూపారు.వివరాలను కళాశాలలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు వివరాలు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసిలో 986 మార్కులను షేక్ మునీర్ ఇర్ఫాన్‌తో పాటు అత్యధిక మార్కులు జెఎల్ అనంత శంకర్, ఎల్ నరేంద్రరెడ్డి, టి భాను శ్రీ, ఏ సాయి ప్రవీణ్‌లు సాధించారు. బైపిసీలో షేక్ షాహిద 980 మార్కులు, సిఈసిలో 872 మార్కులు పి విజయ కుమార్‌రెడ్డి సాధించారు. జూనియర్ ఇంటర్‌లో డి ప్రవల్లిక 461మార్కులు, టి భరత్ తేజ, వివి ధనుంజయ, ఎన్ మహాలక్ష్మి, జి మౌనిక, కె శివ నాగలక్ష్మి మంచి మార్కులు పొందారు. బైపిసిలో సిహెచ్ రాఘవ 390 మార్కులు, సిఈసిలో ఆర్ మాధవి 418 మార్కులు సాధించారు.ఓవరాల్ పాస్ పర్సంట్ 92శాతంగా రాయలశ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రామకోటేశ్వరరావు, కె రాజేంద్రప్రసాద్, పి కృష్ణారావు, అచ్యుతరావులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా రవికుమార్



**నరసరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా ముసుగు రవికుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నూతన కమిటిల నియమాకం ప్రకటించారు. అదే విధంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి నాగరాజును నియమించారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా శికినం అమర్‌నాథ్, నియోజకవర్గ అధ్యక్షునిగా కె రాజును నియమించారు. ప్రతి ఒక్కరు మాల మాహానాడు బలోపేతానికి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీ 'మర్రి'ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌ఐ చౌదరి



**చిలకలూరిపేట,ఏప్రిల్27,ప్రభాతవార్త:**

శాసనమండలి సభ్యుడు, కృష్ణ,ఎన్‌టిఆర్,గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌ను బాపట్ల జిల్లా కొరిసెపాడు ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న చౌదరి గురువారం మర్యాదపూర వ్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

## సగరులకు నామినెట్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

**మంగళగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మంగళగిరి భగీరథ సేవా ట్రస్టు కార్యాలయంలో సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరు భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు భగీరథ మహర్షికి పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సగరులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారని సగరులను బిసి డి నుంచి ఏకి మార్చి ప్రభుత్వం సగరులను ఆదుకోవాలన్నారు. సగరులు చట్టసభలకు పోటీచేసే ఆర్థిక సోమ్థమతు లేదని, అధికార పార్టీలు సగరులకు నామినెటెట్ పోస్టుల్లో ప్రాధాన్యత



ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరి నగరంలో సగరులను గుర్తించి సగరుల కమ్యూనిటీ హాలుకు స్థలము కేటాయించి, సుమారు 70లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి హాల్ నిర్మాణం చేయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సగర ప్రముఖులు కర్నాటీ శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, జుౠటు ఏడుకొండలు, కగ్గాశ్రీను, కలవకొల్లు గోపి బాబు, నక్కా మహేష్, గండికోట వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విజే విద్యార్థుల విజయభేరి

**మంగళగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంగళగిరి పట్టణంలోని విజే జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. రాష్ట్ర ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యామండలి బుధవారం ప్రకటించిన ఫలితాల్లో ఎంపిసీ విభాగం నందు తాటి ప్రవల్లిక 986/1000 మార్కులు సాధించి మంగళగిరి మండలంలో ప్రథమస్థానంలో నిలిచిందని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ తెలిపారు. సీనియర్ ఎంపిసీ విద్యార్థిని ఆకురాతి శైలి 984/1000, పయ్యావుల సుమాలిక 980/1000, సీనియర్ బైపీసీ విభాగం నందు కాట్రు ఏకలవ్యశ్రీ 964/1000, ఉప్పాల భవ్యశ్రీ 918/1000, గోరినేని జ్యోతిశ్రీ 913/1000, సీనియర్ ఎంఈసి విభాగంలో షేక్ నబీషా బేగం 960, శరందాసు హేమ ప్రియ 959, తిరుమలశెట్టి మౌనిక 947, సీనియర్ సిఈసి విభాగం పెయ్యల శ్యామల 947, నల్లగొర్ల అమర్‌నాథ్ 943, మహంకాళి భాను 920, జూనియర్ ఎంపిసీ విభాగం, గుంటి మోహన్‌సాయి బాలాజీ 460/470, రామనాధం తిరుమల శేషసాయి 457/470, పోతర్లంక డింపుల్ శ్రీవిద్య 457/1000, గంజి గౌమిక 456/470. జూనియర్ బైపిసి విభాగం షేక్ హుస్నాహమీద 421/ 440, జూనియర్ ఎంఇసి విభాగం ఆకుల జశ్విత 482/500, జూనియర్ సిఈసీ విభాగం పాతి నేహశ్రీ 433/500 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఆవ్వారు సత్యనారాయణ తెలిపారు. కార్పొరేట్ కళాశాలల కంటే మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్ థని విద్యార్థులను, కళాశాల అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంజి శ్రీలక్ష్మీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాదేళ్ళ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులుగా రామారావు

**దుర్గి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** దుర్గి వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షులుగా కటకం రామారావు నియమితులయ్యారు. దుర్గికి చెందిన రామారావును సొసైటీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాయి. ప్రభుత్వ ఉత్తర్వులను మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతులమీదుగా రామారావు అందుకొని బాధ్యతలు చేపట్టారు. తనమీద నమ్మకంతో సొసైటీ అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైయస్‌పి యువజన రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి పినె న్నల్లి వెంకట్రామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సొసైటీ అందిస్తున్న సేవలను సకాలంలో అందేవిధంగా కృషి చేస్తానన్నారు.

## పాలువాయిలో పంటకోత ప్రయోగం

**రెంటచింతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** మండలంలోని పాలువాయిలో గ్రామానికి చెందిన గుంటా అంజిరెడ్డి అనే రైతు వరి పొలంలో గురువారం ఏవో బోయపాటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యాన పంటకోత ప్రయోగం నిర్వహించారు. నిర్దేశించిన విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా ఎకరానికి 37 బస్తాల దిగుబడి



వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ సూపర్‌వైజర్ మల్లికార్జునరావు, పాలువాయి వీహెచ్‌ఏ తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడం అభినందనీయం

**మాచర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం అభినందనీయమని సీఎస్‌డీటీ మురళి అన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద కిరణా మర్చంట్స్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంబించారు. వేసవి తీవ్రత దృష్ట్యా




చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవకి వెంకటశేషు పుల్లారావు, సుబ్రహ్మణ్య పుల్లారావు, చల్లంచర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

**మాచర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యధిక మార్కులతో మరోమారు తమ సత్తా చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో డి వైష్ణవి 458 మార్కులు, పావని 457 మార్కులు, బైసీపీలో బి సంతోష్‌వర్మ 417 మార్కులు, సీఈసీలో బి కృష్ణవేణి 452



మార్కులు, సమీర్‌బాషా 428 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్‌కె ఖాశింబాషా 979 మార్కులు, బైసీపీలో బిఎన్‌వి భార్గవ్ 949 మార్కులు, ఎస్‌కె సఫ్రీన్ 940 మార్కులు, శిరీష 929 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ఈ విద్యార్థులను గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ వై వెంకట్రామయ్య అభినందించారు. పట్టణంలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన సంస్థగా కృష్ణవేణి జూనియర్ కళాశాల ముందంజలో ఉందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

## కండ్లకుంట సొసైటీ అధ్యక్షునిగా పుల్లారెడ్డి

**వెల్దుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన తాటికొండ పుల్లారెడ్డి మండల పరిధిలోని కండ్లకుంట సొసైటీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు మాచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆ



పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా గురువారం నియామకపత్రాన్ని అందుకున్నారు. తన నియమకానికి కృషి చేసినందుకు పుల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వేమవరంలో పంటకోత ప్రయోగం

**మాచవరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** మండలంలోని వేమవరంలో గురువారం ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకంలో భాగంగా పంటకోత ప్రయోగం నిర్వహించారు. గ్రామానికి చెందిన సయ్యద్ బుడె వరి పొలంలో 20 చ.మీ.ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా ఎకరాకు 31 బస్తాల దిగుబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



సహాయకులు వంశీ, ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు కిరణ్, ఎల్ హరిక పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు వేతనాలకు ఇక నుండి ఎంఇఓ పర్యవేక్షణ

**తెనాలి, ఏఫ్రియల్ 26, ప్రభాత వార్త :** రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల పరిపాలనా బాధ్యతలను పాఠశాల విద్యాశాఖకు అప్పగించిన నేపధ్యంలో ఇప్పటి వరకు మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వడం జరిగేదని, ఇక నుండి పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలపై మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మీనారాయణ పర్యవేక్షణ కొనసాగనుంది. ఈ నేపధ్యంలో గురువారం పట్టణంలోని మున్సిపల్, ప్రైమరీ, అప్పర్‌ప్రైమరీ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు కౌన్సిల్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెనాలి పట్టణానికి చెందిన మున్సిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల వేతనాల బాధ్యత, డిడిఓ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు తమ వేతనాలను ఆన్‌లైన్‌లో తమ పొజిషన్ ఐడీలతో లాగిన్ అవ్వాలని, విద్యాశాఖ నుండి ఆదేశాలు అందాయన్నారు. అయితే మున్సిపల్ పాఠశాలల ఆస్తులు, తదితర అంశాలపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ ఎప్పటి మాదిరిగానే ఉంటుందని తెలిపారు. మారుతున్న విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పడాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో మున్సిపల్ కమీషనర్‌తో పాటు స్థానిక వార్డు కౌన్సిలర్లను కూడా భాగస్వామ్యం చేస్తూ పాఠశాలలకు తెనాలి మండలానికి మంచిపేరు తేవాలని కోరారు. జీతాల చెల్లింపులు తదితర విషయాల్లో ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా ఎంఇఓ కార్యాలయానికి వెళ్ళి సమస్యను తెలియజేయడం ద్వారా తన వంతు సహకారం అందిస్తామని ఎంఇఓ తెలిపారు. ఎస్టీయు పట్టణ నాయకులు ఎవి గోపాలరావు స్టేట్ సెక్రటరీ టి.సత్యనారాయణ, యుటిఎఫ్ టౌన్ ప్రెసిడెంట్ కె.ప్రేమ్‌కుమార్, దివాకర్ కంచర్ల శ్రీనివాసరావు తదితరులు వారికున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**కొల్లివర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** వైద్యులు..సిబ్బంది 24 గంటలు హాస్పిటల్‌లో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. హాస్పిటల్‌కు సంబంధించిన



రికార్డులు పరిశీలించారు. నిత్యం హాస్పిటల్‌కు రోగులు ఎంతమంది వస్తున్నారు..సక్రమంగా మందులు అందుతున్నాయా..మౌళిక సదుపాయాలపై ఆరాతీసారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వ వైద్యశాలలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని, కాబట్టి వైద్యులు అందుబాటులో ఉండి సరైన సమయంలో రోగులకు వైద్యం అందించాలన్నారు. సమావేశంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ కార్యవర్గసభ్యుడు బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**కొల్లిపర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు జరీనా అన్నారు. గురువారం మండల పరిధిలోని పిడపర్రు మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషదారణలతో పాటు



నృత్యపోటీలు, దేశభక్తి గేయాలు, నాటికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరీనా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిట్లూరి బస్వాతి, ఉపాధ్యాయులు షబానా, తబుస్సుం, బెన్‌హర్, వహాబ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతులు బ్యాంకు సేవలను సద్వినియోగించుకోవాలి

**కొల్లిపర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రైతులు బ్యాంకు సేవలను సద్వినియోగించుకోవాలని సొసైటీ బ్రాంచి బమేనేజర్ షేక్ బాజీబాబా అన్నారు. సొసైటీ అధ్యక్షుడు బొంతు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాజీబాబా మాట్లాడుతూ కొల్లిపర సొసైటీ బ్యాంకు ద్వారా ఇప్పటి వరకు రూ.40 కోట్లు దీర్ఘకాలిక



రుణాలు, రూ.20 కోట్లు స్వల్పకాలిక రుణాలు, రూ.30 కోట్లు ఇతర రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు. అన్ని వాణిజ్య బ్యాంకుల కంటే కో ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ ఇస్తున్నామన్నారు. రైతులు బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మరలా అధిక రుణాలు పొందటానికి అవకాశం ఉందన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సబ్సిడీలతో 8 ట్రాక్టర్లను ఇచ్చినట్లు చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ టి.ప్రవీణ్, బ్యాంకు సిబ్బంది కృషిపవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టినేని నాగేశ్వరరావుకు ఘననివాళి

**నాదెండ్ల, ఏప్రిల్27, ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్ గట్టినేని నాగేశ్వరరావు పెద్ద కర్మ గురువారం గ్రామంలోని వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలోప్రత్తిపాటితో పాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నరసరావుపేట జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖుమీర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు, చిలకలూరిపేట పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రమణ, ఆదినారాయణ తదితర నాయకులు పాల్గొని నివాళులు అరి ్పంచారు.

## షెడ్డు నిర్మాణం ఇబ్బందికరం కాదా!!

**పొన్నూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు....దేవాలయాలలో భక్తులకు మౌళిక వసతులు కల్పించడం...ఎన్నో ఒత్తిళ్ళతో ఒకింత మనశ్శాంతి కోసం దేవాలయాలకు భక్తులు వస్తుంటారు. స్వామివారి ఉత్సవాలను కనులారా, తనివితీర చూసి స్వామివారి ఆశీస్సులు పొందాలనుకొంటారు. అలాంటి వారికి దేవాలయాలు ప్రశాంతతను కలిగించేవిగా ఉండాలే తప్ప...భక్తులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉండకూడదని పలువురు భక్తులు వాపోతున్నారు. పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి అత్యంత పురాతన దేవాలయం... ఏటా బ్రహోత్సవాలను నవాహ్నికంగా నిర్వహిస్తూంటారు. అందులో భాగంగా ప్రతి రోజు శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారు వివిధ వాహనాలపై కనువిందు చేసే విధంగా అనేక అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తుంటారు. వీటిని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో జిల్లా నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. దేవాలయాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నేతృత్వంలో నూతనంగా ఏర్పడ్డ ధర్మకర్తల మండలి అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకొని నిధులు రాబట్టి అభివృద్ధి పనులను వేగవంతంగా చేస్తున్నారు. దేవాదాయధర్మాదాయశాఖాధికారులను కూడా ఆగమేఘాలపై ఇక్కడకు రప్పించి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. దేవాదాయశాఖ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆగశాస్త్రానికి సంబంధించి స్తపతిలను రప్పించి ఎస్టిమేషన్లు వేయించి, కాంట్రాక్టులను పిలిపించి పనులను వేగవంతంగా, నాణ్యతతో చేయిస్తున్నారు. ఈ విషయాన్ని భక్తులందరూ హర్షిస్తున్నారు. అయితే ఇటీవల దాసాంజనేయస్వామి వారి దేవాలయం, కోనేరు పక్కగా ఒక షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ షెడ్డు నిర్మాణానికి దేవాదాయధర్మాదాయశాఖ ఇంజనీరింగ్ విభాగం కానీ, ఆగమశాస్త్ర స్తపతి కానీ అనుమతులు ఇచ్చిన దాఖలాలు లేవు. స్థానిక అధికారులు ఆనాలోచితంగా తీసుకొన్న నిర్ణయం భక్తులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ షెడ్డు నిర్మాణం వల్ల కోనేరులో జరిగే ఉత్సవాలను చూసేందుకు అవకాశం ఉండకపోగా, ఉత్సవ మూర్తులను కూడా కోనేరులోకి తీసుకువెళ్ళడం కూడా ఇబ్బందిగా మారుబోతుందని చెప్తున్నారు. అదీగాక ఉత్సవాలు జరిగే సమయంలో ప్రత్యేక వాహనాన్ని దాసాంజనేయస్వామి వారి దేవాలయం ముందు నిలిపి ఉత్సవ మూర్తులను వాహనంపైకి వేంచేపు చేస్తారు. ఈ ఉత్సవ సేవను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడకు వస్తారు. ఒకవైపు నూతనంగా నిర్మాణం చేసిన షెడ్డూ, మరొక వైపు దేవాదాయధర్మాదాయశాఖ అనుమతులతో నిర్మాణం చేస్తున్న బుకింగ్ కౌంటర్‌లు ఉండడంతో ఇక్కడ విశాలంగా ఉన్నటువంటి స్థలం కుచించుకుపోయింది. దీంతో ఉత్సవాలు చూసేందుకు వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగే అకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల దేవాదాయధర్మాదాయశాఖ రాష్ట్ర స్తపతి కూడా ఈ షెడ్డును తొలగించాలని సూచించినట్లు తెలిసింది. స్థానిక ప్రజాప్రతినిధి కూడా ఈ షెడ్డు నిర్మాణం ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పినట్లు వినికిడి. ఏది ఏమైనా దేవాదాయధర్మాదాయశాఖాధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలను తనివితీర, భక్తులు పారవశ్యం పొందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

## ఆలోచింప చేసిన వైఎస్సార్ కళాపరిషత్ ఆహ్వాన పోటీ నాటికలు

**తెనాలి, ఏఫ్రియల్ 27, ప్రభాత వార్త :** నేటి సమాజంలో కుటుంబాల అంతరాలు పెరిగిపోయి తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో వేదన మిగిల్చే విధానం మంచిది కాదని, వేద మంత్రాల సాక్షిగా వివాహం చేసుకున్న కొడుకు వేద మంత్రాల విలువలు మరచి చేసుకున్న భార్యను వదిలించుకోవడానికి అనుసరించే దోరణిని ఖండించే తల్లిదండ్రుల ఇతివృత్తం, భారతీయ సంస్కృతి కుటుంబ వ్యవస్థను చాటే కథాంశంతో ప్రదర్శించిన నాటికలు ఆహుతులను ఆలోచింపజేశాయి. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ థియేటర్ సంయుక్త నిర్వహణలో రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా ప్రారంభమైన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నాటక కళాపరిషత్ జాతీయ స్థాయి ద్వితీయ ఆహ్వాన



నాటికల పోటీల్లో 2వ రోజు అయిన గురువారం మూడు నాటికలు ప్రదర్శించారు. అద్దేపల్లి సుబ్బరామయ్య శాస్త్రి కళావేదికపై వాడపల్లి విధిత ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తొలి ప్రదర్శనగా హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఏలూరి వారి మనసున మనసే సాంఘీక నాటిక భార్య భర్తల అనుబంధానికి అద్దంపట్టే రీతిగా కొనసాగాయి. వృద్ధాప్యంలో కొడుకులు తల్లిదండ్రులను విడదీసి విపరీత వైఖరి వల్ల ఆ భార్య, భర్తల మధ్య చోటు చేసుకున్న వేదన ద్వారా ప్రేక్షకులకు ఓ మంచి సందేశాన్ని అందించాయి. చింతల మల్లేశ్వరరావు, కృష్ణహితేష్ రచనలకు మహ్మద్ ఖాజావలి దర్శకత్వం వహించారు. రెండవ ప్రదర్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి ఐదు పదులు సాంఘీక నాటిక ద్వారా భార్య, భర్తలు కలిమిలేముల కావడి కుండలవలే ఒడిదుడుకులను అధిగమించుకుంటూ జీవించాలే కానీ, వేద మంత్రాల సాక్షిగా వివాహం చేసుకున్న భార్య పట్ల విచక్షణ కోల్పోయి వ్యవహరించకూడదని చాటే సందేశాన్ని అందించింది. కావూరి సత్యనారాయణ రచనా దర్శకత్వంలో ఐదు పదుల నాటికలోని కళాకారులు సహజసిద్ధమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మూడో ప్రదర్శనగా నడింపల్లి వెంకట సుబ్బారావు మెమోరియల్ సాతులూరి వారి ఆనంద ఆనందమాయే సాంఘీక నాటిక ప్రదర్శించారు. ఎం.వై.శ్రీదేవి రచనకు నడింపల్లి వెంకటేశ్వరరావు దర్శకత్వం వహించిన నాటిక ద్వారా భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమాలను ఆరాధ్యుల కన్నా, అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి, వైఎస్ఆర్ నాటక కళాపరిషత్ సభ్యులు పర్యవేక్షించారు.

## హితం కోరే సమాజానికి వీలైనంత సేవ చేయడమే ఆర్యవైశ్యుల లక్ష్యం

**తెనాలి, ఏఫ్రియల్ 27, ప్రభాత వార్త :** సమాజాన్ని నమ్ముకుని వ్యాపార రంగంలో ఎదుగుతున్న ఆర్యవైశ్యులు తమ హితం కోరే సమాజానికి వీలైనంత సేవ చేయడమే లక్ష్యంగా ముందుంటారని ఆ దిశగా పట్టణ ఆర్యవైశ్య సంఘం సందర్భానుసారంగా నిర్వహించే సేవా కార్యక్రమాలు ముదావహమని ఆర్యవైశ్య లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ గ్రంధి జయరామకృష్ణ అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ఓ కార్యచరణగా స్వచ్ఛమైన మంచినీటితో, మజ్జిగతో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న క్రమంలో గురువారం ఉప్పు బజారులోని బాండీల నరసింహారావు షాపు వద్ద కొల్లా గురునాథ గుప్తా పర్యవేక్షణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆర్యవైశ్య లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ గ్రంధి జయరామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జయరామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సేవా దృక్పదం వెనుక ఉన్నటువంటి బలమైన విధానాన్ని వివరించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వంతుగా చలివేంద్రాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని మరికొన్ని కూడళ్ళల్లో చలివేంద్రాల ఏర్పాటుకు కార్యచరణ సిద్ధమైందన్నారు. అదే విధంగా ఆర్యవైశ్య లీగల్ సెల్ సేవలను కూడా అవసరమైన ఆర్యవైశ్య సంఘీయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్యవైశ్య యువజన విభాగం నాయకులు కొల్లా గురునాథ గుప్తా మాట్లాడుతూ రద్దీగా ఉండే వ్యాపార కూడళ్ళలో ఈ వేసవిలో రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు తనకు అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. తాము చేపట్టే కార్యక్రమాలకు ఎమ్మెల్యే శివకుమార్ ప్రోత్సాహం పట్ల దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ సందర్భంగా బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, లీగల్ వైస్ ఛైర్మన్ అప్పల కిషోర్, తూనుగుంట్ల సుబ్బారావు, అచ్యుత సాంబశివరావు, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి సాధుప్రతాప్‌కుమార్, కూరపాటి రవికుమార్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, నల్లగొర్ల నాగేశ్వరరావు, ఆవుల కోటయ్య, తాడిబోయిన రామయ్య, ఉప్పల వరదరాజులు, ఏలూరి శేషగిరిరావు, తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

## విధి వంచితుల వివాహాలకు వీరవల్లి మురళి చేయూత

**తెనాలి, ఏఫ్రియల్ 27, ప్రభాత వార్త :** బాల్యం నుండి తామవ్వేరో తమవారెవ్వరో తెలియని పరిస్థితిలో స్వధార్ హోమ్‌లో తమ జీవితాన్ని ఆరంభించిన విధి వంచితులైన బాలికలకు కొత్త జీవితం ప్రసాదించే వివాహ వేడుకకు గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి తనదైన వితరణతో ఆర్థిక చేయూతను అందించడం హర్షణీయమని స్వధార్ నిర్వాహకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జెఎంజె కళాశాల అనుబంధ సంస్థ అయిన స్వధార్‌లో ఉంటూ యవ్వన దశకు వచ్చిన బాలికల వివాహానికి సంబంధించిన కార్యక్రమానికి గురువారం గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి తమ వంతు ఆర్థిక సేవలను అందించారు. మూడు జంటలకు బంగారు మంగళ సూత్రాలను, పెళ్ళి బట్టలు, రూ.10వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వీరవల్లి మురళి మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది అనాథలు, అబాగ్యులు ఉన్నారని అలాగే స్వధార్‌లో ఎప్పటి నుంచో ఆదరణ పొందుతున్న బాలికల వివాహానికి తన వంతు చేయూత నివ్వడం ఓ మంచి కార్యక్రమానికి తోడ్పడుతున్నానని సంతోషాన్ని కలుగ చేస్తుందన్నారు. వధు వరూలు ఎస్తేరు, ఐజాక్, మేరి మణికంఠలు ఆర్థిక సహకారం అందించిన వీరవల్లి మురళికి స్వధార్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగాల పిచ్చయ్య, తాడిబోయిన హరిప్రసాద్, కాకుమాను కనక రాంబాబు, స్వధార్ ఇన్‌చార్జి హృదయమేరీ, కరస్పాండెట్ థెరిస్సా, ప్రిన్సిపల్ షైనీల సమక్షంలో వివాహ వేడుకలు జరిగింది. పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చే త్రాగునీరు వృద్ధా అవుతున్నా పట్టించుకోని అధికారులు

**తెనాలి, ఏఫ్రియల్ 27, ప్రభాత వార్త :** కృష్ణానది నుండి తెనాలి ప్రాంతానికి వచ్చే రక్షిత మంచినీరు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి పాలవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆక్షేపిస్తున్నారు. పట్టణానికి త్రాగునీరు అందించేందుకు గత ప్రభుత్వం రూ.100కోట్లతో విజయవాడ నుండి పైపులైన్ ద్వారా ఏర్పాటు చేసిన త్రాగునీటి పథకం మున్సిపల్ అధికారుల్లోని కొందరి అలసత్వం వల్ల పదకం లక్ష్యం నిర్వీర్యమవుతుంది. పట్టణంలో అనేక చోట్ల ఈ వేసవిలో దాహార్తిని తీర్చే మంచినీరు పైపులైన్లు సరిగా లేక లీకులు ఏర్పడి మురుగునీటిలో కలిసిపోతు న్నాయి. కొన్నిచోట్ల మురుగునీరు కూడా మంచినీటిలో కలిసే పరిస్థితి ఉంది. ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని సంకల్పంతో నాటి ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా రక్షిత మంచినీటి పథకం నేటి పట్టణ మున్సిపల్ యంత్రాంగంలోని సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పథకం లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఈ వేసవి కాలంలో త్రాగునీరు అందక ప్రజలు అల్లాడుతుంటే తెనాలి ప్రాంతంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికి వాటిని సక్రమ పద్ధతిలో దాహార్తులకు చేరువ చేయలేక పాలకులు విఫలమవుతున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకుల తీరు ఎలా ఉందంటే పట్టణంలోని కొన్ని ప్రాంతాలు విభిన్న కారణలతో ప్రజలకు మంచినీరు అందక గగోలు పెడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో నీరు కలుషిత మవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తురని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. 12వ వార్డులో త్రాగునీటి పైపులైను లీకై అక్కడి ప్రజలు పలు మార్లు మున్సిపల్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసినప్పటికి పరిశీలించి తగు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావ్విస్తుంది. నీటిపై లీకైన నేపథ్యంలో త్రాగునీటిలో కలుషిత జాలు కలుస్తున్నాయన్న ప్రచారంతోడైన క్రమంలో ప్రజలు మంచినీటిని తాగితే ఎటువంటి అంటు రోగాలు సోకుతాయోనని భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మండల పరిధిలోని కొలకలూరులో కొన్ని నెలల క్రితం కలుషిత నీరు త్రాగి ఓ బాలిక మృతి చెందిన సంఘటన ప్రజలను హడలెత్తిస్తుంది. పరిస్థితి చేయదాకముందే అధికారులు త్రాగునీటి పైపుల లీకుల వద్ద వృద్ధా అవుతున్న నీటిని గుర్తించి లీకులను మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావును వివరణ కోరగా పైపులైన్లకు లీకేజీలు ఏర్పడటం సహజమేనని ఈ సమస్యపై ఎవరూ తనకు ఫిర్యాదు చేయలేదని సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.

## ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ విద్యార్థుల ప్రతిభ

**తెనాలి, ఏఫ్రియల్ 27, ప్రభాత వార్త :** ఇంటర్ మీడియట్ పలితాల్లో తమ కళాశాల విద్యార్థులు మెరుగైన మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయమని ఎన్ఆర్ఐ కళాశాల సిఇఓ సి.హెచ్.ఉమామహేశ్వరరావు అన్నారు. ఈనెల 26న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470మార్కులకు గాను 462నుంచి 465వరకు ఆరుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారని మీడియాకు వివరించారు. ఇదే విధంగా జూనియర్ బైపిసి విభాగంలో 440మార్కులకు గాను 433నుండి 429వరకు నలుగురు విద్యార్థులు మంచి మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. ఎంఇఓ విభాగంలో 500మార్కులకు 463మార్కులు, 435మార్కులు సాధించి ఇద్దరు విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారని సీనియర్ ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను 990మార్కులు సాధించి రాష్ట్రంలోనే 2వ స్థానం సాధించగా 986, 985 మార్కులు సాధించిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. ఎంఇసి విభాగంలో వెయ్యి మార్కులకు 965మార్కులు సిఇఇ విభాగంలో 958మార్కులు సాధించి పట్టణంలో విజేయకేతనం ఎగుర వేశారని ఎన్ఆర్ఐ విద్యా సంస్థ సిఇఓ ఉమామమేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలోకళాశాల ప్రిన్సిపల్ ఎస్.శివన్నారాయణ, కృష్ణారెడ్డి, టి.కిషోర్‌బాబు, ఎల్.మల్లేశ్వరి, బి.కిషోర్‌కుమార్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్లు ఎందుకు?: యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఏప్రిల్ 27:** దేశంలో ముస్లింలకు రిజర్వేషన్లు ఎందుకు ఇస్తున్నారని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. దేశాన్ని ఓ సారి మతపరంగా విభజించిన తర్వాత ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని యోగి నిలదీశారు. గురువారం కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్‌గా బరిలోకి దిగిన యోగీ, వచ్చీరావడంతోనే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ల తొలగింపును సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) వంటి సంస్థలకు మద్దతు ఇస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఆరోపించారు. 1947లో దేశం మత ప్రాతిపదికన విభజించబడినందున ముస్లింలకు రిజర్వేషన్లు సాధ్యంకాదని పేర్కొన్నారు. కర్ణాటకలో హిందుత్వ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఒక రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొంటున్నారు. కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రిజర్వేషన్ పరిమితిని 50శాతం నుంచి 75శాతానికి పెంచడానికి, వారి జనాభా ఆధారంగా అన్ని కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ట్వీట్ చేసిన నేపథ్యంలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆరేళ్లలో యుపిలో ఎలాంటి అల్లర్లు జరగలేదని, కర్ఫ్యూ లేదని యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. కర్ణాటకలో పిఎఫ్ఐ వంటి సంస్థల వెన్నెముక విరిచిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు యోగీ పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పిఎఫ్ఐని నిషేధిస్తుందని, కానీ కాంగ్రెస్ దాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తుందని, మతం ఆధారంగా రిజర్వేషన్ భారత రాజ్యాంగానికి విరుద్ధమ న్నారు.

# వీటోను స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ 5 దేశాలు వినియోగించుకుంటున్నాయి



## ఐరాసలో భారత్ ఆగ్రహం

**న్యూయార్క్, ఏప్రిల్ 27:** ఐక్యరాజ్యసమితి(ఐరాస) భద్రతామండలిలో వీటో అధికారాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారని, నైతిక బాధ్యతతో కాదని భారత్ స్పష్టం చేసింది. దేశాల సార్వభౌమ సమానత్వ భావనకు విరుద్ధంగా కేవలం ఐదు శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే వీటో అధికారం ఉండటంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది.' వీటో ఇనిషియేటివ్ తీర్మానానికి యేడాదైన సందర్భంగా' యూజ్ ఆఫ్ వీటో'పై ఐరాస సాధారణసభలో భారత్ తన గళాన్ని మరోసారి వినిపించింది. ఐరాసలో భారత కౌన్సిలర్ ప్రతీక్ మాథుర్ ఈ అంశంపై ప్రసంగించారు. ' రాజకీయ అంశాలపైనే వీటో కార్యకలాపాలు జరుగుతాయి. అంతేగాని నైతిక బాధ్యతతో కాదు. గత 75 యేళ్లుగా కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వత సభ్యదేశాలు వాటిని వాడుకుంటున్నాయి. ఇదేతీరుకు అనుమతించినంత కాలం శాశ్వత సభ్యదేశాలు వీటోను అలా వినియోగించుకుంటాయి. నైతిక బాధ్యతను పక్కనపెట్టి అలాగే వ్యవహరిస్తాయ్ అని ప్రతీక్‌మాథుర్ విమర్శించారు. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత భద్రతామండలిలో ఓ తీర్మానం విషయంలో రష్యా తన వీటో అధికారాన్ని వినియోగించుకుంది. ఈ క్రమంలోనే గతేడాది ఏప్రిల్‌లో వీటో ఇనిషియేటివ్‌పై ఐరాస సాధారణసభ ఓ నిర్ణయం తీసుకుంది. ఆ సందర్భంగా దీనిపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. విస్తృతస్థాయిలో సభ్యదేశాల అభిప్రాయాలు తీసుకోకుండా కీలక నిర్ణయం చేయడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది.

15 మంది సభ్యులుండే ఐరాస భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వముంది. ఆ 5 దేశాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్, ఫ్రాన్స్‌లకు మాత్రమే వీటో అధికారముంది. మిగతా 10 దేశాలను రెండేళ్ల కాలపరిమితితో ఎంపిక చేస్తారు. వీటికి వీటో అధికారముండదు. ఐరాసలో సంస్కరణలు చేపట్టాలని, ప్రపంచాన్ని అన్నివిధాలా ప్రభావితం చేయగల దేశంగా తమకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది.

# గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి విడుదల



**పట్నా, ఏప్రిల్ 27:** ఓ ఐఎఎస్ అధికారి హత్య కేసులో దోషిగా తేలిన గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి గురువారం విడుదలయ్యాడు. ఖైదీలకు సంబంధించిన జైలు నిబంధనలను మార్చడంతో ఆనంద్‌మోహన్ విడుదలకు మార్గం ఏర్పడింది. ఆనంద్‌మోహన్‌ను విడుదల చేయడం కోసమే బీహార్‌లోని నితీశ్‌కుమార్ ప్రభుత్వం నిబంధనలు మార్చిందని మాయావతిసహా పలువురు నేతలు విమర్శించారు. ఆనంద్‌మోహన్‌తోపాటు మరో 26మంది ఖైదీల విడుదలకు బీహార్ ప్రభుత్వం ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీ చేసింది. 1994లో గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌గా పని చేస్తున్న జి. కృష్ణయ్య అనే యువ ఐఎఎస్ అధికారి హత్య కేసులో ఆనంద్‌మోహన్‌ను దోషిగా తేల్చిన స్థానికకోర్టు.

# బెంగాల్‌పై కుట్ర జరుగుతోంది కేంద్రంపై మమత ఆరోపణ



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా పట్టణంలో ఓ వ్యక్తి తుపాకీతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి చొరబడి విద్యార్థులను చంపుతానని హల్‌చల్ చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఉన్మాద చర్య కాకపోవచ్చని, బెంగాల్‌పై జరుగుతున్న కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఇది ఎవరు చేస్తున్నారో తెలియకపోయినా..ఢిల్లీ ప్రమేయం మాత్రం ఉన్నదని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఏ సామాన్యుడు కూడా పాఠశాలలోకి ప్రవేశించి తుపాకీతో బెదిరించేందుకు ప్రయత్నం చేయడని ఆమె అన్నారు. విద్యార్థులను బందీలుగా చేయాలనే ఆలోచన అతడికి ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. మమత విమర్శలు పరోక్షంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఉద్దేశించేనన్నది స్పష్టమవుతోంది. దాంతో, ఆమె వ్యాఖ్యలపై బిజెపి బెంగాల్ చీఫ్ సుకాంత మజుందార్ స్పందించారు.' ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాష్ట్రాన్ని లండన్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. అమెరికాలోనూ ఇలాంటి ఘటనల గురించి నేను చాలా విన్నాను. ప్రస్తుతం మన పట్టణాలు, గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటివి శాంతిభద్రతలకు ఏవిధంగా భంగం కలిగిస్తాయో ఊహించుకోవచ్చు అని ఆయన అన్నారు.

# బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు కోల్‌కతా హైకోర్టు ఆదేశం




**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన హింసాకాండపై జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) విచారణకు కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఈ యేడాది శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హౌరా, హుగ్లీ, దల్‌ఖోలాలో జరిగిన హింసాత్మక ఘటనలపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్ఐఎచే దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. దర్యాప్తునకు అవసరమైన అన్ని పత్రాలను రెండు వారాల్లోగా ఎన్ఐఎకు అందజేయాలని బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హింసాకాండకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు, సిసిటివి ఫుటేజీలుసహా అన్ని రికార్డులను ఎన్ఐఎకు అందజేయాలని పేర్కొంది. ఎన్ఐఎ దర్యాప్తును కోరుతూ బిజెపి ఎమ్మెల్యే సుభేందు అధికారి వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. శ్రీరామనవమి ఊరేగింపుల సందర్భంగా రెండు వర్గాల మధ్య రాళ్లు రువ్వుకున్న సంఘటనలుసహా పలు దుకాణాలు, వాహనాలను దహనం చేసిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే.

# ఆస్తుల వివరాలు ప్రకటించనందుకు! బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదన్న గౌహతి హైకోర్టు



**ఇటానగర్, ఏప్రిల్ 27:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ బిజెపి ఎమ్మెల్యే ఎన్నిక విషయమై గౌహితి హైకోర్టుకు చెందిన ఇటానగర్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాల సమాచారాన్ని ఇవ్వలేదన్న కారణంతో బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదని హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. దాసంగ్లుపుల్(45) 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హయులియాంగ్ నుంచి గెలుపొందారు. ఆ ఎన్నికలో ఆమెపై ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి లుపాలుమ్‌క్రి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. దాసంగ్లుపుల్ తన ఎన్నికల అఫిడవిట్‌లో తన భర్తకు సంబంధించిన ముంబయిలోని నాలుగు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని రెండు ఆస్తుల వివరాలు పేర్కొనలేదని ఆరోపిస్తూపాలుమ్‌క్రి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో, విచారణ జరిపిన హైకోర్టు..ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 33 ప్రకారం అభ్యర్థి తన నామినేషన్ పత్రంలో వివరాలు ప్రకటించనందున అది తిరస్కరణకు గురవుతుందని తీర్పులో పేర్కొంది. తాను ఈ విషయమై అభ్యంతరం తెలిపినా..ఆమె నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారని కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో లుపాలుమ్‌క్రి పేర్కొన్నారు. తప్పుడు నామినేషన్ పత్రం ద్వారా ఎన్నికైతే..ఆ ఎన్నిక చెల్లదని హైకోర్టు బెంచ్ తన తీర్పులో స్పష్టం చేసింది.

# అణు దాడికి పాల్పడితే.. కిమ్ కథ ముగిసినట్టే: జో బైడెన్ వార్నింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికా, దక్షిణ కొరియా నిర్వహిస్తున్న వరుస సైనిక విన్యాసాలు, వీటకి ప్రతిగా ఉత్తర కొరియా చేపడుతున్న క్షిపణి పరీక్షలతో కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలు అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయంటూ ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మండిపడ్డారు. దీనికి ప్రతిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిక జారీచేశారు. అణు దాడికే దిగితే, కిమ్ వంశ పాలకు అది ముగింపేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూ సుక్ యోల్‌తో జరిగిన సమావేశం అనంతరం బైడెన్ ఈ మేరకు వార్నింగ్ ఇచ్చారు. ఉత్తర కొరియా దూడుకుగా నిర్వహిస్తున్న క్షిపణి పరీక్ష నేపథ్యంలో దక్షిణ కొరియాకు అమెరికా రక్షణ సహకారం మరింత పటిష్టమవుతుందని ఇద్దరు నేతలు వెల్లడించారు. అమెరికా, దాని మిత్ర దేశాలపై ఉత్తర కొరియా అణుదాడికి పాల్పడితే, మా నుంచి వచ్చే ప్రతిస్పందన విధ్వంసకరంగా ఉంటుంది. ఆ సమయంలో ఉత్తర కొరియాలోని పాలనకు అది ముగింపే అవుతుంది అని బైడెన్ హెచ్చరించారు. ఆ దాడే జరిగితే, అమెరికా అణ్వాయుధాలతో సమా కూటమి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి వేగంగా బదులిచ్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయని యూ సుక్ యోల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా నిలవనుందో చాటిచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలో కిమ్ రాజ్యం యుద్ధం మాట ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి, అణుదాడికి సిద్ధంగా ఉండండి అంటూ తరచూ హెచ్చరికలు పంపుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడి అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రెండు దేశాలు కీలక ఒప్పందం చేసుకోనున్నాయి. దాని కింద అమెరికా అణు జలాంతర్గాములు దక్షిణ కొరియా నౌకాశ్రయాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తాయి.

# హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్ నమోదు



**బెంగళూరుప్రుబ్బళి, ఏప్రిల్ 27:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే కచ్చితంగా కర్ణాటకలో గొడవలు జరుగుతాయని, లేనిపోని అల్లర్లు జరిగే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మీద బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదు కావడం హాట్ టాపిక్ అయింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా, డాక్టర్ జి.పరమేశ్వర్, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ కలిసి బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్టేషన్‌లో కేంద్ర హోం మంత్రి, బిజెపి నంబర్ టూ లీడర్ అమిత్ షా మీద ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు అమిత్ షా మీద కేసు నమోదు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసి బిజెపికి ఓటు వేయాలని వార్నింగ్ ఇచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు మనవి చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కర్ణాటకలోని బెళగావిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లేనిపోని గొడవలు జరుగుతాయని. పలు ప్రాంతాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందని, అందుకే ఆ పార్టీలకు ఓట్లు వేయకూడదని బహిరంగ సభలో చెప్పారు. బహిరంగ సభలో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యర్థి పార్టీలకు అధికారంలోకి వస్తే రివర్స్ గేర్ పాలన మొదలవుతుందని, జెడిఎస్ పార్టీకి ఓటు వేస్తే కుటుంబ రాజకీయాలు అమలు అవుతాయని, మీరు అలా చేయకుండా బిజెపికి ఓటు వేయాలని కేంద్ర మంత్రి అమిత్ షా కన్నడిగులకు మనవి చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేశారని ఆరోపిస్తూ ఆయన మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారు.

# కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ?: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 27:** వచ్చే నెలలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌కు వారంటీ ముగిసిందని వ్యాఖ్యానించారు. కమల దళం చేస్తోన్న కృషి వల్ల కర్ణాటకలో బిజెపి రికార్డు సీట్లు సొంతం చేసుకుంటుంది. అలాగే రెండు రోజుల తర్వాత మీ మధ్యకు వస్తాను. కర్ణాటక ప్రజల ఆశీస్సులు తీసుకుంటాను. ఇక్కడ మీకో విషయం స్పష్టం చేయదల్చుకున్నా, అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే వస్తే సరిపోదు. అది పూర్తి మెజారిటీతో ఉండాలి. దేశంలో మొదటి ఎయిమ్స్ 1956లో ప్రారంభమైంది. కానీ ఆ తర్వాతది ఎప్పుడు వచ్చింది? దాని గురించి కాంగ్రెస్ ఏమీ మాట్లాడదు. మేం అధికారంలోకి వచ్చాం. ఎయిమ్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచాం. ఇప్పుడు చెప్పండి డబుల్ ఇంజిన్ వల్ల లాభమా? నష్టమా? కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ. కాంగ్రెస్ ఉంటే అవినీతికి గ్యారంటీ. ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. ఆ పార్టీ వారంటీ ముగిసింది అంటూ మోడీ విమర్శలు గుప్పించారు.

# ఎఐఎడిఎంకె, బిజెపి మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు

## పొత్తు కొనసాగుతుంది: ఎడప్పాడి కె. పళనిస్వామి

**చెన్నై, ఏప్రిల్ 27:** ఎఐఎడిఎంకె, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మధ్య ఎటువంటి సమస్యలు లేవని, తమ రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి గురువారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తాను సమావేశమైన ఒక రోజు తర్వాత పళనిస్వామి ఈ మేరకు స్పష్టం చేశారు. ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామి గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆర్థికమంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు చెందిన ఆడియో క్లిప్పింగ్‌లపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. సదరు ఆడియో క్లిప్పింగ్‌లకు ఎటువంటి ఆమోదం లేదని రాష్ట్ర ఆర్థికమంత్రి రాజన్ కొట్టిపారేశారని, అయితే మంత్రి ఆ ఆడియో క్లిప్పింగ్‌ల్లో చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఆ క్లిప్పింగ్‌లపై మంత్రి చాలా ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు రేకెత్తున్నాయని పళనిస్వామి అన్నారు. ఈ విషయాన్ని తాను కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లానని, ఆ ఆడియో క్లిప్పింగ్‌లపై నిజానిజాలు వెల్లడయ్యేందుకు కేంద్రం దాన్ని దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి అమిత్‌షాతో ఈ నెల 26న తన సమావేశం మర్యాదపూర్వకంగా జరిగిందేనని పళనిస్వామి అన్నారు.

# ఉమేశ్‌పాల్ హత్యకు గుడ్డూదే ప్లాన్!

**లక్నో, ఏప్రిల్ 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్యకు పథక రచన చేసింది గుడ్డూ ముస్లిం అలియాస్ గుడ్డూ బంబాజే అని అధికారులు అనుమానిస్తున్నారు. అతీక్, అష్రాఫ్ మీడియా ముందు ఈ విషయం చెప్పబోతుండగా, హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. వాస్తవానికి వీరిద్దరూ జైల్లో ఉన్న సమయంలో నేర సామ్రాజ్యం పూర్తి గుడ్డూ చేతిలోకి వెళ్లిపోయింది. ఆ సమయంలో అతడు రహస్యంగా పలు వ్యాపారాల్లో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. గతంలో గుడ్డూను ప్రశ్నించిన యూపీ ఎస్టీఎఫ్ బృందంలో పనిచేసిన మాజీ ఐపిఎస్ అధికారి రాజేశ్ పాండే మాట్లాడుతూ కీలక వివరాలు వెల్లడించారు. ఉమేశ్ హత్య తర్వాత తప్పించుకొనేందుకు గుడ్డూ సొంత సిండికేట్‌ను వాడుకొనే అవకాశం ఉందన్నారు. అతీక్ ముఠాను ఉపయోగించుకొనే అవకాశం లేదన్నారు. గుడ్డూకు సొంతంగా భారీ సిండికేట్ ఉందని తెలిపారు. అతడికి యూపీలో చాలా మంది మాఫియా నాయకులతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే గుడ్డూ పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు పేర్లు మార్చుకొంటున్నట్లు అధికారులు గుర్తించారు. బబ్లూ, సురేందర్ కుమార్, సందీప్ కుమార్ వంటి పేర్లు పెట్టుకొంటున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం తప్పుడు ఐడీ ప్రూఫ్‌లను కూడా వాడుతున్నాడు. ఏప్రిల్ 2 నుంచి 13వ తేదీ వరకు అతడు ఒడిశాలోకి బార్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ అరెస్టు నుంచి తప్పించుకొన్నాడు.

అతడు వాడిన దుస్తులు, ఇతరాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. గుడ్డూ ఎవరూ గుర్తించకుండా గడ్డం కూడా పెంచినట్లు అతడి అనుచరుడు రజా ఖాన్ పోలీసులకు ఇంటరాగేషన్‌లో తెలిపాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,349, మృతులు 20

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,24,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9349 కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,24,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,35,977మంది కోలుకోగా 57,410మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,424 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,63,626కి చేరగా,80,09,885మంది వరకు కోలుకున్నారు.1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,90,779కి చేరింది.అందులో 68,05,223మంది కోలుకున్నారు. 71,783మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,583కి చేరింది.అందులో 40,43,505 మంది కోలుకున్నారు.40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,275కి చేరింది.అందులో 35,65,747మంది కోలుకున్నారు. 38,065 మంది మరణించారు.

# సూడాన్ నుంచి భారతీయులందరినీ తరలిస్తాం: విదేశాంగశాఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కావేరి శరవేగంగా జరుగుతోంది. ఘర్షణలతో కల్లోలంగా మారిన సూడాన్‌లో చిక్కుకొన్న భారతీయులందరినీ స్వదేశానికి తరలిస్తామని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా హామీ ఇచ్చారు. సూడాన్ ఘర్షణలు మొదలైనప్పటి నుంచి అక్కడి పరిస్థితులను నిరంతరం కంట్రోల్ రూమ్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సూడాన్‌లో 3500 మంది భారతీయులు, 1000 మంది భారత సంతతి వ్యక్తులు చిక్కుకొని ఉండొచ్చు. ఇప్పటి వరకు 1700లకుపైగా భారతీయులు ఈ కల్లోలిత ప్రాంతం నుంచి బయటపడ్డారు. తరలింపులో భాగంగా మూడో నౌక ' తరకష్' సూడాన్ పోర్టుకు చేరుకుంది. మరోవైపు సూడాన్ నుంచి సౌదీ అరేబియా చేరుకున్న 360 మంది భారతీయులు జెడ్డా నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. తరలింపు ప్రక్రియలో సహకరించిన సౌదీ అరేబియాకు కృతజ్ఞతలు. ఇతర దేశాల పౌరులను తరలించాలని అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని భారత్ స్వీకరిస్తోంది అని వినయ్ మోహన్ తెలిపారు. సూడాన్‌లో పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌ను సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన, ఆర్మీతో ఘర్షణలకు దారితీసిన విషయం విదితమే.

# దంతెవాడ ఘటనలో మిన్నంటిన రోదనలు

## శవపేటిక మోసిన సిఎం



**దంతెవాడ, ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు మాటువేసి, మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ మృతులకు నివాళి అర్పించారు. ఆ సందర్భంగా సిఎం ఓ శవపేటికను మోశారు. విగతజీవులుగా మారిన జవాన్లను ఓ వాహనంలో వారి స్వస్థలాలకు తరలిస్తున్నారు. ఆ వాహనం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఈ సమయంలో జవాన్ల కుటుంబసభ్యుల వేదన చూపరులను కంటతడిపెట్టించింది. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. పిల్లలు, కుటుంబసభ్యుల రోదనలు ఒక్కపక్క, భారత మాతాకీ జై నినాదాలు మరోపక్క వినిపిస్తుండగా, ఆ శవపేటికలను స్వస్థలాలకు తరలించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జవాన్ల త్యాగాలు వృథాగా పోవు. మావోయిసుటలను మట్టుపెట్టేందుకు జరుపుతోన్న పోరును మరింత తీవ్రం చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పుర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు మాటు వేశారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఇడి బాంబులను పేల్చారు. ఈ పేలుడు ధాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. బస్సులోని 10 మంది డిఆర్జీ జవాన్లు అక్కడిక్కడే అసువులు బాశారు. డ్రైవరు తీవ్ర గాయాలతో మృతి చెందిన విషయం విదితమే.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి

**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కెంటకీలోని జాన్‌బర్గ్ హైవేపై కారులో వెళ్తున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు ఈ ప్రమాదంలో మరణించగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. వీరు ముగ్గురూ హైదరాబాద్‌కు చెందినవారే. ఈ ప్రమాదంలో మహ్మద్ ఫైసల్, ఇషాముద్దీన్ అనే విద్యార్థులు మరణించగా..సయ్యద్‌ఫైసల్ అనే విద్యార్థి గాయపడ్డాడు. గాయపడిన విద్యార్థిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. అతడిని డిశ్చార్జ్ చేసినట్లు అక్కడ ఉన్న హైదరాబాదీ మిన్హాజ్ అఖ్తర్ తెలిపారు. విద్యార్థులు వెళ్తున్న కారు..ట్రాక్టర్ ట్రాలీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు విద్యార్థులు మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లినవారే. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల అంత్యక్రియల్ని అక్కడే ఇస్లాం సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.

## సిఐఎస్ఎఫ్ మోహరింపు ప్రతిపాదనకు నిరసనగా

# మే 1 నుంచి షిర్డీ ఆలయం నిరవధిక మూసివేత



**అహ్మద్‌నగర్, ఏప్రిల్ 27:** షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని మే 1 నుంచి నిరవధికంగా మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిఐఎస్ఎఫ్ దళాలతో ఆలయానికి భద్రత కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పరిశ్రమలు, మెట్రో స్టేషన్లు, విమానాశ్రయాల భద్రతకు ఉపయోగించే సిఐఎస్ఎఫ్‌ను ఆలయం దగ్గర మోహరించడం సరైంది కాదని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

నిరవధిక సమ్మెకు స్థానిక వ్యాపారులంతా మద్దతు తెలిపారని వారు వెల్లడించారు. అయితే, ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని వారు తెలిపారు. కేంద్ర నిఘా వర్గాలకు ఆలయ భద్రత విషయంలో ప్రమాద సంకేతాలున్నందునే సిఐఎస్ఎఫ్‌ను మోహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షిర్డీ ఆలయానికి మహారాష్ట్ర పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. మరోవైపు మెటల్ డిటెక్టర్లు, సిసిటివిలులాంటివాటితో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# కుప్పం టిడిపిలో ప్రక్షాళన షురూ

## లక్ష మెజారిటీ ధ్యేయంగా సంస్థాగత మార్పులు

## పాత సమన్వయ కమిటీ రద్దు

## 34మందితో కొత్త కమిటీ!!

**కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో తన సొంత పార్టీలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. సరిగ్గా ఏడాది సమయంలో జరిగే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబునాయుడుకు లక్ష మెజారిటీ సాధనే లక్ష్యంగా పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కుప్పం తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు చేపట్టారు. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న నియోజకవర్గ సమన్వయ కమిటీ స్థానంలో నూతన కమిటీని ఏర్పాటుచేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నూతన సమన్వయ కమిటీకి ఛైర్మన్‌గా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ వ్యవహరిస్తారు. అలాగే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా పిఎస్ మునిరత్నంను కొనసాగించారు. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా మాజీ ఎంఎసి ఛైర్మన్ ఆర్. చంద్రశేఖర్‌ను నియమించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాలకు చెందిన 31మందికి సమన్వయ కమిటీలో చోటు కల్పించారు. సమన్వయ కమిటీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, నేతలు త్రిలోక్, జీఎం రాజు, సాంబశివం, సత్యేంద్రశేఖర్, ప్రతాప్, రాఘవపాల్, డా॥ వెంకటేష్, మణి, జాకీర్, మండలాల పార్టీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, రాజకుమార్, ఆనందరెడ్డి, విశ్వనాథనాయుడు, టిఎం బాబు నాయుడులను నియమించారు. అలాగే జయరాంరెడ్డి, చంద్రశేఖర్, రవి, హేమాంబరగౌడ, మునస్వామి, మహ్మద్ రఫీ, ఎవి రవి, మహేంద్ర, రామచంద్ర, బేటప్పనాయుడు, ఉదయ్‌కుమార్, మాజీ ఎంపిపిలు అంజనేయరెడ్డి, చౌడప్ప, శాంతారాం, వెంకటేష్‌లకు కమిటీలో చోటు కల్పించారు. కుప్పం పట్టణానికి కోర్ కమిటీ : కుప్పం పట్టణంలో పార్టీ బలోపేతం కోసం కోర్ కమిటీని ఏర్పాటుచేశారు. సభ్యులుగా రాజ్‌కుమార్, ఆర్ముగం,కౌన్సిలర్లు సోమశేఖర్, జీఎమ్‌దాసు,సెల్వరాజ్, సురేష్, వేలు, జాకీర్, నేతలు ప్రతాప్, కన్నన్, సాంబశివం,డా॥ వెంకటేష్, త్రిలోక్‌లను నియమించారు. ఇదిలా ఉండగా పార్టీలో సమర్థత, సామాజిక సమతుల్యం కోసం పార్టీ పట్టణ, మండల కమిటీలు, అనుబంధ విభాగాల నాయకత్వాల్లో మార్పులు చేర్పులు చేసే అధికారాన్ని సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు కట్టబెట్టారు. కాగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నెలలో 15 రోజుల పాటు కుప్పంలోనే ఉండి పార్టీ వ్యవహారాలు పరిశీలిస్తారని తెలిసింది. లక్షే లక్ష్యం కార్యక్రమంతో జనంలోకి : 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు కుప్పంలో లక్ష మెజార్టీ సాధించేందుకు గాను పార్టీ ఇక్కడ క్షేత్రస్థాయిలో ప్రచారాలు చేయనున్నారు. ఇప్పటికే ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టిన తెదేపా శ్రేణులు ఈ కార్యక్రమం ముగిసాక మరలా నేరుగా ప్రజల వద్దకే వెళ్లబోతున్నారు. గతంలో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకై లక్షే లక్ష్యం కార్యక్రమంకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలో కీలకమైన సమన్వయ కమిటీలో ప్రక్షాళన చేసి పాత కొత్త నేతలతో నూతన కమిటీని నియమించడం పార్టీ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది.

# చట్టబద్ధతలేని సిపిఎస్‌పై న్యాయస్థానంలో సవాలు చేస్తాం

## ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ

**సచివాలయం, ఏప్రిల్27, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన వారంలోనే ఉద్యోగుల ప్రధాన సమస్యగా ఉన్న సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన సీఎం జగన్ నాలుగేళ్లు గడిచినా పరిష్కరించలేదని ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీపై ఎటువంటి స్పందన లేదన్నారు. చట్టబద్ధతలేని సీపీఎస్‌పై న్యాయస్థానంలో పోరాడతామన్నారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను కేవలం జీవో ద్వారానే అమలు చేస్తున్నారని ఎటువంటి చట్టం చేయలేదన్నారు. సీపీఎస్‌పై అవగాహన లేకుండా నాడు జగన్ నాడు సీపీఎస్ రద్దు హామీ ఇచ్చారని తాము భావించడం లేదని తెలిపారు. మూడేళ్లుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. సీపీఎస్ చట్టబద్ధతను హైకోర్టులో సవాలు చేస్తామని స్పష్టం చేశారు.



# నందవరం మోడల్ స్కూల్లో వార్డెన్ వ్యవహారంపై విచారణ

## - విచారణ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహావేశాలు

**మర్రిపాడు(నెల్లూరు), ఏప్రిల్27ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం నందవరం మోడల్ స్కూల్లో వసతిగృహవార్డెన్ వ్యవహారంపై గురువారం విచారణ జరిపారు. జిల్లా సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఇ.ఉషారాణి , నెల్లూరు డైట్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తో కూడిన అధికార బృందం విచారణ జరిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి మరో రెండురోజుల్లో ముగియనున్న నేపథ్యంలో అధికారులు తూతూ మంత్రంగా ఈ విచారణ జరపడం పట్ల విద్యాలయంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. నందవరం మోడల్ స్కూల్ వసతిగృహంలో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని తాను ఉంటున్న గదిలో బయటి వ్యక్తితో ఉండడంతో విద్యార్థులు సమాచారం అందించడంతో మర్రిపాడు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. డిసెంబరు 7న ఈ సంఘటన జరిగింది. సంఘటన జరిగిన నెల రోజుల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారులు కావలి డిప్యూటీ డిఇఒ సారథ్యంలో విచారణ జరిపారు. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో విద్యాలయంలో పనిచేసే ఉపాధ్యాయినిలు డ్యూటీలు వేసుకొని హాస్టల్ వార్డెన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల 10వతరగతి, ఇంటర్ పరీక్షలు పూర్తికావడంతో వందల సంఖ్యలో ఉన్న విద్యార్థులు ఇళ్లకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం 8,9 తరగతి చదువుతున్న 9మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఔట్‌సోర్సింగ్ విద్యార్థిని డిసెంబర్ 7నుంచి విధులకు దూరంగా ఉండడం ఆమె స్థానంలో తాత్కాలికంగా వార్డెన్‌ను ఎంపిక చేయడంలో తీవ్ర జాప్యం చేసినా సంబంధిత జిల్లా అధికారుల తీరుపై విద్యాలయ తల్లిదండ్రుల కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో నిరసనలు, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం ఉషారాణి నేతృత్వంలోని అధికారుల బృందం తూతూ మంత్రంగా విచారణ జరపడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా నిరసనలు, ఆ ందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ మోడల్‌స్కూల్స్, వసతిగృహాలపై ఒకటిరెండు రోజుల్లో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నందున అధికారులు ఈ తూతూ మంత్ర విచారణ సాగించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఒక కాంట్రాక్ట్ ఉద్యోగినికి జిల్లా అధికారులు వత్తాసుపలుకుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర దర్యాప్తుకు ఆదేశించి , విద్యాసంవత్సరం ప్రారంభంలోనైనా కొత్త వార్డెన్‌ను నియమించాలని విద్యాలయ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు , విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# పది మంది ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం

- ముందుజాగ్రత్తలు తీసుకోకుండా పర్యటించారు
- వారం ముందే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు
- ఇంటెలిజెన్స్ వైఫల్యం.. దంతెవాడ ఘటనలో తప్పిదాల ప్రభావం



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్:** చత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో మందుపాతర పేలుడు లో పది డిఆర్‌జీ పోలీసులు, ఒక డ్రైవర్ మృతి చెందిన ఘటనలో పోలీసుల వ్యూహంలో అనేక లోపాలు బయటకు వస్తున్నాయి. ముందు జాగ్రత్తలతో వ్యవహరించి ఉంటే ఇంతటి ప్రాణ నష్టం జరిగేది కాదని తెలుస్తోంది. పైగా సుమారు వారం రోజుల ముందుగానే మావోలు ప్రతీకారం తీర్చుకుంటామని, పోలీసులను మట్టుబెడతామని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులను అంతమొందించేందుకు పకడ్బందీగా వ్యవహరించడం పోలీసులను తమ ప్రాంతానికి రప్పించడం, మాటు వేసి మట్టుబెట్టడం మావోల వ్యూహంలో ఒక భాగం. ఇది కూంబింగ్ చేసే పోలీసులకు, ఇంటెలిజెన్స్ విభాగానికి స్పష్టంగా తెలుసు. గతంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. ముఖ్యంగా కచ్చా రోడ్లపై శక్తివంతమైన మందుపాతరలను ఉంచి పేల్చడం మవోయిస్ట్‌లకు అతి సులభమైన పని. దీనితో మావోలు సంచరించే ప్రాంతాల్లో తరచూ బాంబ్‌స్క్వాడ్ బృందాలు పర్యటించి మందుపాతరలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేస్తుంటారు. దంతెవాడ జిల్లా దర్భా ప్రాంతంలో మావోయిస్ట్‌లు సంచరిస్తున్నారని ఇంటెలిజెన్స్ విభాగానికి సమాచారం అందింది. దీనితో మంగళవారం సుమారు 200 మంది పోలీసులు దంతెవాడ నుంచి అక్కడికి బయలు దేరారు. బుధవారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో అరన్‌పూర్ కు ఏడు కిలోమీటర్ల దూరంలోని నహాడీ గ్రామం వద్ద మావోయిస్ట్‌లకు, కూం బింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు కాల్పులు జరిగాయి. అనంతరం అక్కడి నుంచి కొంతమంది పోలీసులు వెనుదిరిగారు. పది వాహనాల్లో సుమారు 70 మంది పోలీసులు తిరిగి దంతెవాడకు బయలుదేరారు. అయితే ఇదంతా మావోయిస్ట్‌లు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో వ్యవహరించి పోలీసులను అక్కడికి రప్పించారు. తిరుగు ప్రయాణంలో పది వాహనాలు వెళుతుండగా మూడవ వాహనం లక్ష్యంగా మావోయిస్ట్‌లు మందుపాతరను పేల్చారు. వ్యాన్ సుమారు పది అడుగులు పైకి లేచి తునాతునాకలై కిందకు పడింది. మందుపాతర ప్రభావానికి ఆ రోడ్డులో గొయ్యి ఏర్పడింది. వెనుక వస్తున్న వ్యానులోని పోలీసులు వెంటనే అప్రమత్తమై కాల్పులు ప్రారంభించారు. మావోల నుంచి కొద్దిసేపు కాల్పులు జరిగాయి. మందుపాతర పేలిన వ్యాన్‌లో ప్రయాణిస్తున్న డిఆర్‌జీ పోలీసులు పది మంది, డ్రైవర్ చనిపోయారు. సాధారణంగా మావోయిస్టుల కదలికలపై సమాచారం అందినప్పుడు ఇంటెలిజెన్స్ పోలీసులు అప్రమత్తమై నిర్ధారించుకునే ప్రయత్నం చేస్తారు. మావోలు పోలీసులను మట్టుబెట్టడానికి ఇలాంటి సమాచారం పోలీసులకు ఏదో ఒక మార్గంలో చేరవేస్తారు. ఒకేసారి రెండు వందల మంది పోలీసు బలగాలు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లినప్పుడు రోడ్డు మార్గాన్ని ముందుగానే పరీక్షిస్తారు. బాంబులను గుర్తించే స్క్వాడ్‌లు ముందుగా అక్కడికి చేరుకుంటాయి. రోడ్డు, కల్వర్టులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ముఖ్యంగా మావోల సమాచారం అందుకుని అక్కడికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ సమయంలో మావోయిస్ట్‌లు మాటు వేసి మట్టుబెట్టే అవకాశాలు అధికంగా ఉంటాయి. అయితే ఇలాంటి చర్యలను ఈసారి అధికారులు తీసుకోలేదని తెలుస్తోంది. గతంలో కూడా దంతెవాడలో సుమారు 21 మంది పోలీసులను మావోయిస్ట్‌లు ఇదే విధంగా ఎరవేసి మట్టుబెట్టారు. ఈ ఘటన తరువాత పోలీసులు అప్రమత్తతతో వ్యవహరించే వారు. అయితే ఈసారి ఎందుకు వ్యవహరించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# అమెరికా నుంచి ఏలూరు చేరిన సాయేష్ మృతదేహం

**ప్రభాతవార్త-ఏలూరు** అమెరికాలో జరిగిన దుండగుల కాల్పుల్లో మృతి చెందిన వీర సాయేష్ మృతదేహం వారం రోజుల అనంతరం ఏలూరులోని స్వగృహానికి చేరుకుంది. ఎప్పుడెప్పుడు తమ కుమారుడి మృతదేహం ఏలూరు చేరుకుంటుందా అని ఎదురుచూస్తున్న కుటుంబీకులు సాయేష్ మృతదేహం చూసేసరికి



శోకసంద్రంలో మునిగిపోయారు. అదే విధంగా సాయేష్ మృతిపై ఆ ప్రాంతమంతా దుఖంలో మునిగిపోవడంతో ఆ సన్నివేశం చూసిన వారి కంట కన్నీరు చమర్చాయి. ఏలూరు నగరంలోని అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన వీర సాయేష్ (24) కుటుంబ సభ్యుల కోరిక మేరకు 2021వ సంవత్సరం నవంబర్ నెలలో ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్ళాడు. అక్కడ క్లీవ్లాండ్ యూనివర్శిటీలో తన విద్యను కొనసాగిస్తూ ఒహాయోలోని ఫ్రాంక్లింటన్ 1000 వెస్ట్ బ్రాడ్ స్ట్రీట్‌లోని షెల్ గ్యాస్ స్టేషన్‌లో పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నాడు. ఈ తరుణంలో ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి 12.50 గంటలకు కొందరు దుండగులు దోపిడీకి పాల్పడేందుకు ప్రయత్నించగా విధి నిర్వహణలో వున్న సాయేష్ దానిని అడ్డుకున్నాడు. దీంతో వెంటనే దుండగులు తమ వెంట తెచ్చుకున్న పిస్టల్‌తో కాల్పులు జరపగా సాయేష్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోయాడు. అయితే సాయేష్ తండ్రి ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు సాయేష్ బ్యాంకులో రూ.30 లక్షలు విద్యా రుణం పొంది ఉన్నత చదువుల కోసం అమెరికా దేశానికి వెళ్ళాడు. మరో రెండు నెలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉన్నత ఉద్యోగంలో స్థిరపడి కొడుకు ప్రయోజకుడై తిరిగి వస్తాడనుకుని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి నిరాశే మిగిలింది. మరో రెండు వారాల్లో ఉద్యోగం మానివేయాలనుకునే సాయేష్‌ను అంతలోనే మృత్యువు కభళించిందని కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించడం అందరినీ కంటతడి పెట్టించింది. అమెరికా దేశం రాయబార కార్యాలయం నుండి అన్ని అనుమతులు పొందిన పిదప 27వ తేదీ ఉదయం హైదరాబాద్‌కు సాయేష్ మృతదేహాన్ని తరలించారు. అక్కడ ఎయిర్‌పోర్టులో కుటుంబ సభ్యులకు అధికారిక అనుమతులు తీసుకుని సాయేష్ మృతదేహాన్ని అప్పగించడంతో గురువారం సాయంత్రం మృతదేహాన్ని ఏలూరు నగరంలోని అశోక్‌నగర్‌లో గల స్వగృహానికి తరలించారు. సాయేష్ అంత్యక్రియలు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బంధువుల సందర్శనార్థం సాయేష్ మృతదేహాన్ని గురువారం ఏలూరులోని స్వగృహంలో వుంచి శుక్రవారం అంతిమ సంస్కారాలకు పాలకొల్లు తీసుకువెళతారు.

# ఎన్నికలు ప్రజలవి, వారిదే నిర్ణయమన్న లింకన్ మాటలు నిజంగా గొప్పవి

## - అందుకే పాలనపై జనం అసంతృప్తి

## అన్ని రాజకీయ పక్షాలపై ద్వేషంగా మారకూడదు

**విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** దేశంలోని గాని ఏదైనా రాష్ట్రంలో గాని ప్రజా ప్రభుత్వాల పాలనపై అసంతృప్తి పెల్లుబికినప్పుడు జనం రాజకీయాలపైన రాజకీయ పక్షాలపైన విరుచుకుపడుతుంటారు. సరైన పరిపాలన అందించలేని ఆయా పాలకపక్షాలపై ప్రజలు నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామిక హక్కు కాని కొన్ని సందర్భాల్లో జనం మొత్తంగా రాజకీయాలను రాజకీయపార్టీను దుయ్యబడుతూ ప్రజాస్వామ్యానికి పార్టీల వల్లే కీడు జరుగుతున్నట్లు మాట్లాడడం అభిలషణీయం కాదు రాజకీయ పార్టీల ఉనికి ప్రజలాదరణ మద్దతుపై ఆధారపడి ఉంటుంది. ఓటర్లే నాయకులను లేదా ప్రజా ప్రతినిధులను (చట్టసభల సభ్యులను) ఎన్నుకుంటారు ఎన్నికల ప్ర క్రియ ప్రజలకు తమకు నచ్చిన పార్టీలను నేతలను గద్దెనెక్కించానికి చక్కటి అవకాశం ఇస్తోంది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఓటర్లకు ఎనలేని అధికారాలు అందిస్తున్నాయి. కొన్ని శతాబ్దాలుగా ప్రపంచంలో ఉన్న పరిస్థితులను బట్టి అనేక రాజకీయపక్షాలు అధికారం కోసం పోటీపడే బహుళపక్ష ప్రజాస్వామ్యం అవసరం ఇంకా ఉంది. పార్టీ రహిత ప్రజాస్వామ్యం మెరుగైనదని ప్రఖ్యాత రాడికల హ్యూమనిస్టు ఎంఎన్‌రాయ్ వాదించినా ఇప్పటికిప్పుడు పార్టీలు లేన ప్రజాస్వామ్యం వ్యవస్థలో సైతం సాధ్యం కాదు, శాంతియుత పద్ధతిలో పాలకపక్షాలను మార్చడానికి ప్రజలకు రాజ్యాంగం అవకాశం కల్పించింది. ఎలాంటి హింసకు ఆస్కారం లేకుండా దేశంలో ఆరో లోక్‌సభ ఎన్నికల్లో (1977) ప్రజలు సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న పాలకపార్టీని (భారత జాతీయ కాంగ్రెస్) అధికారం నుంచి తొలగించి కొత్త

## ఎంపి విజయసాయిరెడ్డి

రాజకీయపక్షానికి (జనతాపార్టీ) అవకాశం కల్పించారు. కొత్త రాజకీయపక్షం అంతర్గత కీచులాటలతో హస్తినలో ప్రభుత్వం నడపలేక మూడు సంవత్సరాల లోపే కుప్పకూలిపోయింది. దీంతో అగ్రహించిన భారత ఓటర్లు 1980లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీకే అధికారం కట్టబెట్టారు.




1956 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఓడించిన జనం కొత్త ప్రాంతీయ పక్షానికి అధికారం అప్పగించారు. అప్పటినుంచి ఏపీలో రెండు ప్రధాన పార్టీ మధ్య ఎన్నికల ద్వారా అధికారం కోసం పోటీ జరుగుతోంది. ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించేది రాజకీయపక్షాలే ? అన్ని ప్రాంతాల్లోనూ జాతీయ పక్షాలకు పోటీగా ప్రాంతీయ రాజ కీయ పార్టీలు బల పడుతూ అవి స్థానిక ప్రజల ఆకాంక్షలకు తగి నట్టు పరిపాలన అంది స్తున్నాయి. ఫలితంగా దాదాపు ప్రతి రాష్ట్రం లోనూ ఐదేళ్లకో పదేళ్లకో, పదిహేనేళ్లకో లేదా 20ఏళ్లకో అధికారం ఒక పార్టీ నుంచి మరో పార్టీ చేతుల్లోకి ప్రశాంతంగా బదిలీ అవుతోంది. వివిధ రాజకీయపక్షాలకు తమకంటూ సొంత అజెండా కార్యక్రమాలు, రాజకీయ సిద్ధాంతాలు ఎన్నికల ప్రణాళిక ఉన్న కారణంగా ప్రజలకు ప్రతి ఎన్నికల్లోనూ ప్రత్యామ్నాయాలు కనిపిస్తున్నాయి. అధికారం తేదా పరిపాలన లేన గమ్యం చేరడానికి రాజకీయపక్షాలే ప్రధానరహదారులుగా ప్రజలకు ఉపకరిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అంటే వారు స్వయంగా తమను తాము పరిపాలించుకోలేరు. కావున ప్రభుత్వ వ్యవస్థను నడిపే ప్రజా ప్రతినిధులను ఎంపికచేసి చట్టసభలకు పంపిస్తారు. ప్రజా ప్రతినిధులు రాజకీయ పక్షాల ప్రతినిధులుగా గాక స్వతంత్ర అభ్యర్థులుగా గెలిస్తే అంతా గందరగోళం అవుతుందనే అంచనాతోనే ఓటర్లు 95శాతానికి పైగా నియోజకవర్గాల్లో పార్టీల టికెట్‌పై పోటీకి దిగే అభ్యర్థులనే గెలిపిస్తున్నారు. మొదటి వరకూ జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో గెలిచే స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య విపరీతంగా తగ్గిపోయింది 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఏ ఒక్కరూ గెలవలేదు. ఎన్నికల ప్రక్రియ ద్వారా నడిచే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకు రాజకీయాలకు కీలక ప్రాధాన్యం ఉంది రాజకీయలు పార్టీ నాణ్యత పెరగాలని ప్రజలు కోరుకుంటూ ఆ మేరకు ఒత్తిడి తీసుకురావాలేగాని రాజకీయపక్షాలు లేని పరిస్థితిని కోరుకోకూడదు అందుకే అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ (1809-1885) దాదాపు రెండు శతాబ్ధాల క్రితమే ఎన్నికలకు ఉన్న ప్రాధాన్యంపై మాట్లాడుతూ ఎన్నికలు ప్రతిబింబిస్తాయి. చలిమంట ముందు వారు శరీరం వెనుక భాగానికి మంట తగిలేలా కూర్చుని వీపులు కాల్చుకోవాలని నిర్ణయించుకుంటే కాలిన గాయాలతో వారు కూరోచ్చవాల్సి ఉంటుంది అంటూ వ్యాఖ్యానించారు.

# వైఎస్ జగన్‌లో కనిపిస్తున్న కొత్తదనం

## - క్యాడర్‌లో పెరుగుతున్న జోష్ - రెండు గంటలకుపైగా నేతలతో భేటి

## - సమస్యలను శ్రద్ధగా ఆలకించిన సిఎం - అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలో కొత్తదనం కనిపిస్తోంది. గతంతో పోల్చుకుంటే మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇక నుంచి వైసీపీ క్యాడర్‌లో జోష్ నింపే విధంగా వారితో మమేకమై పనిచేసేటట్లు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీ కీలక నేతలే కాకుండా ద్వితీయ, జిల్లా స్థాయి నాయకుల సమస్యలను, వారి సూచనలను సీఎం ఓపికగా వింటుండటం విశేషంగా పార్టీ శ్రేయోభిలాషులు చెబుతున్నారు. ముఖ్యమైన సమస్యలను స్థానిక నేతలు లేవనెత్తినప్పుడు జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులకు అక్కడికక్కడే సీఎం ఆదేశాలు ఇస్తున్నారు. రాష్ట్రస్థాయిలో చేయాల్సిన పనులు ఉంటే తన ద్వారా ఫాలోఅప్ చేయాలని తన పిఎలకు, పిఎస్‌లకు చకచక సీఎం ఆదేశాలు ఇవ్వడం చర్చనీయంశగా మారింది. ఇందుకు ఉదాహరణ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలలో బుధవారం జరిగిన సీఎం పర్యటనే ఇందుకు ఉదాహరణగా పార్టీ వర్గీయులు చెబుతున్నారు. నార్పలలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి వారి ఖాతాలకు డబ్బులు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం పాల్గొని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం చేసిన పథకాలను వివరంగా వివరించి వారిని ఆకట్టుకునే విధంగా సీఎం మాట్లాడటం గమనార్హం. బహిరంగ సభ ముగిసిన తర్వాత హెలీప్యాడ్ వద్ద జిల్లా స్థాయి నాయకులతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు, ఇతర ముఖ్యమైన నాయకులతో దాదాపు 2 గంటలకుపైగానే సీఎం ఓపికగా మాట్లాడి వారి సమస్యలు విని పార్టీ బలోపేతం కోసం వారి సూచనలు విని, వారి భుజం తట్టి సీఎం చక్కగా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. సీఎం మాట్లాడిన తీరుతో వైసీపీ నాయకులు ఆనందానికి గురవుతున్నారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ కొనసాగిస్తే పార్టీ నాయకుల్లో జోష్ మరింత పెరుగుతుందని అభిప్రాయ పడుతున్నారు. నార్పల హెలీప్యాడ్ వద్ద ప్రత్యేకంగా వేసిన టెంటులో పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతో బొకేలను స్వీకరించి వారు మనస్సు విప్పి మాట్లాడే విధంగా సీఎం అవకాశం కల్పించారు. కేవలం ఫోటోలకే ఫోజులు ఇవ్వకుండా ప్రతి ఒక్కరితో రెండు మూడు నిమిషాలు టైం కేటాయించిన వారు కూడా ఉన్నారు. నార్పలలోనే దాదాపు 180 నుంచి 200 దాకా ద్వితీయ శ్రేణి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు సీఎంను కలుసుకోవడం విశేషం. మొదట్లో ముందుగా 120 మందికి మాత్రమే పాసులు ఇచ్చినప్పటికీ చివరకు ఆ పాసుల సంఖ్య 200లకు చేరినట్లు తెలియవచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతమితోపాటు, ఆర్డిఓ కూడా అర్జీ దారుల సమస్యలను బట్టి కూడా చివరి నిమిషంలో పాసులు తీసుకుని సీఎంను కలిసిన వారు కూడా ఉన్నారు. మొదట్లో శింగనమల నియోజకవర్గం వారికి మాత్రమే సీఎంను కలిసే విధంగా ఏర్పాటు చేశారు. అయితే చివరకు ఇతర నియోజకవర్గాలకు చెందిన క్రియాశీలక నాయకులు, ఇతర ముఖ్యులు కూడా సీఎంను కలిసేందుకు పాసులు ఇవ్వాల్సి వచ్చింది. శింగనమలతోపాటు అనంతపురం, తాడిపత్రి, రాప్తాడు, గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన వారు సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గం వారే ఎక్కువ మంది సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. కొంత మంది సీఎం రిలీఫ్ ఫండ్, ఇతర ఆరోగ్య సమస్యలు, సామాజిక సమస్యలపైన దాదాపు 30 మంది సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. సీఎంను కలిసేందుకు పాసులు తీసుకున్న ద్వితీయ శ్రేణి, జిల్లాస్థాయి నాయకుల్లో మెజార్టీ సంఖ్య ఎలాంటి అర్జీలు లేకుండా అభిమానంతో సీఎంను కలవడానికి వచ్చి సీఎంతో చక్కగా మాట్లాడి సంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. సీఎంకు తమ అభిప్రాయాలను మనస్సు విప్పి చెప్పేందుకు అవకాశం రావడంతో వారి ఆనందానికి హద్దులు లేవని ఓ ప్రజాప్రతినిధి అభిప్రాయ పడ్డారు. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులైతే మరింత చొరవ తీసుకుని ఇక ఎలక్షన్స్ వన్ ఇయర్ మాత్రమే ఉన్నాయి, ఇక నుంచి మీరు జనంలో ఉండాలని, పార్టీ క్యాడర్‌ను ఎక్కువగా కలుసుకోవాలని సీఎం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలియవచ్చి ంది. మరికొందరైతే దివంగత నేత వైఎస్ఆర్ తరహాలో రచ్చబండ లాంటి కార్యక్రమాన్ని ఏదో ఒక పేరుతో చేపడితే బాగుంటుందని సూచనలు చేసినట్లు తెలిసింది. కొందరైతే మధ్యలో నిలిచిపోయిన హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చొరవ చూపాలని కూడా విన్నవించినట్లు తెలిసింది. రాబోయే ఎన్నికల్లో స్థానికేతరులకు టికెట్లు ఇవ్వకుండా స్థానికులకే టికెట్టు ఇవ్వాలని కొందరు విన్నవించుకున్నట్లు సమాచారం. నార్పల సభలో పార్టీ నాయకులను కలుసుకునేందుకు రెండు గంటల సేపు వెచ్చించినట్లే ప్రతి నియోజకవర్గంలోని కింది స్థాయి ముఖ్య నాయకులు క్రియాశీలక కార్యకర్తలను రాబోయే రోజుల్లో కలుసుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడితే వైసీపీ క్యాడర్‌కు గ్రామీణ స్థాయిలో కూడా మరింత జోష్ పెరుగుతుందని సీఎం జగన్‌కు నార్పల పర్యటనలో పార్టీ ముఖ్యులు, శ్రేయోభిలాషులు సూచించినట్లు తెలియవచ్చింది.



# ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మలికాగర్గ్

**ఒంగోలు క్రైమ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లాలో వరుస ఇళ్ల చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలను ప్రకాశం జిల్లా పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7.70లక్షల విలువ చేసే వస్తువులను రికవరీ చేసినట్లు తెలిపారు. గురువారం ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మలికాగర్గ్ మాట్లాడుతూ ఒంగోలులోని రెండు గృహాలలో, బాపట్ల తదితర ప్రాంతాలలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు




రాజమండ్రికి చెందిన బాలంగి సురేష్, గుంటూరుకు చెందిన మరి రవికుమార్, గుంటూరుకు చెందిన మరో నిందితుడు కే.అజయ్‌లను ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఒంగోలు గాంధీ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర పై ముగ్గురు నిందితులను ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరి విలువ రూ.7.70లక్షలుగాఎస్పీ వివరించారు. పై ముగ్గురు నిందితులు ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో లక్ష రూపాయలు విలువైన రెండు లాప్‌ట్యాప్‌లు, ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో 23 వెండి ఆబరణాలు, సుమారు నాలుగు కిలోల వెండి, 15 గ్రాముల బంగారు గొలుసు 20 గ్రాముల బంగారు హారము, ఐఫోన్, రిస్ట్ వాచ్ వస్తువులను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలపై వస్తున్న ఫిర్యాదుల మేరకు ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాల మేరకు క్రైమ్ ఏఎస్పీ శ్రీధర్‌బాబు సూచనల మేరకు ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు ఆధ్వర్యంలో ఒంగోలు సీఐ టి.వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఎస్సై మురళీ వారి సిబ్బందితో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలకు చెక్ పెట్టారు. పై ముగ్గురు దొంగలు ఒంగోలు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు ఆయా స్టేషన్ల పరిదిలో సదరు నిందితుల అరెస్టులో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు.

# బండారు రామారావు సతీమణి మృతి

## - పలువురి సంతాపం

**అద్దంకి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** అభినవ హరిశ్చంద్రునిగా పేరు గాంచి, అద్దంకికే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బండారు రామారావు తెలుగు నాటక అభిమానులకు, ప్రజలకు సుపరిచుతులు. ఆయన సతీమణి బండారు సుశీల కూడ నాటక రంగంలో చంద్రమతి పాత్రలో తనదైన శైలిలో నటించి, అభినవ చంద్రమతిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. బండారు సుశీల(87) గురువారం సాయంత్రం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం మండలం రేపాల గ్రామంలో తుదిశ్వాస విడిచారు. రామారావు మృతి అనంతరం ఈమె నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెం మండలం రేపాల గ్రామంలో ఉంటున్నారు. ఈమె బండారు రామారావు సతీమణి కావడం ఒక గుర్తింపు అయితే అభినవ చంద్రమతిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగా, మరొ నాటకరంగ కళాకారుడు రేబాల రమణ గారికి అక్క కావడం మరో గుర్తింపు. ఈమె చంద్రమతి పాత్రలో దేశంలోనే కొన్ని వేల ప్రదర్శనలు ఇచ్చి అవార్డు, రివార్డులు అందుకొంది. గత నెలలో తెనాలి నాటక సంఘం వారు ఉగాది సందర్భంగా బండారు సుశీలను ప్రత్యేకంగా ఉగాది పురస్కారం అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈమె మృతితో నాటక రంగ అభిమానులను కళాకారులు, అద్దంకి బండారు బ్రదర్స్,సంతాపాన్ని తెలియజేశారు.

# శింగవరంలో విషపూరిత ఆహారం తిని 13 మందికి అస్వస్థత

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు జిల్లాలోని సింగవరం గ్రామంలో విషపూరిత ఆహారం తిని 13 మంది తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో సింగవరం గ్రామంలో సుమారు 170 మంది యానాది కులస్తులు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వీరందరూ జిల్లాలో ఎక్కడ కూలి పనులు వుంటే అక్కడ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో ఈ నెల 26వ తేదీన భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో కూలి పనులకు వెళ్ళిన కొందరు ఒక శుభకార్యంలో మిగిలిన బిర్యాని తెచ్చుకుని గురువారం తిన్నారు. అయితే వేసవికాలం కావడంతో బిర్యాని విషపూరితమై 10 మంది బాలలు, గర్భిణీ, ఇరువురు వృద్ధులకు వాంతులై అస్వస్థతకు గురికావడంతో సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వారందరినీ ఏలూరులోని జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిని పరీక్షించిన వైద్యులు వారి ఆరోగ్యం నిలకడగానే వుందని ఎటువంటి ప్రాణభయం లేదని చెప్పారు. కాగా సమాచారం అందుకున్న ఏలూరు ఆర్‌డిఓ. పెంచల్ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి ఆశ లు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని అస్వస్థతకు గురైన వారిని పరామర్శించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వారందరూ కోలుకునే వరకు ప్రత్యేక దృష్టి వహించాలని వైద్యులకు ఆదేశించారు. అనంతరం డిఎంహెచ్ఓ. ఆశ సింగవరం గ్రామానికి చేరుకుని అస్వస్థతకు గురైన వారి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ప్రభాతవార్త ప్రతినిధి'తో మాట్లాడుతూ అస్వస్థతకు గురైన వ్యక్తులంతా కూలి పనులు చేసుకుని జీవించే వారన్నారు. వీరికి నిల్వ వుంచిన బిర్యాని తినడం వల్ల ఆహారం విషపూరితమైందన్నారు. రోగులందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా సింగవరం గ్రామంలో ఇంటింటి వైద్య సర్వే ప్రారంభించడంతో పాటు నిరంతర పర్యవేక్షణ క్రింద మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసి అక్కడ వుండే వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ నిల్వ వున్న ఆహారం తిని అనారోగ్యానికి గురికావద్దని డిఎంహెచ్ఓ ఆశ సూచించారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎంజెఎస్ వ్యావస్థాపక అధ్యక్షుడు చేవూరి సురేంద్ర

# నిజమైన దళిత ద్రోహి సిఎం జగన్!

## -ఎంజెఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు చేవూరి సురేంద్ర

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి వారు అన్ని రకాలుగా నష్టపోయేలా చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే..నిజమైన దళిత ద్రోహి అని మహాజన సైన్యం(ఎంజెఎస్) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు చేవూరి సురేంద్ర స్పష్టం చేశారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 2019లో ఎవరైతే దళితులు ఉన్నారో..వారి ఓట్లతో గద్దెనెక్కి,ఆ దళితులపైనే దాడులు చేస్తూ,శిరోముండనాలు చేయిస్తూ,చంపేసి డోర్ డెలివరీలు చేస్తూ,దళితులపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్న వైసిపి ప్రభుత్వం దళిత ద్రోహన్నారు.గత టిడిపి పాలనలో దళితులకు 27 సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కార్లు,జేసిబిలు,ట్రాక్టర్లను అందచేసిందన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,అలాగే అంబేద్కర్ విదేశీ విద్య ఇలా ఎన్నో పథకాలను దళితులకు చంద్రబాబు నాయుడు అందిస్తే..నేడు ఇప్పటి సిఎం జగన్ వాటన్నింటికీ తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. ఈయన పాలనలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీలను మోసం చేశారన్నారు.రాష్ట్రంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై దళిత మేథావులైన ఆదిమూలపు సురేష్,మేరుగు నాగార్జున,జూపూడి ప్రభాకర్‌రావు లాంటి వారు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

# ఇంద్రకీలాద్రిపై ఆమోదించిన కీలక తీర్మానాలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 27, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం ఆలయ పాలక మండలి మరియు ఆలయ ఈవో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్, కర్నాటి రాంబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 2024 మార్చి 31 సంవత్సర కాలపరిమితికి ఇంద్రకీలాద్రి ఆలయం, ఉపాలయాలు, దత్తత దేవాలయాలలో ప్రతి నిత్యం పండుగలు పర్వదినాల్లో మామిడాకులు, తోరణాలు అలంకరణ నిమిత్తం సీల్డు టెండర్లు ఆహ్వానం మరియు కొండపైకి మరియు కనకదుర్గానగర్ లోనికి వచ్చు వాహనాలకు హెచ్చుగా రూ.1,58,99,999/-లకు కోట్ చేసిన పివిఎల్ దేవికి టోల్ గేటు టెండరు ఆమోదం, అమ్మవారి దేవస్థాన ప్రాంతములో కృష్ణాజిల్లా మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యుచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ - విజయ డైరి వారి ఉత్పత్తులు అమ్మకొనుస్టాల్ కేటాయింపు తీర్మాన ఆమోదం, కేశఖండన విభాగంలో విధులు పని చేయుచున్న గుండిమెడ శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు మృతిచెందిన కారణంగా వారి స్థానములో వారి కుమారునికి రెమ్యునరేషన్ బార్బర్‌గా భృతి కల్పన తీర్మాన ఆమోదం, ఆర్థిక సంవత్సరంలో ఆలయ మరియు అన్నదానం సంబంధించి ఆదాయవ్యయాల పరిశీలన తీర్మాన ఆమోదం మరియు దేవస్థానం నిర్వాహించే శ్రీ కనకదుర్గప్రభ పత్రిక ధర రూ.15/- నుండి రూ.25/-కు పెంపుదల కొరకు తీర్మానం అజెండాలో ఆమోదం తెలియచేయ డమైనది. ఎజెండాలో తెలిపిన ఆమోదాలు గాక భక్తజన దర్బార్ ప్రతి నెలా రెండవ గురువారం నిర్వహించాలని, వేసవి తాపం దృష్ట్యా భక్తులకు మజ్జిగ పంపిణీ, అలాగే పొంగళ్ల షెడ్డు కొండపై ఉన్న విధంగానే కొండ దిగువన ఏర్పాటుకు నిర్ణయించడమైనదని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు.

# సిఎం కాన్వాయ్ ఆపి అర్జీ ఇచ్చిన వికలాంగురాలికి భరోసా కల్పించిన కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నార్పల సభకు హాజరవుతున్న సమయంలో కాన్వాయ్ ఆపి తన సమస్యను విన్నవించుకున్న ఆదినారాయణమ్మ అనే మహిళకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి హామి ఇచ్చారు. యల్లనూరు మండలం దంతలపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణమ్మ ఆమె భర్త రామశివకర్‌రెడ్డి గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. జిల్లా



కలెక్టర్ 20 నిమిషాల పాటు ఓపిగ్గా వారి సమస్యను విన్నారు. నడవలేని స్థితిలో వున్న ఆదినారాయణమ్మకు మూడు చక్రాల మోటర్ వాహనాన్ని అందిస్తామన్నారు. క ంటి వెలుగు ద్వారా పరీక్షలు చేయించి అవసరమైతే ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. కడప జిల్లాలో నివసిస్తున్న కూతురికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహకారం అందించేలా చూస్తామన్నారు. ఆరేళ్ల మనవడికి హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. మనవరాలి బిటెక్ చదువు సాఫీగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడి రసూల్, పాల్గొన్నారు.

# బిసిల సంక్షేమానికి కట్టుబడిన తెలంగాణ దేశానికే ఆదర్శం

- బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్
- ప్రభుత్వపరంగా ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, తెలంగాణ సగర సంఘం, రాష్ట్ర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రభుత్వపరంగా ఘనంగా జరిగిన దివి నుండి భువికి కఠోరదీక్షతో గంగను తీసుకువచ్చిన భగీరథ మహర్షి జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మరో ముఖ్యఅతిథి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, విశిష్ట అతిథులు ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ సగర సంఘం-రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, కోశాధికారి నలుబారి భిక్షపతిసగర, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ తదితర అతిథులతో కలిసి శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా బిసిల సంక్షేమానికి కట్టుబడి యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిసిల విద్యకోసం 310 బిసి గురుకులాలను నిర్వహిస్తున్నట్లు, బిసిల ఆత్మగౌరవం కోసం వేలకోట్ల విలువైన కోకాపేట, ఉప్పల్ భగాయత్ ప్రాంతాల్లో 41 కులసంఘాలకు 87.3 ఎకరాల్లో 95 కోట్లతో ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్నామని గుర్తుచేశారు. భగీరథ వారసులైన సగరులకు సైతం కోకాపేటలో రెండెకరాల భూమి, ఆత్మగౌరవ భవన నిర్మాణానకి రెండుకోట్ల నిధులను వెచ్చించామన్నారు. నాడు దివి నుండి గంగను భువికి శ్రీ భగీరథ మహర్షి రప్పిస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ అపరభగీరథుడై నేడు పైనపారుతున్న గోదావరిని కాళేశ్వరంతో పైకి ఉరకలెక్కించి తెలంగాణలోని ప్రతీ పంటపొలానికి నీరందిస్తున్నారన్నారు. అంతేకాక రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పైపులైన్ల ద్వారా సురక్షిత తాగునీరంధించే అత్యుత్తమ కార్యక్రమానికి మిషన్ భగీరథ పేరు పెట్టుకున్నామని కమలాకర్ తెలిపారు.

తెలంగాణ సగర సంఘం అధ్యక్షుడు శేఖర సగర సభాధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న మరో ముఖ్యఅతిథి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సగరులు తమ కుల వృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికిపుచ్చుకొని తదనుగుణంగా మేళ వించుకోవడంతోపాటు తమ పిల్లలను అత్యున్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. సగరులు, బిసిల అన్నిరంగాల్లో అభ్యున్నతి, సమస్యల పరిష్కారం మిలిటెంట్ రీతిలో సంఘటితంగా ఉద్యమించి పోరాడితేనే సుసాధ్యమవుతుందన్నారు. ప్రపంచంలో సగరులు లేనిదే నిర్మాణ, చారిత్రాత్మక కట్టడాలు, తదితర అభ్యున్నతిరంగాలే లేవని ఆర్.కృష్ణయ్య స్పష్టం చేస్తూ భగీరథ జయంతి సందర్భంగా సగరులకు శుభాకాంక్షలు తెలిపారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ప్రభుత్వం ఎందరో మహనీయుల, వైతాళికుల జయంతి వర్ధంతులను ప్రభుత్వపరంగా నిర్వహిస్తూ వారి సేవలను, చరిత్రను నేటి, రానున్నతరాలకు అందిస్తోందన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పలువురు మహనీయులకు చేస్తున్న గౌరవాన్ని అభినందిస్తూ సచివాలయానికి సమీపంలో రెండు ఎకరాల్లో భగీరథ మహర్షి భారీవిగ్రహాన్ని ఏర్పాటుచేసి స్మృతివనాన్ని నిర్మించాలని, కేంద్ర రాష్ట్ర ప్రైవేట్ సంస్థలతోపాటు ప్రజానీకానికి భవనాలు నిర్మించి ఇస్తున్న సగరులకు ఉండడానికి ఇల్లే కరువైందని వాపోయారు. అల్లం నారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో అత్యున్నతస్థాయికి చేరాలంటే కేవలం ఒక్కటే మార్గమని, అది విద్యతోనే సాధ్యమని, ప్రతీఒక్కరూ విద్యావంతులై ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. .



భగీరథ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, శేఖర సగర, ఆర్,కృష్ణయ్య, వకుళాభరణం, జాజులశ్రీనివాస్‌గౌడ్, అల్లంనారాయణ, హరికిషన్ తదితర సగర నాయకులు

# కొత్తగా నెట్, సెట్ అర్హులందరికీ డిఎల్ పోస్టులకు అవకాశమివ్వాలి

## విద్యామంత్రి సబితకు ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)తోపాటు స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్) అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ పోస్టులకు అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. డీఎల్ పోస్టులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఏఐఎస్ఎఫ్ నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, నాయకులు చైతన్య యాదవ్, శివ, కళ్యాణ్ వీరాస్వామి తదితరులు గురవారం మంత్రి సబితను కలిసి విజ్ఞప్తి చేశారు. కొత్తగా సెట్, నెట్ అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. గురుకుల నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు నెట్, సెట్ పరీక్షలను రాశారని ఏఐఎస్ఎఫ్ నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నెట్; సెట్‌కు సంబంధించిన ఫలితాలు కూడా గురుకుల నోటిఫికేషన్ కంటే ముందే వచ్చాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు గుర్తు చేశారు. కాబట్టి దరఖాస్తులో మార్పులు చేసి నూతనంగా నెట్, సెట్ క్వాలిఫై అయిన ప్రతి ఒక్కరికీ డీఎల్ పోస్టుకు అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. నూతనంగా నెట్, సెట్ అర్హత కలిగిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు వారికి కూడా అవకాశం కల్పించాలని కోరినట్టు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. సమస్యపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించి గురుకుల అధికారులకు ఫోన్ చేసి నూతనంగా క్వాలిఫై అయిన ప్రతి ఒక్కరికి డీఎల్‌కు అవకాశం కల్పిం చాలని.. నిరుద్యోగులు ఎవరూ కూడా నష్టపోకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారని లక్ష్మణ్ తెలిపారు.

# కుప్పంలో గెలిచిన చంద్రబాబు హామీలు గాలికి వదిలేశారు

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - జన్మభూమి కమిటీలు దోచుకున్నాయి



**శాంతిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** కుప్పంలో గెలిచిన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని రాష్ట్ర అటవీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. గురువారం మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న జన్మభూమి కమిటీలు దోచుకున్నాయని, పేదలకు న్యాయం జరగలేదన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందించారన్నారు. ఎన్నికల హామీల్లో 98.44శాతం నెరవేర్చారన్నారు. 2014 ఎన్నికల్లో రుణమాఫీ పేరిట చంద్రబాబు మహిళలను మోసగించి పది వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మహిళలకు సిఎం జగన్ నాలుగు వాయిదాల్లో 26వేల కోట్లు మహిళలకు చెల్లిస్తున్నామన్నారు. ఓటు లేని పిల్లల కోసం కూడా అమ్మఒడి, వసతి, విద్యా దీవెన , నాడు - నేడు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వస్కూల్లో 40వేల మంది సిబ్బందిని నియమించారన్నారు. రైతుల కోసం 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేశామన్నారు. పేదరికమే కొలబద్దగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కుప్పంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని స్థానిక ఎన్నికల్లో వైకాపాకు పట్టం కట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో భరతను గెలిపిస్తే మంత్రి చేస్తామని ఇప్పటికే సిఎం హామీ ఇచ్చారన్నారు. అంతకుముందు సొన్నేగానిపల్లిలో గ్రామ సచివాలయంను ప్రారంభించారు. అనంతరం జడ్పీలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబీకులు 42మందికి కారుణ్య నియామక పత్రాలను అందించారు. అనంతరామండలంలోని కర్లగట్టలో వెలసిన శ్రీ ధర్మరాజుల స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు చేయిస్తామన్నారు.అంతకుముందు శాంతిపురంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ కలెక్షన్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా భవిష్యత్తులో రైతుల పంటలను గ్రేడింగ్ చేసి మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధరలు కల్పిస్తామని డిఆర్‌డిఎ పిడి తులసి మంత్రికి వివరించారు. అనంతరం చౌడంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయంకు వెళ్లి పట్టు వస్త్రాలను మంత్రి సమర్పించారు. అనంతరం జడ్పీటిసి కోదండరెడ్డి నివాసంలో అల్పాహారం తీసుకున్నారు. దండికుప్పంలో చక్రపాణిరెడ్డి నివాసంకు వెళ్లారు. కార్యక్రమంలో ఎంపి రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, పరిశీలకుడు రెడ్డెప్ప, రాష్ట్ర నేత కృష్ణమూర్తి, జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, నేతలు దండపాణి, శ్యామరాజు, చక్రపాణిరెడ్డి, బుజ్జి, పెద్దన్న, ఎవి జయరాం, విజయ్‌కుమార్, పుష్ప,మంజునాథ్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఎంపిడిఓ హేమమాలిని, తహశీల్దార్ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

# క్వాలిఫైడ్ టీచర్లకు శుభవార్త అందించండి సిఎం సారూ!

## - ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన లేఖలో వినతి

**గుంటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి లేఖద్వారా కోరారు. సమాజం అనే దేవాలయాన్నినిర్మించటంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని అలాంటి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి 1998లో డిఎస్సీని నిర్వహించగా,వారిలో క్వాలిఫైడ్ అయినవారిలో 6,754 మందిని మినహాయించారని, వీరిని 1998 క్వాలిఫైడ్ టీచర్స్ అంటున్నారని అప్పటి నుంచి ఇప్పటి దాకా వీరికి ఉద్యోగాలు లేనిచాలీచాలని జీతంతో ప్రైవేటు స్కూల్స్‌లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.. ఏదో ఒక రోజు ప్రభుత్వ స్కూల్‌సలోటీచర్‌గా ఉద్యోగం రాదా అంటూ ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవటానికి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొంటూ ఆ సందర్భంలో 1998 క్వాలిఫైడ్ టీచర్ల సమస్య మీ పాదయాత్ర ఎంతో సిఎంలుఇవ్వలేని భరోసా మీరు ఇచ్చి జీవచ్ఛవాలుగా ఉన్నక్వాలిఫైడ్ టీచర్లకు ప్రాణం పోశారన్నారు. దానిలో భాగంగా మిగిలిన 5887 మంది క్వాలిఫైడ్ టీచర్లను భర్తీచేస్తామని అసెంబ్లీలో మీకు ప్రకటించారు అంటూ గుర్తుచేశారు. క్వాలిఫైడ్ వాందరికీ త్వరలో మంచి శుభవార్త మీన ఉంచి భగవంతుడు పలికిస్తారని వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేసన తదితరులు

# సైకో సిఎం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

## గుండ్లపాడులో టిడిపి అధినేత చంద్రబాబు

**గుంటూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** సైకో సీఎం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం మన బాధ్యతని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. మేడికొండూరు మండలంలోని గుండ్లపాడు గ్రామంలో గురువారం జరిగిన ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని చంద్రబాబు నినాదం చేయగానే సభా ప్రాంగణమంతా ఒక్కసారిగా మారు మోగింది. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, జె బ్రాండు పేరుతో సీఎం జగన్‌రెడ్డి ప్రజలను దోచుకు తింటున్నారని మండిపడ్డారు. అమరావతిలో అన్ని కులాలు, మతాల వారున్నారని, అమరావతిని కేవలం ఒక్క కులంతో పోల్చడం సరికాదని అన్నారు. కృష్ణానది చెంతనే ఉన్నప్పటికీ ఇసుక దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ఇసుక దోపిడి సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళుతోందని ఆరోపించారు. దేవుడిచ్చిన ఇసుకను జగన్‌రెడ్డి దోచేస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా అమరావతి రాజధానిగా ఉంటుందని చెప్పారు. ఇకప్పుడు ఆంధ్రాలో భూమి అమ్మి హైదరాబాద్‌లో కొనేవారని, ప్రసనఉతం ఆంధ్రాలో ఈ చేతకాని ముఖ్యమంత్రి వల్ల తక్కువ రేట్లకు కొనుక్కుంటున్నారని చంద్రబాబు విమర్శించారు. ఒక బాబాయిని చంపారు.. మరొక బాబాయిని జైలుకు పంపారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రవేశపెట్టేవి నవరత్నాలు కావని, ఏపీలో ఇప్పుడు దిక్కుమాలిన ప్రభుత్వం ఉందని, మూడుముక్కలాట ఆడుతూ రాజధాని నిర్వీర్యం చేస్తున్నారని చంద్రబాబు విరుచుకుపడ్డారు. దివ్యాంగులకు ట్రై సైకిల్ కూడా కొనివ్వలేని దిక్కుమాలిన ప్రభుత్వాన్ని తానెప్పుడూ చూడలేదని ఘాటుగా విమర్శించారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు ఎందుకు లేవని, మీరు ఎన్నిచేసినా రాజధానిగా అమరావతి ఉంటుందని చంద్రబాబు తేల్చి చెప్పారు.

# ఆర్టీసి కళాభవన్‌కు సీల్!

## రూ.6.55 కోట్ల బకాయిపడిన ప్రైవేటు సంస్థ

## కాంట్రాక్టును రద్దుచేసిన ఆర్టీసి యజమాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళా భవన్‌కు ఆ సంస్థ అధికారలు సీల్ వేశారు. కళా భవన్‌ను లీజుకు తీసుకున్న కాంట్రాక్టు సంస్థ అద్దెను చెల్లించకుండా బకాయిలు పడటంతో దానితో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఆర్టీసీ యాజమాన్యం రద్దు చేసింది. 2016 సంవత్సరంలో కళా భవన్‌ను సుచిరిండియా హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అద్దెకు తీసుకుంది. ఆర్టీసీ కళా భవన్‌తో పాటు, అందులోని కల్యాణ మండపం, మరో మూడు మిని హాళ్లను సుచిరిండియా లీజ్‌కు తీసుకుంటూ ఆర్టీసీతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం నెలకు 25.16 లక్షల రూపాయలను సుచిరిండియా హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆర్టీసీ యాజమాన్యానికి చెల్లించాల్సి ఉంటుంది. అయితే గత కొంద కాలంగా సుచిరిండియా సంస్థ ఆర్టీసీకి అద్దెను సకాలంలో చెల్లించకపోవడంతో మొత్తంగా 6.55 కోట్ల రూపాయల మేర బకాయిలు పడింది.

# కర్ణాటకలో కాంగ్రెస్ ఓటింగ్‌కు కరపత్రాలు పంపిణీ

**విజయవాడ, ఏప్రియల్ 27, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విజయవాడ నగరంలో బెంగుళూరు వెళ్లే బస్సులు మరియు రైల్వేస్టేషన్ ప్రాంతంలో రైళ్లకు వెళ్లే ప్రయాణీకులకు కర్ణాటకాలోని 10వ తేదీన జరిగే ఎన్నికల్లో తెలుగువారిని చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవలసినదిగా కోరుతూ కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో వీరితో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి పద్మావతి, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు తదితర రాష్ట్ర నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితర రాష్ట్ర మరియు నగర నాయకులు పాల్గొన్నారు.

# రెంటచింతలలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

**రెంటచింతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. సువర్చల సహిత వీరాంజనేయస్వామి ఆలయం, ముత్యాలమ్మ ఆలయాల వార్షికోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే ఆయా ఆలయాలకు భక్తులు అధికంగా తరలివచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. స్వామి వార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల వద్ద అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు విజయ్‌కుమార్, జిగురు శివ, రిటైర్డ్ తెలుగు పండిట్ ప్రసాద్, శ్రీనివాసశర్మ, ఆలయ పెద్దలు ముత్తయ్య యాదవ్, రిటైర్డ్ పీఈటీ లక్ష్మారెడ్డి, యేచూరి కొండలు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**రెంటచింతల, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** మండలంలోని పాలువాయి జంక్షన్లో గురువారం పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యాన చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తహసీల్దార్ పుల్లారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాలకు కూడలిగా ఉన్న పాలువాయి జంక్షన్లో చలివేంద్రం ఏర్పాటు హర్షణీయమన్నారు. ఎంతో మంది ప్రయాణికులు, బాటసారులు దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఉద్యోగి వేణుగోపాలరెడ్డి, వీఆర్వో పల్లా రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి రంగనాయకులు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి యరపతినేని ఆర్థికసాయం

**మాచవరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్తః** మండలంలోని గంగిరెడ్డిపాలెంకు చెందిన మాజీ వార్డు మెంబరు షేక్ జానీ భార్య ఖలీమా ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాదంలో గాయపడింది. విషయం తెలుసుకున్న గురజాల మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గురువారం గ్రామానికి చేరుకొని ఖలీమాను పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను ఆర్థికసాయంగా అందించారు. యరపతినేని ఆర్థిక సాయానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# చంద్రబాబు పర్యటన నేపథ్యంలో వైసీపీ నేత సందీప్ హౌస్ అరెస్టు

**తుళ్లూరు, ఏప్రిల్27, ప్రభాతవార్తః** తాడికొండ నియోజకవర్గంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్‌ను గురువారం తుళ్లూరు పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు ఆరితేరినవాడని అన్నారు. అమరావతి రైతులను టీడీపీ గ్రాఫిక్స్‌లతో మోసం చేస్తే.. సీఎం జగన్ మాత్రం రియాలిటీలో అభివృద్ధి చేస్తారన్నారు. వికేంద్రీకరణలో భాగంగా అమరావతితో పాటు మరో రెండు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం జగన్ అసెంబ్లీ సాక్షిగా తెలిపారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉండగా అమరావతిలో చంద్రబాబు చేసిందేమి లేదన్నారు. అమరావతి ప్రాంత అభివృద్ధిలో భాగంగా అసెంబ్లీలో సీఆర్‌డీఏ చట్ట సవరణ చేస్తే ఎటువంటి పనులు జరగకుండా అడ్డుకుంటుంది చంద్రబాబేనని తెలిపారు. రాజధాని ప్రాంతంలో పనులకు ఎటువంటి టెండర్‌లు పిలిచినా వెంటనే వివిధ రకాలుగా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. అమరావతి ప్రాంతానికి పట్టిన శని చంద్రబాబు అన్నారు. రాజధాని ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం ఇస్తున్న ఇళ్ల స్థలాలను అడ్డుకుంటూ వారికి గూడు లేకుండా చేస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఇదే ప్రాంతంలో ఉన్న కృష్ణా నదిలో అక్రమ ఇసుక తవ్వకాల వల్ల ఎన్‌జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించిందన్నారు. సదరు ఇసుక తవ్వకాలు చేయించింది నారా లోకేష్ కాదా అని ప్రశ్నించారు. అటువంటి వ్యక్తి నియోజకవర్గంలోకి వస్తే నిలదీయడంలో తప్పేంటని ప్రశ్నించారు. నిరసనలు తెలిపితే టీడీపీ గూండాలు దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి నియోజకవర్గ ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా నిలబడి జూనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థిని కె.మేఘన 1000మార్కులకు గాను 981మారు ్కలు సాధించి ప్రతిభ చాటారని,కళాశాల మొదటి స్థానంలో నిలబడగా,సీనియర్ బైపిసి విద్యార్థిని ఎస్‌కె మెహతాబ్ 978/1000 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌ఐఓ సునీత తెలిపారు.గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ .సీనియర్ సీఈసి విద్యార్థిని ఎన్ హర్షిత 948/1000,సీనియర్ హెచ్ఈసి విద్యార్థిని రమ్య 963/1000,సీనియర్ ఎంఈసి విద్యార్థిని కోమల్‌కుమారి 962/1000,ఫలితాలు సాధించారన్నారు.అదేవిధంగా జూనియర్ ఎంపిసి విద్యార్థిని ఎం.వెంకటగీత జ్యోతి 437/470, జూనియర్ బైపిసీ విద్యార్థిని ఎస్‌కె రిజ్వాన 418, జూనియర్ హెచ్ఈసీ విద్యార్థిని ఎస్ బ్యూలా రాణి 443(500) జూనియర్ సీఇసి విద్యార్థిని భవ్యగాయత్రి 434(500) అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు.ఇంకా సీనియర్ ఇంటర్మీడియట్‌లో 900మార్కులకు పైగా వచ్చిన విద్యార్థినులు 25మంది అలాగే జూనియర్ ఇంటర్మీడియట్ లో 400మార్కులకు పైగా వచ్చిన విద్యార్థినులు 1 5మంది ఉన్నారన్నారు.గత సంవత్సరం ఫలితాలకంటే మా కళాశాల మెరుగైన ఫలితాలు సాధించి ప్రగతి పథంలో నడుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ సునీత వెల్లడించారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు స్వీట్స్,బోకేలతో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



# అర్జున్ తక్కువేం కాదు..

## ట్రెంట్ బౌల్ట్ వంటి బౌలర్

**న్యూఢిల్లీ:** ఈ ఐపిఎల్‌లో అందరూ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న ప్లేయర్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. చాలా కాలంగా ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో ఉన్న అతను ఇటీవలే ఐపిఎల్ అరంగేట్రం చేశాడు. తొలిరెండు మ్యాచుల్లో ఫర్వాలేదనిపించిన అతను మూడో మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చాడు. అయినా అతన్ని తర్వాతి మ్యాచ్ లో ఆడించడంపై కొందరు ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ విమర్శలపై మాజీ దిగ్గజం, ప్రముఖ కామెంటేటర్ సైమన్ డౌల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్జున్ టెండూల్కర్ వంటి కుర్రాళ్లు ఒక్క చెత్త ప్రదర్శన చేశారని పక్కన పెట్టేయడం కరెక్ట్ కాదు. అతను చక్కగా బౌలింగ్ చేశాడు. ప్రస్తుతానికైతే అర్జున్ డెత్ బౌలర్ కాదు. ఈ విషయం రోహిత్‌కు కూడా తెలుసునని అనుకుంటున్నా. చివరి నాలుగైదు ఓవర్లలో అర్జున్ బౌలింగ్ చేయకపోవడమే మంచిది అని సూచించాడు. కానీ రోహిత్ ఈ విషయంలో బోల్డ్ నిర్ణయం తీసుకున్నాడని, అర్జున్ చేత డెత్ ఓవర్ వేయించాడని డౌల్ చెప్పాడు. ఈ ప్రయోగం బెడిసి కొట్టిందన్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ బౌలింగ్‌ను కూడా మెచ్చుకున్న అతను అర్జున్ బౌలింగ్ చూస్తే ఒక విధంగా ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ బౌలింగ్‌లా ఉందన్నాడు. వీళ్లిద్దరూ కూడా పవర్‌ప్లేలో రెండు ఓవర్లు వేసే బౌలర్లే కావడం గమనార్హం. అదే సమయంలో డెత్ ఓవర్లు వేసే అనుభవం కూడా అర్జున్‌కు లేదన్నాడు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లా పవర్‌ప్లేలో అద్భుతంగా బౌలింగ్ వేసే రకం అర్జున్ అని అనుకుంటున్నా. కొంచెం స్వింగ్ లభిస్తున్నా వీళ్లు రెండు, మూడు ఓవర్లు వెంట వెంటనే వేసేస్తారు. ఆ తర్వాత దాని గురించి మనం మర్చిపోతాం. అర్జున్ కూడా అంతే. ప్రస్తుతానికైతే డెత్ ఓవర్లు వేసే అనుభవం అతనికి ఏ మాత్రం లేదు అని డౌల్ అభిప్రాయపడ్డాడు.



# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికవడంపై రహానే హర్షం

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఐపిఎల్‌లో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న ఆటగాడు ఎవరు? అంటే చటుక్కున గుర్తొచ్చే పేరు అంజిక్య రహానే. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్‌గా పేరొందిన అతను ఈ ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున చెలరేగుతున్నాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో బ్యాటింగ్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అసలు రహానే ఇలా ఆడగలడా? అనుకున్న వారందరికీ దిమ్మతిరిగే షాకిచ్చాడు. కేవలం ఐపిఎల్‌లోనే కాదు. దేశవాళీల్లో కూడా రహానే మంచి ఫామ్ కనబరిచాడు. డొమెస్టిక్ సర్క్యూట్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాయంతో 634 పరుగులు చేశాడు. అతని సగటు కూడా 57.63గా ఉండటం గమనార్హం. దీనికతోడు ప్రస్తుతం ఐపిఎల్‌లో అతని ఫామ్ చూసిన సెలెక్టర్లు మరో ఆలోచన లేకుండా శ్రేయాస్ అయ్యర్ స్థానంలో రహానేను సెలెక్ట్ చేశారు. ధోనీ కెప్టెన్సీలో రహానే అద్భుతంగా ఆడుతున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 52.25 సగటుతో 209 పరుగులు చేశాడు. వీటిలో 2 కీలకమైన హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా రహానే స్ట్రైక్‌రేట్ 199.04గా ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో రహానేకు చోటు దక్కింది. దీనిపై స్పందించిన రహానే సంతోషం వ్యక్తం చేశాడు. కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేకపోవడంతో టీమిండియాలో కూడా అతను చోటు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తన పరిస్థితి గురించి పోస్ట్ పెట్టిన రహానే చాలా ఏళ్లపాటు స్పాట్‌లైట్ లో ఉన్న అటగాడిగా నాపై ఉండే అంచనాలో ఎంత భారంగా ఉంటాయో తెలుసు. అయితే ఈ ఒత్తిడిని పట్టించుకోకుండా ఏం చెయ్యగలనో, వేటిని కంట్రోల్ చేయగలనో వాటిపై ఫోకస్ పెట్టడం నేర్చుకున్నా. తమ ఫీల్డ్‌లో రాణించాలని అనుకుంటున్న వాళ్లందరికీ నేను ఇచ్చే సలహా కూడా అదే అని చెప్పుకొచ్చాడు. కాబట్టి అందరూ తమతమ నైపుణ్యాలను బలంగా నమ్మాలని, అప్పుడే ఫలితాలుకూడా ఆశించినట్లే వస్తాయని చెప్పాడు. అయితే ఇలా అనుకున్న ఫలితం వచ్చే వరకు కష్టపడటం ఆపకూడదన్నాడు. ఆ ఫలితం వచ్చే వరకు అటువైపు మన ప్రయాణాన్ని ఆపకూడదు. మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని రహానే పేర్కొన్నాడు. ఈ పోస్టు చూసిన వాళ్లంతా రహానేకు కంగ్రాట్స్ చెప్తున్నారు.

# ఓ చిన్నారి ప్రదర్శించిన ప్లకార్డ్

## సోషల్ మీడియాలో వైరల్!




**న్యూఢిల్లీ:** సోషల్ మీడియా అంటేనే క్రేజీ. ఎప్పుడు ఏదీ వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా ఓ చిన్నారి మాత్రం ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో సరదాగా కామెంట్ల వర్షం కురిసింది. ఇంతకీ ఏంటా సంఘటన అంటారా? బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సిబి, కెకెఆర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ పోరులో విరాట్ నాయకత్వంలోని బెంగళూరు 21 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ సంగతి పక్కన పెడితే ఓ చిన్నారి పట్టుకున్న ప్లకార్డు మాత్రం సోషల్ మీడియాలో నవ్వులు పూయించింది. ఆర్‌సిబి ఐపిఎల్ విజేతగా నిలిచేవరకు స్కూల్‌లో చేరేది లేదు అని ప్లకార్డు పట్టుకుని మ్యాచ్‌ను చూసేందుకు వచ్చింది. దీంతో మైదానంలో కెమెరాలు ఆమె వైపు తిరగడంతో ఒక్కసారిగా వైరల్‌గా మారింది. తొలి సీజన్2008లో ప్రారంభం కాగా ఇప్పటి వరకు జరిగిన 15 ఎడిషన్లలో ఒక్కసారి కూడానూ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. దీంతో నెటిజన్లు సరదా కామెంట్ల వర్షం కురిపించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్‌తో పాటు పంజాబ్ కింగ్స్ అభిమాని కలిసి చాయ్ బండి పెట్టుకోవాలి అన్నట్లుగా ఓ యూజర్ సరదా వీడియోను పోస్టు చేశాడు. డియర్ ఆర్‌సిబి, కనీసం ఈ చిన్నారి కోసమైనా ఐపిఎల్ టైటిల్‌ను గెలవండి అని మరొక యూజర్ కామెంట్ చేశాడు. బడికి దుమ్మా కొట్టడానికి ఇది భలే మంచి కారణం, నీ మంచి జీవితాన్ని నాశనం చేసుకోకు. ఇప్పటికి ఆ చిన్నారికి ఐపిఎల్ అంటే ఏంటో తెలియనుకుంటా, స్కూల్‌కు వెళ్లకుండా ఉండేందుకు సూపర్ అయిడియా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# సిక్సర్ల దూబె శివమెత్తుతాడా?



**ముంబయి:** ఆరడుగుల ఆజానుబాహుడు. సినిమాల్లోకి వెళ్లాల్సిన కుర్రాడు క్రికెట్ వైపు వచ్చాడా అన్నట్లుగా ఉంటాడు. మొన్న కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఔరా అనిపించాడు. ఇప్పటికే అర్థమైందిగా అతడే చెన్నైసూపర్‌కింగ్స్ టాలెంటెడ్ బ్యాటర్ శివమ్ దూబె. ఇవాళ రాజస్థాన్‌తో చెన్నై మరో మ్యాచ్ ఆడనుంది. నేటి మ్యాచ్‌లోనూ శివమ్ దూబె శివమెత్తి ఆడతాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడు శివమ్. తల్లిదండ్రులు రాజేశ్ దూబె, మాధురి దూబె. శివమ్ దూబె 1993లో జన్మించాడు. డెయిరీ వ్యాపారం చేసే రాజేశ్ దూబె నష్టాలు రావడంతో జీన్స్ వాషింగ్ బిజినెస్ ప్రారంభించారు. కొంతకాలానికి కుమారుడి క్రికెట్ కెరీర్ కోసం ఆ వ్యాపారాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేశాడు. నాలుగేళ్ల వయసులోనే దూబెను చంద్రకాంత్ పండిత్ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. క్రికెటర్‌గా మారాలని 13 యేళ్ల వయసులోనే భావించినప్పటికీ ఆర్థిక పరిస్థితులు, ఫిటెనెస్ కారణంగా దూబె వెనకడుగు వేశాడు. చిన్నప్పుడు బాగా లావుగా ఉండేవాడని అతడి కోచ్ చెప్పాడు.

ఫిట్‌నెస్ సమస్య నుంచి బయటపడి మరీ తన 19వ ఏట ముంబయి అండర్ 23 జట్టుకు ఎంపికయ్యాడు. ఆ సమయంలో బంధువులు రమేష్, రాజీవ్ మద్దతుగా నిలిచారు. ఐపిఎల్ తనకి అవకాశాలను చేరువ చేసింది. 2018లో ఆర్‌సిబి రూ.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. దీంతో అప్పటి వరకు ఉన్న ఆర్థిక కష్టాలు తీరిపోయాయి. తర్వాత సీజన్లలో పెద్దగా ప్రభావం చూపకపోయినా ఐపిఎల్ మెగా వేలంలో సిఎస్‌కె రూ.4 కోట్లకు దూబెను సొంతం చేసుకుంది. అంజుమ్‌ఖాన్‌తో శివమ్ దూబెకి వివాహమైంది. గతేడాది అంజుమ్ పండంటి బాబుకు జన్మనిచ్చారు. టీమిండియా ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి శివమ్ అడుగు పెట్టాడు. అతడు లిస్ట్ ఎ క్రికెట్‌లో 47 సిక్స్‌లు, 46 ఫోర్‌లు బాదాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 39 సిక్స్‌లు, 99 ఫోర్లు కొట్టాడు. దీంతో డొమెస్టిక్ క్రికెట్‌లో సిక్సర్ల దూబెగా పేరొందిన శివమ్ యువీ స్థానాన్ని రీప్లేస్ చేస్తాడని అంతా భావించారు. ఆల్‌రౌండర్ కావడంతో ఆ నమ్మకాలు బాగా పెరిగాయి. అయితే 2019లో అరంగేట్రం చేసిన దూబె కేవలం ఒక్క వన్డే ఆడి 9 పరుగులు చేశాడు. 13 అంతర్జాతీయ టి20లు ఆడి 105 పరుగులను మాత్రమే చేశాడు.

మళ్లీ మూడేళ్ల నుంచి అంతర్జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో శివమ్ ఇప్పటి వరకు 4 ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించాడు. ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ప్రాతినిథ్యం వహించగా ఇప్పుడు చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడుగుతున్నాడు.ఐపిఎల్‌లో అతడు మంచి గణాంకాలనే నమోదు చేశాడు. భారీ సిక్సర్లు బాదే దూబె సిఎస్‌కె తరఫున తన అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదుచేశాడు. గతేడాది ఆర్‌సిబితో జరిగినమ్యాచ్‌లో ఏకంగా 8సిక్స్‌లు, 5ఫోర్లతో 46 బంతుల్లోనే 95 పరుగులు చేశాడు. తొలుత 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన దూబె తర్వాత 45 పరుగులను కేవలం 16బంతుల్లోనే రాబట్టాడంటే ఆ దూకుడుని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 42 మ్యాచుల్లో 872 పరుగులుసాధించాడు. ఇందులో అయిదు అర్ధశతకాలు ఉన్నాయి. దూబె తన ఐపిఎల్ కెరీర్‌లో 53 సిక్స్‌లు, 54 ఫోర్లు బాదడం విశేషం.

# ఐర్లాండ్‌పై శ్రీలంక పరుగుల సునామీ



**కొలంబో:** ఐర్లాండ్‌తో సొంత గడ్డపై జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక బ్యాటింగ్ సునామీ సృష్టించింది. గాలేలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులకు ఆలౌట్ అయింది. అందుకు బదులుగా శ్రీలంక విశ్వరూపం ప్రదర్శించింది. తన తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్లకు 704 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. లంకేయులు కేవలం 151 ఓవర్లలోనే ఈ స్కోరు కొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఇద్దరు డబుల్ సెంచరీ బాదగా, మరో ఇద్దరు సెంచరీలు నమోదు చేశారు. ఓపెనర్ నిషాన్ మధుష్క 205, వన్ డౌన్ బ్యాట్స్ మన్ కుశాల్ మెండిస్ 245 పరుగులు చేశారు. మరో ఓపెనర్, కెప్టెన్ దిముత్ కరుణరత్నే 115 పరుగులు చేయగా, సీనియర్ ఆల్ రౌండర్ ఏంజెలో మాథ్యూస్ 100 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. పెద్దగా టెస్టు మ్యాచ్ అనుభవంలేని ఐర్లాండ్ ఆటగాళ్లు ఓ వైపు లంక ఆటగాళ్ల విజృంభణ, మరోవైపు విపరీతమైన వేడిమి వాతావరణంలో ఉక్కిరిబిక్కిరయ్యారు. పసలేని ఐర్లాండ్ బౌలింగ్‌ను లంక బ్యాటర్లు ఓ ఆట ఆడుకున్నారు. ముఖ్యంగా కుశాల్ మెండిస్ ఒక్కడే 18 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. నిషాన్ మధుష్క 22 ఫోర్లు, 1 సిక్స్, కరుణరత్నే 15 ఫోర్లు, ఏంజెలో మాథ్యూస్ 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో హడలెత్తించారు. కాగా, ఓ టెస్టులో టాప్ 4 బ్యాట్స్‌మెన్ సెంచరీలు బాదడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. 2007లో ఈ రికార్డును టీమిండియా నమోదు చేసింది. బంగ్లాదేశ్‌తో ఆడుతూ దినేశ్ కార్తీక్, వసీమ్ జాఫర్, రాహుల్ ద్రావిడ్, సచిన్ టెండూల్కర్ సెంచరీలు సాధించారు. ఆ తర్వాత 2019లో ఇదే ఘనతను పాకిస్థాన్ సాధించింది. శ్రీలంకపై ఆడుతూ పాక్ బ్యాటర్లు షాన్ మసూద్, అబిద్ అలీ, అజహర్ అలీ, బాబర్ అజాబ్ సెంచరీలు నమోదు చేశారు. ఇప్పుడు ఈ జాబితాలో శ్రీలంక కూడా చేరింది. ఇక, 212 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ 38 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు ఇంకా 174 పరుగులు వెనుకబడి ఉంది. చేతిలో 8 వికెట్లున్నాయి. రేపు ఆటకు చివరి రోజు కాగా, లంక స్పిన్నర్లను తట్టుకుని ఐర్లాండ్ బ్యాటర్లు నిలిచేది సందేహమే. కాగా, ఈ రెండు టెస్టుల సిరీస్‌లో తొలి టెస్టును శ్రీలంక నెగ్గింది.

# మూడు కంపెనీలకు వినోద్ అదానీ రాజీనామా!



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ ఎవ్వరూ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వేగంగా వ్యాపార విస్తరణ డీల్స్ చేసుకుంటూ పోయిన అదానీ దూకుడు తగ్గించారు. కొన్ని పవర్ డీల్స్ బిడ్డింగ్ నుంచి తప్పుకున్నారు. అలాగే తనను నమ్మిన ఇన్వెస్టర్లలో భయాలను తొలగించేందుకు అనేక కోట్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించడం ప్రారంభించారు. అదానీ గ్రూప్ కంపెనీలకు ఉన్న రెండు బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పును ఇప్పటికే చెల్లించారు. అలాగే విదేశీ పెట్టుబడులను భారీగా సమకూర్చుకున్నారు. ఇన్వెస్టర్లకు ఎలాంటి ధోకా లేదని హామీనిస్తున్నారు. ఈ తరుణంలో ఆయన సోదరుడు వినోద్ అదానీ కీలక పాత్ర ఉందని, దాని వల్లే అవినీతి జరిగిందంటూ అనేక ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ షోర్ సూట్ కేస్ కంపెనీలను వినియోగించి డబ్బు రీరూట్ చేశారంటూ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన ఆస్ట్రేలియా బొగ్గు గనుల కంపెనీ లైన కార్మైఖేల్ రైల్ అండ్ పోర్ట్ సింగపూర్, కార్మైఖేల్ రైల్ సింగపూర్, అబాట్ పాయింట్ టెర్మినల్‌కు రాజీనామా చేశారు. అయితే సింగపూర్‌కు చెందిన అబాట్ పాయింట్ పోర్ట్ హోల్డింగ్స్ బోర్డులో కొనసాగుతున్నారు. గౌతమ్ అదానీ తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే క్రమంలోనే వినోద్ అదానీని పక్కకు తప్పించారని చాలామంది భావిస్తున్నారు. అదానీ గ్రూప్‌ను పర్యవేక్షించడంలో రెగ్యులేటర్ల వైఫల్యంపై విచారణకు కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించిన కొద్ది రోజుల ముందు రాజీనామాలు జరగడం అనేక అనుమానాలను కలిగిస్తోంది. అయితే వినోద్ అదానీ అకస్మాత్తుగా ఎందుకు రాజీనామా చేశారనే విషయంపై అదానీ గ్రూప్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# పన్ను చెల్లింపుదారులకు సుప్రీంలో ఊరట..




**ముంబై, ఏప్రిల్ 27:** ఆదాయపు పన్ను అధికారులు సాధారణంగా పన్ను ఎగవేతలను అడ్డుకునేందుకు వారికి ఉన్న కొన్ని సమాచారాలతో రైడ్ చేస్తుంటారు. దీనిలో టాక్స్ పేయర్‌కు చెందిన ప్రాంతాలను రైడ్ చేసినప్పుడు ఏవైనా టాక్స్ చెల్లించని ఆదాయాలను గుర్తిస్తే జరిమానా విధిస్తుంటారు అధికారులు. అయితే కొన్ని సార్లు అధికారుల అత్యుత్సాహం, దూకుడు చర్యల వల్ల కొంత మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో అధికారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 153ఎ కింద సోదాలు నిర్వహించినప్పుడు నిర్దిష్టమైన సాక్ష్యాలు లభ్యం కానప్పుడు వ్యక్తులు చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని పెంచడం కుదరదని సుప్రీం కోర్టు తాజాగా వెల్లడించింది. ఒకవేళ పన్ను అధికారులు తర్వాత సాక్ష్యాలను గుర్తించినట్లయితే కేసును తిరిగి తెరవవచ్చని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఒక విధంగా ఇది పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఊరటని చెప్పుకోవచ్చు. అధికారుల నుంచి అనవసరమైన వేధింపులు వంటివి దీని వల్ల తగ్గుతాయని చాలా మంది భావిస్తున్నారు. అలాగే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్-153ఎ ప్రకారం, అసెస్‌మెంట్ పూర్తయిన కేసులను ఆదాయ పన్ను విభాగం తిరిగి తెరవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రైడ్ చేసినప్పుడు ఏవైనా కచ్చితమైన, బలమైన సాక్ష్యాలు లభించినప్పుడు మాత్రమే రీ-అసెస్‌మెంట్ కోసం పన్ను చెల్లింపుదారునికి ఆదేశాలు ఇవ్వవచ్చని కోర్టు వెల్లడించింది. ఇదే సమయంలో అత్యున్నత ధర్మాసనం గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అయితే ఆదాయపు పన్ను చట్టంలోని 147, 148 సెక్షన్ల ప్రకారం పన్ను ఎగవేసినట్లు గుర్తిస్తే కేసులను తిరిగి తెరవవచ్చు.

# రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై హిందుజా గ్రూప్ బిడ్!

**ముంబై, ఏప్రిల్ 27:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై రెండో రౌండ్ వేలంలో హిందుజా గ్రూప్ సంస్థ అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. కంపెనీని స్వాధీనం చేసుకునేందుకు జరిగిన వేలంలో హిందుజా గ్రూప్ రూ.9,650 కోట్లను ఆఫర్ చేసింది. ఇప్పటికీ రూ.13వేల కోట్ల లిక్విడేషన్ విలువ కంటే ఇది చాలా తక్కువ. గతేడాది డిసెంబర్‌లో జరిగిన తొలి రౌండ్ వేలంలో రూ.8,640 కోట్లతో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిన విషయం విదితమే. అయితే రెండో రౌండ్ వేలంలో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఓక్‌ట్రీ సంస్థలు పాల్గొనలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై హిందుజా గ్రూప్ ఇంకా స్పందించాల్సి ఉంది. కమిటీ ఆఫ్ క్రెడిటర్స్(సిఒసి) మొదటి రౌండ్‌కు కనీస బిడ్ మొత్తాన్ని రూ.9,500 కోట్లు, రెండో రౌండ్‌కు రూ.10వేల కోట్లు, తదుపరి రౌండ్‌లకు అదనంగా రూ.250 కోట్లు కేటాయించింది. అన్ని బిడ్‌లకు కనీసం రూ.8వేల కోట్ల ముందస్తు నగదు చెల్లింపు ఉండాలని కూడా సిఒసి షరతు విధించింది. రిలయన్స్ కేపిటల్ ఆస్తుల విక్రయం ద్వారా గరిష్ట మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆర్థిక సంస్థలు పొడిగించిన గడువు మేరకు సుప్రీంకోర్టు అనుమతి తర్వాత రెండో రౌండ్ వేలం జరిగింది.

# హెచ్‌యుఎల్ నికర లాభం రూ.2,601 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసిక ఫలితాలను గురువారం విడుదల చేసింది. మార్చితో ముగిసినత్రైమాసికంలో రూ.2,601 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.2,307 కోట్లుగా ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 12.74 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం 10.83శాతంవృద్ధి చెందింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,468 కోట్ల ఆదాయం ప్రకటించగా, ఈ యేడాదిలో అమ్మకాల ద్వారా కంపెనీకి రూ.14,926 కోట్లు వచ్చిందని కంపెనీ తెలిపింది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. ఇక మొత్తం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 15.49 శాతం వృద్ధితో రూ.59,443 కోట్లకు చేరిందని హెచ్‌యుఎల్ తెలిపింది.




# ఎయిరిండియాలో వెయ్యికిపైగా పైలట్ల నియామకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా భారీగా పైలట్లను నియమించుకోనుంది. కెప్టెన్లు, ట్రైనర్లు కలుపుకొని మొత్తం వెయ్యి మందికిపైగా పైలట్లను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించింది. ఎయిరిండియా తన విమానాల సంఖ్యను, నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలన్న నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. అప్పుల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ గతేడాది కొనుగోలు చేసిన విషయం విదితమే. సంస్థను లాభాల్లోకి తీసుకురావడంతో పాటు నెట్‌వర్క్‌ను విస్తరించాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల పెద్ద సంఖ్యలో విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టింది. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మరికొన్నేళ్లలో ఈ విమానాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పైలట్ల నియామకానికి ఎయిరిండియా సిద్ధమైంది. భవిష్యత్తులో 500 విమానాలు అందుబాటులోకి రానున్నాయని, ఎ320, బి 777, బి787, బి737 విమానాల కోసం కెప్టెన్లు, ఫస్ట్ ఆఫీసర్లు నియమించుకోనున్నామని ఎయిరిండియా తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు పైలట్లకు సంబంధించి వేతన విధానాన్ని, సర్వీసు కండీషన్లను మారుస్తూ ఇటీవల ఎయిరిండియా తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తోంది. పైలట్లతో పాటు కేబిన్ సిబ్బందికి సంబంధించి వేతన విధానంలో ఏప్రిల్ 17న ఎయిరిండియా మార్పులు చేసింది. ఈ నిర్ణయాన్ని ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసిపిఎ), ఇండియన్ పైలట్స్ గిల్డ్ (ఐపిజి) సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు, ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ఉదయం మార్కెట్లు మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, బజాజ్ జంట షేర్లు, ఐటిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 348.80 పాయింట్లు పెరిగి 60,649.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 101.45 పాయింట్ల మేర పెరిగి 17,915 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రేమండ్‌కు చెందిన కన్జ్యూమర్ కేర్ వ్యాపారాన్ని గోద్రెజ్ కన్జ్యూమర్ కొను గోలు చేసింది. రూ.2,825 కోట్లకు ఈ డీల్ కుదిరింది. పార్క్ అవెన్యూ, కామసూత్ర పేరిట డియోడ్రెంట్లను, సెక్సువల్ వెల్‌నెస్ ఉత్పత్తులను దేశీయంగా విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## అభివృద్ధికి మాకు సమయం కావాలి: టాటాసన్స్ ఛైర్మన్

**ముంబై, ఏప్రిల్ 27:** భారతదేశ విమానయాన చరిత్రలో ఎయిరిండియా పాత్ర చాలా కీలకమైనది. మొదటగా దీనిని టాటాలు ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత భారత ప్రభుత్వం చేతికి వచ్చింది. వరుస నష్టాలతో దానిని నడపలేమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడంతో రతన్ టాటా తన మహారాజును తిరిగి కొనుగోలు చేశారు. టాటాల చేతికి ఎయిరిండియా పగ్గాలు వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. కస్టమర్లు మెచ్చే ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు టాటా గ్రూప్ కార్యాచరణ చేపట్టింది. దీనికి తోడు వందల సంఖ్యలో కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్



చంద్రశేఖరన్ ఎయిరిండియాపై మాట్లాడుతూ, ప్రపంచాన్ని తలపించే ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి మాకు సమయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కంపెనీలో మానవ వనరుల పరివర్తన, సాంకేతిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్‌లైన్‌లో పని చేయాలనుకుంటున్న వారు లేదా తమ విమాన ప్రయాణ అనుభవాన్ని పంచుకోవాలనుకునే వ్యక్తుల నుంచి ఇ-మెయిల్, వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు వస్తున్నాయని ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో వెల్లడించారు. ఒక బిలియన్ ప్రజలు ఎయిరిండియా విజయవంతం కావాలని కోరుకుంటున్నారని కూడా చంద్రశేఖరన్ వెల్లడించారు. ప్రపంచంలోని ఏ గమ్యస్థానానికి అయినా విమానాలను నడపగల సామర్థ్యం ఎయిరిండియాకు ఉందని అన్నారు. అయితే ప్రస్తుతం సంస్థ మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, లాంజ్‌ల కొరతను చూస్తోందని, దీని పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ కొంత సమయం పడుతోందని ఆయన వెల్లడించారు. త్వరలోనే ప్రజలు కోరుకుంటున్న కొత్త ఎయిరిండియా ఆవిష్కృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14